10-1Pg1exHMNWJQE.qxd:10-1Pg1exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 343 పేజీలు: 14 వెల: 6.50

యుద్ధంతో కాదు..
బౌద్ధంతోనే భవిష్యత్తు: పిఎం

ఇండియా కూటమిని
మూసేయడం మేలు: ఒమర్

5లో

## పదిరోజుల వైకుంఠద్వార దర్శనంపై పునఃసమీక్ష!

**ఆగమ నిపుణులు పరిశీలిస్తారని సిఎం చంద్రబాబు సంచలన ప్రకటన**

**భవిష్యత్‌లో ఎఐతో టోకెన్ రహిత దర్శనాలు**

**తిరుపతి,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనురాస్మంలో వైకుంఠద్వార దర్శనాల కోసం కోట్లాదిమంది భక్తులు వైకుంఠ ఏకాదశిన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకోవాలని భావిస్తారని, అలాంటపుడు సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు అధికారులు తీసుకోవాలని రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు సూచించారు. తిరుపతిలో టోకెన్లు జారీచేసే విధానం వల్ల ఈ తోపులాట, తొక్కిసలాట జరగడం, ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. తిరుపతిలో క్షతగాత్రుల నుండి తీసుకున్న అభిప్రాయాలు, సూచనల మేరకు భవిష్యత్తులో టోకెన్లు లేని స్వామివారి దర్శనాలను కృత్రిమమేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ)విధానం అమలు చేస్తామన్నారు. తమకూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన తరువాత తిరుమల పవిత్రతను కాపాడటానికి ఒక్కొక్క >>2

# తొక్కిసలాటపై న్యాయ విచారణ



గురువారం తిరుపతిలో జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావు

**నేను ఊరుకున్నా... దేవుడు వదిలిపెట్టడు**

**మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం, టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగం**

**తీవ్ర క్షతగాత్రులకు రూ.5లక్షలు, సాధారణ క్షతగాత్రులకు రూ.2లక్షలు**

**అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించారు..**

**చికిత్సపొందుతున్నవారిని పేరుపేరునా పలకరించి ఓదార్చిన సిఎం**

**తిరుపతిలో పర్యటించిన సిఎం చంద్రబాబు నాయుడు**

**తిరుపతి,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనపై న్యాయవిచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తెలిపారు. అధికారుల బాధ్యతా రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని తేల్చారు. ఎంతో దూరం నుండి వైకుంఠద్వార దర్శన టోకెన్లకోసం వచ్చి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25లక్షల రూపాయలు పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు.. తీవ్రంగా క్షతగాత్రులైన వారికి 5లక్షలు రూపాయలు, క్షతగాత్రులైన వారికి 2లక్షల రూపాయలు పరిహారం చెల్లిస్తామన్నారు. తిరుపతి రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యచికిత్స లందించేలా వైద్యాధికారులను ఆదేశించినట్లు సిఎం చెప్పారు. రాజకీయాలకు అతీతంగా శ్రీవారి సేవచేస్తున్నామని భావించాలని, తెలిసి చేసినా తెలియక చేసినా తప్పుతప్పేనని చంద్రబాబు స్పష్టం చేశారు. కోట్లాదిమంది భక్తులు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు చేసుకోవాలని ఆనుకుంటారని, పవిత్రతకు భంగం కలగకుండా వచ్చిన భక్తులకు ప్రశాంత వాతావరణంలో సేవలందించడం ముఖ్యమన్నారు. ఈవిషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహారించినా చూస్తూ ఊరుకునేదిలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరు పతిలో జరిగిన విషాదకర ఘటనలో మృతుల కుటుంబాలను ఓదార్చడానికి, తీవ్ర క్షతగాత్రులను పరామర్శించడానికి గురువారంమధ్యాహ్నాం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతికి చేరుకున్నారు. టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగంతో కలసి తొలుత తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు ఉన్నతపాఠశాల, పద్మావతి పార్కు ప్రాంతాలను, అక్కడ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఇక్కడ భక్తులు వేచివుండేందుకు తీసుకున్న చర్యలు, క్యూలైన్ల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ భక్తులను దర్శన టోకెన్లకు విడుదల చేసిన నిన్నరాత్రి 8.30గంటల సమయంలో అక్కడే విధుల్లో ఉన్న తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్ తీరుపై ఆయన వివరాలు రాబట్టారు. అక్కడ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసిన టిటిడి జెఇఒ గౌతమిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ నుండి తిరుపతి స్విమ్స్‌కు చేరుకుని అత్యవసర విభాగంలో >>2



గురువారం స్విమ్స్‌లో క్షతగాత్రులను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

## స్విమ్స్ మహిళా కళాశాలవద్ద ఉద్రిక్తత

**సిఎం, డి.సిఎం, మాజీ సిఎం సందర్శనతో అంతా గందరగోళం**

**తిరుపతి హెల్త్, జనవరి 9 ప్రభాతవార్త :** క్షతగాత్రులను గంట ఆలస్యంగా గురువారం మధ్యాహ్నం పరామర్శించేందుకు సిఎం నారా చంద్రబాబు వచ్చాడు. గంటకు పైగా ఆస్పత్రిలోని క్షతగాత్రులను పరామర్శించి వెంటనే తిరిగి వెళ్లిపోయారు. అటు పిమ్మట డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. ఇంతలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఆస్పత్రి వద్దకు వస్తున్నారనే విషయం తెలుసుకుని వైసీపీ శ్రేణులు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. దాదాపు గంటన్నరకుపైగా ఆస్పత్రిలోని క్షతగాత్రులను పరామర్శించి పవన్ కల్యాణ్ ఆస్పత్రి బయటకు వచ్చారు. ఇక తిరుగు ప్రయాణం అయ్యే సమయంలో పవన్ కల్యాణ్ ఒక్క సారిగా యువత, జనసేన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పవన్ >>2



టిటిడి జెఇఒ గౌతమి



ఎస్‌పి సుబ్బారాయుడు



సివిఎస్ఒ శ్రీధర్

## ముగ్గురు టిటిడి ఉన్నతాధికారులపై వేటు

**టిటిడి జెఇఒ గౌతమి, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్ తక్షణం బదలీ**

**తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హారనాథరెడ్డి సస్పెన్షన్**

**తిరుపతి, జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసంవచ్చి జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషాదంలో ఉన్నతాధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడమే కారణమని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ విషాద ఘటనకు బాధ్యులైన టిటిడి జెఇఒ గౌతమి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ ఎస్.శ్రీధర్‌పై బదిలీ వేటు వేశారు. ఇంకా ప్రణాళిక లేకుండా బైరాగిపట్టెడ ప్రాంతంలో గేట్లు తెరిచిన తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణ >>2

## తప్పు జరిగింది.. క్షమించండి

**● టిటిడి ఇఒ, అదనపు ఇఒ మధ్య సమన్వయ లోపం ● అధికారుల తప్పిదంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు ● తిరుపతిలో డిప్యూటీ సిఎం పవన్ ఆగ్రహం**

**తిరుపతి, జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శన టోకెన్లు జారీలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, 40మందివరకు క్షతగాత్రులైన ఘటనకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి బాధ్యత తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. రద్దీని నియంత్రించడంలో ఆ ఇద్దరూ విఫలమయ్యారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఇద్దరి ఉన్నతాధికారుల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతమంది టిటిడి సిబ్బంది, పోలీసులు ఉండి ఆరుగురు ప్రాణాలు కోల్పోయినా భక్తుల రద్దీని నియంత్రించడంలో క్రౌడ్ మేనేజ్‌మెంట్ సరిగా జరగలేదని ఆయన అసహనం చెందారు. ఇదీ ఒక బాధాకరమైన ఘటన అన్నారు. తిరుపతిలో జరిగిన విషాదకర ఘటనలో మృతుల కుటుంబాలను ఓదార్చడానికి, తిరుపతి స్విమ్స్,రుయా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించడానికి గురువారం మధ్యాహ్నం ఉపముఖ్యమంత్రి పవన్ తిరుపతికి చేరుకున్నారు. తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, జనసేననాయకులు ఆరణి మదన్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి,డాక్టర్ హరిప్రసాద్,చిత్తూరు జిల్లా ఎస్పీ మణి కంఠచందోలుతో కలసి ఆయన ఘటన జరిగిన తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు ఉన్నతపాఠశాల, పద్మావతి పార్కు ప్రాంతాలను,అక్కడ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఇక్కడ భక్తులు వేచివుండేందుకు తీసుకున్న చర్యలు, క్యూలైన్ల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్విమ్స్‌కు చేరుకుని క్షతగాత్రులను, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్లు జారీ ఘటనలో తప్పిదం జరిగిందని, రాష్ట్రప్రభుత్వం తరపున క్షమాపణలు చెబుతున్నట్లు ఆయన తెలిపారు. తప్పుజరిగిందని, బాధ్యత తీసుకుంటామన్నారు. >>2



గురువారం తిరుపతిలో ఘటన వివరాలు తెలుసుకుంటున్న డి.సిఎం పవన్

## తిరుమలను దివ్యక్షేత్రంగా నిలబెట్టాలన్నదే తపన

**టోకెన్లు ఇవ్వడం సరైంది కాదన్న భక్తులు**

**మీడియాతో సిఎం చంద్రబాబు**

**తిరుపతి,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ..ఇదీ తనమనసును కలచి వేసిందని సిఎం చంద్రబాబునాయుడు విషాద వనదంతో తెలిపారు. వేంకటేశ్వరస్వామి పాదాల చెంత మనసా,వాచా ఎప్పుడూ ఎలాంటి అపశృతి జరగకూడదు. పవిత్రమైన దివ్యక్షేత్రంగా ఎప్పుడూ నిలబెట్టాలనేది తన తాపత్రయమని, ఓ భక్తునిగా , ముఖ్యమంత్రిగా కోరుకుంటానని అన్నారు. తిరుమల దివ్యక్షేత్ర పవిత్రతను కాపాడే బాధ్యతను ఎప్పుడో తీసుకున్నానన్నారు. ఇకపైనా తీసుకుంటానని ఆయన పునరుద్ఘాటించారు. దేవుని దర్శన టోకెన్లు జారీచేసిన ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించానని, అక్కడ 2వేలమందికి సరిపడే స్థలం ఉంటే 2,500మందిని ఎలా అనుమతించారనేది ఆశ్చర్యం కలిగించిందన్నారు. లోపాలను సరిదిద్దాల్సిన టిటిడి, పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు తిరుపతిలోని బైరాగిపట్టెడటోకెన్లుజారీ ప్రాంతాన్ని, ఘటనకు కారణాలను, స్విమ్స్ ఆస్పత్రిలో బాధితులందరితో వారి కుటుంబ సభ్యులు >>2

## అది పూర్తిగా ప్రభుత్వ తప్పిదమే



గురువారం పద్మావతి మెడికల్ కాలేజీలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మాజీ సిఎం జగన్

**తిరుపతి చరిత్రలో అలాంటి దుర్ఘటన జరగలేదు..**

**మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షలివ్వాలి**

**బాధితులను పరామర్శించిన మాజీ సిఎం జగన్**

**తిరుపతిరూరల్, జనవరి 9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం, అధికారుల నిర్లక్ష్యం వల్లే తిరుపతిలో 6మంది శ్రీవారి భక్తులు మృతి చెందారని ప్రతిపక్షనేత వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేసారు. తిరుపతి చరిత్రలో ఇలాంటి ఘటన ఎన్నడూ జరగలేదని, అధికారుల భద్రత వైఫల్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందన్నారు. తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు రూ.50లక్షల రుపాయాలు, గాయపడినవారికి ఉచిత వైద్యంతో పాటు రూ.5లక్షల రుపాయాలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ ఘటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు హోం మంత్రి, టిటిడి ఛైర్మెన్, టిటిడి ఇవో, తిరుపతి కలెక్టర్, తిరుపతి ఎస్పీ బాధ్యులేని స్పష్టం చేసారు. బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలను, శ్రీపద్మావతి మెడికల్ కాలేజ్‌లలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వైయస్.జగన్ పరామర్శించారు. క్షతగాత్రుల పరామర్శ అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు >>2

## నవ్వుతూ వెళ్లి.. శవాలై ఇంటికి

**పలు కుటుంబాల్లో తీవ్ర విషాదం, స్వామి దర్శనానికి వచ్చి తిరిగిరాని లోకాలకు**

**తిరుపతి,జనవరి 9 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా తిరుమలేశుని వైకుంఠ దర్శనం కోసం భక్తి శ్రద్ధలతో వచ్చిన భక్తుల్లో కొందరు శవాలుగా మారారు. దూర ప్రాంతాల నుంచి స్వామిని దర్శించుకోవటానికి వచ్చిన వారిలో ఆరుమంది చనిపోగా 40 మంది గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు.ఈ సంఘటన జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది. బుధవారం రాత్రి సుమారు 9.30గంటలకు సంఘటన జరిగింది. సంఘటన జరిగిన తరువాత పరుగులు తీసారు. సహాయ కార్యక్రమాలకు పూనుకున్నారు. పరుగులు తీసారు. అయితే ఈ సంఘటనను పాలకులు తీవ్రంగా పరిగణించారు. గురువారంఉదయం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంశాఖ మంత్రి అనిత, సమాచారం శాఖ మంత్రి కొలుసు పార్థసారధి,జలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిలు తిరుపతి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యమంత్రి రుయా ఆసుపత్రిలో గాయపడిన ప్రతి ఒక్కరిని పరామర్శించారు.

ఇక మృతి చెందిన వారి వద్ద ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. గురువారం తిరుపతి నాయకులతో కిట కిట లాడింది. సంఘటనపై కదలి వచ్చిన ప్రభుత్వం విధి నిర్వహణలో సకాలంలో స్పందించని అధికారులను ఇంటికి సాగనంపారు. ఈ నేపధ్యంలో ఎస్‌సి,టిటిడి జెయిఒ,గోశాల డైరెక్టర్, >>2




## సంక్షేమ హాస్టళ్లలో ఏవీ సౌకర్యాలు?: హైకోర్టు

**విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, డాక్టర్ బీఆర్ ఆంబేద్కర్ గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కోసం నామ మాత్రపు నిధులను విడుదల చేయడాన్ని హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. 2021-22 లో రూ.24.60 లక్షలు మాత్రమే కేటాయించడంపై విస్మయం వ్యక్తం చేసింది. ఆ సొమ్ముతో వసతి గృహాల్లో సదుపాయాల కల్పన ఏ విధంగా సాధ్యమని ప్రశ్నించింది. కనీసం ఐదు వసతి గృహాల్లోని పరిస్థితులను పరిశీలించి నివేదికలు ఇవ్వాలని జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలను ఆదేశించింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కొరతను ప్రశ్నిస్తూ కాకినాడకు చెందిన కేఎఎం గురుతేజ 2023లో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. బుధవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరపున న్యాయవాది జి.అరుణ్‌శౌరి వాదనలు వినిపించారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ విషయంలో నిధుల కేటాయింపును పెంచామన్నారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2024- 25 లో ప్రభుత్వం రూ.143 >>2



స్విమ్స్ వద్ద బాధితులను ఓదార్చుతున్న సిఎం చంద్రబాబు



స్విమ్స్‌లో బాధితులను పరామర్శిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



టిటిడి ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు సమావేశం

# తొక్కిసలాటపై న్యాయ విచారణ

>> చికిత్స పొందుతున్న బాధితులను పేరుపేరునా ఒక్కొక్కరిని పలకరించి ఘటన ఎలా జరిగిందని,కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారినుండి వైద్యసేవలందుతున్న విషయం కూడా అడిగారు. ఇంకా మెరుగైన వైద్యంఅందించాలని స్విమ్స్ క్యాజువాల్టీ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ శివశంకర్‌కు ఆదేశించారు.సుమారు గంటన్నరసమయం పైగా స్విమ్స్‌లో సిఎం చంద్రబాబు బాధితుల వైద్యసేవలపై, వారి రిపోర్టులను పరిశీలించారు.

**నేను ఊరుకున్నా దేవుడు వదలిపెట్టడు:సిఎం**

వైకుంఠద్వార దర్శనం చేసుకునేందుకు అవకాశం ఉన్న భక్తులందరూ రావడం సహజమేనని, అయితే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, భక్తులు పెద్దసంఖ్యలో వచ్చినా రద్దీని నియంత్రించలేకపోవడం వంటి తప్పిదాలు జరిగాయని సిఎం చంద్రబాబు తెలిపారు. భారీగా భక్తులు వచ్చినా అరకొరగా భద్రత చర్యలు తీసుకోవడం, పోలీసు,టిటిడి అధికారులు నిర్లక్ష్యంగా, బాధ్యతలేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. తిరుపతి పుణ్యక్షేత్రంలో భాదాకరమైన ఘటన చోటుచేసుకుందని, ఈ తొక్కిసలాట ఘటనలో 6మంది చనిపోవడం, 40మంది క్షతగాత్రులవడం తన మనసును కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతను కాపాడే బాధ్యత అందరిపై ఉందని సిఎం స్పష్టం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించానని, వారితో మాట్లాడితే పలు ఆసక్తికర విషయాలు తెలిశాయన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. తిరుమల పుణ్యక్షేత్రమని, దాని పవిత్రతను కాపాడుతామని ఆయన పునరుద్ఘాటించారు. తొక్కిసలాట ఘటనపై కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని, టిటిడి బోర్డుకు, ఉన్నతాధికారులకు కొన్ని సూచనలు కూడా చేశామని సిఎం తెలిపారు. తిరుపతిలో ఇలాంటి ఘటనలు, రాజకీయం చేయడం ఉండకూడదని ఒక భక్తుడుగా తాను కోరుకుంటున్నానని మనసులోని మాటను మరోసారి బయటపెట్టారు. కొందరి అనాలోచిత నిర్ణయాలతో దేవుడిని అప్రతిష్టపాలు చేయొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**మృతులకుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం:**

తిరుపతిలో బుధవారం రాత్రి వైకుంటదర్శన టోకెన్లకోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25లక్షల రూపాయలు పరిహారం అందిస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు. వారి కుటుంబంలో వారికి టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తామని వెల్లడించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 15మందికి 5లక్షల రూపాయులు పరిహారం, క్షతగాత్రులైన 24మందికి 2లక్షల రూపాయలు పరిహారం అందిస్తామన్నారు. గాయపడిన వారందరికీ శుక్రవారం వైకుంఠద్వార దర్శనం చేయిస్తామని ఆయన అప్పటికప్పుడేప్రకటించారు. ఇందుకు టిటిడి అధికారులు తగిన ఏర్పాట్లుచేస్తారన్నారు. కాగా తిరుపతిలో తొక్కిసలాటలో మృతిచెందినవారిలో విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్లపాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకు చెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45)ఉన్నారు. వీరి కుటుంబసభ్యులు తిరుపతి రుయా ఆస్పత్రి మార్చురీ వద్ద ఆర్తనాదాలు మిన్నంటాయి.

# ఉన్నతాధికారులపై వేటు

>> కుమార్, టిటిడి గోశాలడైరెక్టర్ డాక్టర్ హరనాధ రెడ్డిని సస్పెండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు తిరుపతిలో పర్య టించి, ఘటనపై కారణాలను ఆరాతీసిన సిఎం చంద్రబాబు సాయంత్రం టిటిడి పరిపాలన భవ నంలో జరిగిన మీడియాప్రతినిధుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. దేవుని దర్శనానికి అనాలోచిత నిర్ణయాల వల్ల,గతంలో తీసుకున్న విధానాల వల్ల భారీగా భక్తులు తరలివచ్చినపుడు అధికారులు ఆలోచనతో పనిచేయాలన్నారు. అలా గాకుండా నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో ముగ్గురు ఉన్నతాధికారులను తక్షణం బదిలీ చేసినట్లు, ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని సిఎం ప్రకటిం చారు. ఇంకా టిటిడి ఇఒ శ్యామలరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై మండిపడ్డారు. పెద్ద సంఖ్యలో భక్తులు వస్తే రద్దీ పెరుగుతుంటే అధికా రులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అంబులెన్స్‌ల లభ్యత లేకపోవడం, అందుబాటులో వుంచకపోవడం జిల్లా యంత్రాంగం వైఫల్యమ న్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు.

# నవ్వుతూ వెళ్లి.. శవాలై ఇంటికి

>> తిరుపతి డివైయస్‌పి,టిటిడి సివి ఎస్‌ఓ లను ఇంటికి సాగనంపారు.కాగా ప్రతి పక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తిరుపతి చేరుకున్నారు.

**సంఘటన ఎలా జరిగిందంటే . . .**

వైకుంఠ ఏకాదశి సర్వదర్శనంను పురస్కరించుకొని టిటిడి 9 ప్రాంతాల్లో 90కౌంటర్లు ఏర్పాటు చేసారు. బైరాగి పట్టెడ ప్రాంతంలోని రామానాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో టోకెన్ల జారికి 10కౌంటర్లు ఏర్పాటు చేసారు. ఇక్కడకు మధ్యాహ్నం నుంచే తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల వారు తమిళనాడు నుంచి భారీ ఎత్తున భక్తులు చేరుకున్నారు.రాత్రి 8.50గంటల సమంయలో క్యూలైన్లలోకి అనుమతించటంతో ఒక్కసారిగా ప్రవేశించటానికి ప్రయత్నించారు. ఎవరు ముందు వెళ్లాలన్న అంశంలో ఎవరికి వారు జోరపడ్డారు. దాంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. భక్తుల్లో మహిళలు, వృద్దులు ఉండటంతో కింద పడ్డారు.పోలీసులు అదుపుచేయటానికి విఫల యత్నం చేసినట్లు తెలిసింది. ఈ తోసులాటలో పలువురు కిందపడ్డారు.వారిని తొక్కేసారు. పలువురు అపస్మారక స్థితికి చేరుకున్నారు. అలాగే శ్రీనివాసంలో కూడా తొక్కిసలాట చోటు చేసుకుంది. భక్తులు గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనల్లో సుమారు 40 మంది గాయపడ్డారు. తిరుపతిలో బుధవారం రాత్రి జరిగిన తోపులాటలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం జరిపి స్వస్థలాలకు పంపటానికి కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్, టిటిడి ఇఓ శ్యామలరావు, అదనపు ఇఓ వెంకయ్యచౌదరి, టిటిడి చైర్మెన్ బిఆర్ నాయుడులు కృషి చేసారు.

# మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట

**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటుడు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం సినీనటుడు మోహన్‌బాబు ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో మోహన్‌బాబు దాఖలుచేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను గత నెల 23న తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. దాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# అది పూర్తిగా ప్రభుత్వ తప్పిదమే

>> ముఖ్యమంత్రి అయ్యాక టిటిడి ప్రతిష్ట దిగజారుతుందని, చంద్రబాబునాయుడుకి దేవుడంటే భక్తి లేదు...దేవుడంటే భయం లేదన్నారు. గతంలోను గోదావరి పుష్కరాలలో 30మందిని బలికోన్నారని వాపోయారు. ఈ తొక్కిసలాటకు మొదటి ముద్దాయి ముమ్మాటికి సిఎం,చంద్రబాబే అన్నారు. ఈ సంఘటనలో చిన్న చిన్న ఉద్యోగులను బాధ్యులను చేసి, బదిలీ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. సిఎం కుప్పం పర్యటనలో ఉన్నందున జిల్లా యంత్రాంగ అంతా అక్కడ నిమగ్నం అవ్వడంతో ఈ ఘటనకు ఒక కారణమని తెలిపారు. ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి, ద్వాదశికి శ్రీవారి దర్శన టోకేన్స్ కోసం లక్షల మంది భక్తులు తిరుపతికి వస్తారనే విషయం టిటిడి అధికారులకు తెలిసినప్పటికి భద్రత ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని వైయస్.జగన్మోహాన్‌రెడ్డి ఆరోపించారు. బైరాగిపట్టేడ ఎంజిఎం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌కు భారీగా భక్తులు చేరుకోగా భక్తులను పక్కనే ఉన్న పద్మావతి పార్కులో పంపారని, పార్కులో 2000 మందికి మాత్రమే పరిమితంగా కాగా పరిమితికి మించి 2500మందిని పంపడంతో పాటు ఒక్కసారిగా గేట్ తెరవడంతో సంఘనట జరిగిందన్నారు. భక్తులను క్యూలైన్‌లో కాకుండా అందర్ని ఒకేచోట గుమిగూడేలా చేర్చారని, ఒకే సారికాకుండా ఒక్కొక్కరిగా పంపి ఉంటే ఈ ఘటన జరిగేది కాదన్నారు. టోకేన్స్ జారీ చేసే కేంద్రాలలో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమైనారని ఆవేదన వ్యక్తం చేసారు. భక్తులకు భద్రత ఏర్పాటులో అధికారులు నిర్లక్ష్య వైఖరి, 6మంది భక్తుల మృతికి కారకులైనారన్నారు. శ్రీవారి దర్శన టోకేన్స్‌కు జారీ చేసే ప్రాంతాలలో జరిగిన తొక్కిసలాటలో 6మంది మృతితో పాటు 60మంది వరకు గాయాలు బారిన పడ్డారని, గాయపడినవారికి పద్మావతి మెడికల్ కాలేజ్, స్విమ్స్, రుయా ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని వైయస్.జగన్ వాపోయారు. ఎఫ్.ఐ.ఆర్‌లో 5మంది మాత్రమే మృతి చెందినట్లు పేర్కొనడం బాధాకరం అన్నారు.105 కేసు పెట్టాల్సిందిపోయి, కేసును నీరు గార్చటానికే చిన్న కేసు పెట్టారని, వీరికి మానవత్వం లేదన్నారు.

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, భరత్, ఆర్కే రోజా, మాజీ ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, విజయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ మహిళా కళాశాలవద్ద ఉద్రిక్తత

>> కల్యాణ్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు, కేకలు వేశారు. అప్పటికే మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల వద్దకు చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ ఆస్పత్రి ఎదుట ఉన్న మీడియా సోదరుల వద్దకు వచ్చి ప్రెస్‌మీట్ ప్రారంభించారు. క్షత గాత్రులను పరామర్శించేందుకు వచ్చాను. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకోవాలి. అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఒక్కసారిగా జగన్ ఆస్పత్రి వద్దకు చేరుకోవడంతో వైసీపీ శ్రేణులు కూడా ఆస్పత్రి వద్ద ఆయన వెంట పరుగులు తీశారు. దీంతో అర్ధగంట పాటు పోలీసుల పరిస్థితి అయోమయంగా కనపడింది. ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఒకానొక దశలో వైసీపీ శ్రేణులు, జనసేన నేతలు ఘర్షణకు దిగే పరిస్థితి ఏర్పడింది.

# వైకుంఠద్వార దర్శనంపై పునఃసమీక్ష!

>> మార్పు తీసుకువస్తున్నామన్నారు. భక్తులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు మార్పులు తీసుకుంటున్నామన్నారు. ఇక తిరుమలలో పురాతన కాలంనుండి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వారాలను వైకుంఠ ఏకాదశి,ద్వాదశిరోజుల్లో 48గంటలపాటు మాత్రమే తెరచివుంచి, టోకెన్లులేకుండా తిరుమలకు వస్తే 40గంటలు కూడా నిరీక్షించి దర్శనం చేసుకుని సురక్షితంగా వెళ్లేవారని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ విధానం గత ఐదేళ్లముందు వైసిపి ప్రభుత్వం, టిటిడి బోర్డు ఇష్టానుసారంగా అమలుచేసిన విషయం తనకు తెలియదన్నారు. పదిరోజులకు టోకెన్లు జారీచేసే విధానం కూడా తనవరకు రాలేదన్నారు. ఇప్పుడు ఈ విధానంపై కూడా ఆగమపండితులతో, ఆగమశాస్త్ర నిపుణులతో సంప్రదించి టిటిడి బోర్డు ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటుందని సిఎం వెల్లడించారు. తిరుమలలో పూర్తిస్థాయిలో పవిత్రతను కాపాడటంలో జరుగుతున్న ప్రక్షాళన సమయంలో ఈ దుర్ఘటన జరగడం బాధాకరమన్నారు. టిటిడి బోర్డులో చర్చించి భక్తులకు మెరుగైన సౌకర్యాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. శ్రీవారి సన్నిధిలో, దేవుని విషయంలో ఎవరు రాజకీయాలు చేయాలని చూసినా ఆ దేవుని లెక్కల నుండి తప్పించుకోలేరన్నారు. క్రైస్తవులకు జెరూసలేం, ముస్లింలకు మక్కాలాగా తిరుమల హిందువులకు పవిత్ర పుణ్యక్షేత్రమమని మరోసారి ఉద్ఘాటించారు. జీవితకాలంలో ఒకసారైనా ఆ వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని ప్రతి హిందూ భక్తులు భావిస్తారన్నారు. భక్తుల ఆశయాలకు తగ్గట్లు టిటిడి చైర్మన్ బిర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమిష్టిగా సమన్వయంగా భక్తితో సేవలందించాలని సిఎం సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేని వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. ఇంకా ఈ ఘటనలో బాధ్యులైన పోలీసులను బదిలీ చేయాలని సిఎం చంద్రబాబు జిల్లా అధికారులను ఆదేశించారు.

# తప్పు జరిగింది.. క్షమించండి



గురువారం మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

>> క్షతగాత్రులు, రాష్ట్రప్రజలు, శ్రీవారి భక్తులు,హైందవధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరూ క్షమించమని రాష్ట్రప్రభుత్వం అడుగుతోందన్నారు. ఈ ఘటన జరగకుండా టిటిడి రద్దీని నియంత్రించే విషయంలో విఫలమైందని మండిపడ్డారు. విఐపిలకు కాదు..సామాన్యభక్తులకు సేవలందించడంలో టిటిడి దృష్టి పెట్టాలన్నారు. మృతుల కుటుంబాల వద్దకు టిటిడి సభ్యులు వెళ్లి క్షమాపణలు చెప్పాలన్నారు. భారీగా భక్తులు వచ్చినా నియంత్రణ, బాధ్యతగా వ్యవహరించడంలో టిటిడి ఇఒ ,అదనపు ఇఒ విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. ఘటనాస్థలిలో ఉన్న పోలీసులు బాధ్యత తీసుకోవాలన్నారు. అధికారులు చేసిన తప్పులకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తిట్లుతింటున్నామన్నారు. తొక్కిసలాట జరిగాక సహాయక చర్యలు ఎలా ఉండాలనేది ప్రణాళిక లేదని, వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్రప్రభుత్వంపై పడుతోందన్నారు. పోలీసుల్లో కొందరు కావాలనే చేశారా?అనే అనుమానాలు కూడా ఉన్నాయని సంచలనం వ్యాఖ్యలు చేశారు.ఈ అనుమాలన్నిటిపై విచారణ జరగాలన్నారు. ఇఒ,అదనపు ఇఒ,బోర్డుకు మధ్య సమన్వయలోపం ఉందని ఈ ఘటన తెలియజేస్తుందన్నారు. పోలీసుశాఖ నిర్లక్ష్యంపై సిఎం,డిజిపి దృష్టికి తీసుకెళతానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. తిరుమలలో దేవుని దర్శనం కోసం 10గంటల సమయం పట్టేవరకు ఎందుకు ఉందని, ఈ మార్పు జరగాలని ఆయన అన్నారు. సాధ్యమైనంతవరకు గంట,రెండుగంటల్లోనే దర్శనం జరిగేలా చూడాలని పవన్‌కల్యాణ్ తెలిపారు.

# వారం - వర్జ్యం

తేది : 10-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.10.20
కృత్తిక మ.1.45
వర్జ్యం : తె.4.54-6.25
దు.ఉ.9.02-9.47, 2) మ.12.45-1.30
శుభసమయం: ఉ.6.30-7.15,
సా.4.15-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** అనుకున్నదే తడువుగా పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విహారయాత్రలు చేస్తారు.

**కర్కాటకం :** సహోద్యోగులతో భేదాభిప్రాయాలు చోటు చేసుకుంటాయి. విదేశీ పర్యటనలు.

**సింహం:** మీ మానసికస్థితిని అర్థం చేసుకోగలిగిన వారు నిజంగా ఎవరనేది ఈ రోజు తెలుసుకొంటారు.

**కన్య :** పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** ఎవరి మీద ఆధారపడరు. మీ పనిని మీరే స్వయంగా చేసుకుంటారు. శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** లలిత కళలో ప్రావీణ్యతను పొందటానికి శిక్షణాతరగతులలో చేరతారు.

**ధనుస్సు:** మంచిమధ్యవర్తిగా వ్యవహరించి ఇరువర్గాల మధ్యనసఖ్యతను సమకూరుస్తారు.

**మకరం:** జీవితాన్ని కొత్తకోణంలో చూస్తారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**కుంభం:** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులు మీరు ఆశించిన స్థాయిలో ఉంటాయి. వస్తులాభం.

**మీనం :** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా కుటుంబ, ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సంక్రాంతికి చేనేత వస్త్రాలు ధరిద్దాం

## -మంత్రి సవిత పిలుపు

### నికె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పో 2004- 25 ను ప్రారంభించిన మంత్రి

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించేలా ప్రతి నెలా ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి, బీసీ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. ఎగ్జిబిషన్లు, ఎక్స్ పోలు నిర్వహణతో చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగాయి అని మంత్రి తెలిపారు. గురువారంఆమె విజయవాడ నగరంలోని ఓ కన్వన్షెన్ సెంటర్లో నికె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పో 2004- 25 ను జ్యోతి ప్రజ్వలనతో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి, ఏ రాష్ట్రం నుంచి వచ్చారు... అమ్మకాలు ఎలా జరుగుతున్నాయి..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఎంతో కీలకమైన చేనేతకు సీఎం చంద్రబాబు అండగా ఉంటున్నారన్నారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించడానికి రాష్ట్రంలోనూ, దేశ విదేశాల్లోనూ చేనేత ఎక్స్‌పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి నెలా చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ వీవర్స్ సర్వీస్ సెంటర్, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడలో నికె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పోను నిర్వహిస్తున్నామన్నారు.

# వక్ఫ్ బోర్డుకు 65,783 ఎకరాల ఆస్తి ఉంది

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేర్ అబ్దుల్ అజీజ్

**విజయవాడ.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న 65,783 ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడతామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.. వన్ టౌన్ గల రాష్ట్ర వక్ఫ్ బోర్డు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులు భగవంతుడి కోసం దాతలు ఇచ్చారని, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ముస్లిం మతానికి చెందిన పేదలకు, వితంతువులకు, అనాధలకు ఖర్చుచేస్తామేకాని ఇతరులు ఆక్రమించుకోవడానికి కుదరదన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తి అంటే దేవుడి ఆస్తి అని దానికి బోర్డు చైర్మన్, సభ్యులు ధర్మకర్తలుగా మాత్రమే ఉంటామని అంతేకాకుండా ఆ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడే బాధ్యత మా పై ఉందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు భగవంతుని కోసం దాతలు ఇచ్చారన్నారు. మసీదులకు మా తాతలు ధర్మకర్తలుగా, ముతావల్లీలుగా వున్నారని, కాభట్టి మేము ఆ ఆస్తిని అమ్ముకోవచ్చు అన్న అపోహలో కొందరు వున్నారన్నారు, అది జరుగదు, జరగనియ్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల వెంకటేశ్వర స్వామిని భక్తితో చూసినట్టు వక్ఫ్ బోర్డు ఆస్తులను కూడా అలాగే చూస్తారని, ముఖ్యమంత్రి నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ముకానివ్వనని అంతేకాకుండా వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతానన్నారు.ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల అవసరాల కోసం వక్ఫ్ బోర్డు భూములను నష్ట పరిహారంగా తీసుకోవచ్చని, కాని ప్రైవేట్ వ్యక్తులకు అది వీలుకాదన్నారు. గతంలో 65,783 ఎకరాల భూమి మసీదులు, దర్గాలకు దానంగా ఇచ్చారన్నారు. ఇందులో 31,590 ఎకరాల భూములు ఆక్రమణ లో వున్నాయన్నారు. ఈ భూములను కొందరు తెలిసో, తెలియకో కొన్నారన్నారు. కొన్నవారు ప్రతి అంగుళం భూమిని వెనక్కి ఇవ్వాల్సిందేనన్నారు. వక్ఫ్ భూముల ఆక్రమణలపై సర్వే సంపూర్ణంగా జరగడం లేదన్నారు. ఇప్పటి వరకు జిల్లాల్లో 651 ఎకరాలపై 40 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

# నిలబెట్టాలన్నదే తపన

>> కొందరితో మాట్లాడానన్నారు.కొన్ని విషయాలు తనకు తెలిశాయన్నారు.టిటిడి పరిపాలన భవనంలో అధికారులతో అన్ని కోణాల్లోనూ సమీక్షించిన తరువాత ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయాలు తీసుకోవాలని టిటిడి బోర్డును ఆదేశించానన్నారు. పవిత్రత దెబ్బతినే పరిస్థితి రాకూడదన్నారు. అందరూ ఇక్కడ దేవునికి సేవచేస్తున్నామనే భావన కలగాలన్నారు. భక్తుల మనోభావాలు గురించి సిఎం వివరిస్తూ తిరుపతిలో టోకెన్లు జారీ మంచిదికాదని, కొండపైకి అనుమతినిస్తే ఎంతసమయం అయినా క్యూలైన్లలోనే ఉంటామని, స్వామివారిని తలచుకుంటూ ఆయన లీలలు గుర్తుచేసుకుంటూ దేవుని సన్నిధిలో సేవలో ఉన్నామనే భావం కలుగుతుందన్నారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, మంత్రులు రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్,టిటిడి ఈఓ శ్యామలరావుతో కలసి మీడియాతో కొన్ని విషయాలు తెలిపారు.

# హాస్టళ్లలో ఏవీ సౌకర్యాలు?

>> కోట్లు కేటాయించిందన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేయడానికి సమయం కావాలని కోరారు. కోర్టు ముందు ఉంచిన వివరాలను పరిశీలించిన ధర్మాసనం వసతి గృహాల్లో ఉన్న పిల్లల కులాలను అధికారులు పేర్కొనడాన్ని ఆక్షేపించింది. పిల్లల విషయంలో కులాల ప్రస్తావన ఎందుకని ప్రశ్నించింది. 2021-22కు పూర్వం, ఆ తర్వాత సైతం తూతూ మంత్రంగా నిధుల కేటాయించారని గుర్తుచేసింది. 2019-24 మధ్య కాలంలో వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.20 కోట్లు కూడా ఖర్చుచేయలేదని పేర్కొంది. 90వేల మంది విద్యార్థులు ఉంటున్న వసతి గృహాల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తాము అర్థం చేసుకోగలమని వ్యాఖ్యానించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.143 కోట్లు కేటాయించినా అవి ఏ విధంగా సరిపోతాయని ప్రశ్నించింది. ప్రాథమికంగా తాగునీరు, బెడ్‌లు, దస్తులు, మరుగుదొడ్లు, పౌష్టికాహారం, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. సంక్షేమ వసతిగృహాలకు ఎంతకేటాయించారు?ఎంత ఖర్చుచేశారు, కేటాయించిన సొమ్ము సరిపోతుందా తదితర వివరాలతో నివేదిక సమర్పించాలని సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణకు సంక్షేమశాఖ కమిషనర్ ఆన్‌లైన్ ద్వారా హాజరుకావాలని ఆదేశించింది.

## సచివాలయంలో సంక్రాంతి సంబరాలు

### - ఆకట్టుకున్న రంగవల్లులు.. గంగిరెద్దుల ప్రదర్శన

**సచివాలయం,జనవరి 9,ప్రభాతవార్త:** ఏపి రాష్ట్ర సచివాలయంలో సచివాలయ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు రంగవల్లి పోటీలు, గంగిరెద్దుల ఊరేగింపులు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల వైస్ ప్రెసిడెంట్ సులోచన మాట్లాడుతూ ప్రతి ఏడాది రాష్ట్ర సచివాలయంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తిరుపతిలో అనుకోని సంఘటన కారణంగా కొన్ని కార్యక్రమాలు రద్దుచేస్తున్నట్లు ఆమె తెలిపారు. సచివాలయ సంఘం ఉద్యోగుల తరపున బాధితులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంక్రాంతి రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. చంద్రబాబుపై ఉద్యోగులు చాలా ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు, ఆకాంక్షలు ఆయన నెరవేరుస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రంగవల్లుల్లో మహిళా ఉద్యోగులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 500మంది మహిళలు పోటీల్లో పాల్గొని ముగ్గులు వేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మనోహర్, జాయింట్ సెక్రటరీ శ్రీను, రమాదేవి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిఎం దార్శనికతకు నిదర్శనం ఆర్టీజిఎస్

### - మంత్రి నాదెండ్ల మనోహర్



రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సమావేశంలో మంత్రి నాదెండ్ల

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, దార్శనికతకు రియల్ టైమ్ గవర్నెన్స్ ఒక నిదర్శనమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. టెక్నాలజీలో పాలన కొత్త పుంతలు తొక్కించగలమని ఆర్టీజీఎస్ ద్వారా సీఎం నిరూపించారని తెలిపారు. గురువారం ఆయన సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మంత్రికి స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఒక రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతమంది వ్యవస్థ కలిగి ఉండటం అద్భుతమన్నారు. ఈ సాంకేతిక సదుపాయంతో ప్రభుత్వంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు చేపట్టగలమన్న నమ్మకం ఆర్టీజీఎస్‌ను చూశాకా కలుగుతోందన్నారు. టెక్నాలజీ కలిగి ఉండటం ఒక ఎత్తైతే, డాటా కలిగి ఉండటం అనేది చాలా ముఖ్యమన్నారు. డాటా వాస్తవాన్ని చాటుతుందని, డాటాను ఉపయోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆస్తులు, పథకాలు అమలు తీరు, లబ్దిదారులకు పథకాలు ఎలా అందుతున్నాయి తదితర అంశాలను సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌ను ప్రజలకు ఒక పద్దతి ప్రకారం క్షేత్రస్థాయిలో పంచాయతీ, పురపాలక స్థాయిలో

### - క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి డాటా ముఖ్యం

### - ప్రభుత్వ పనితీరులో ఆర్టీజి సహకారం ఎంతో అవసరం

అందించడానికి ఆర్టీజీఎస్ చక్కగా పనిచేస్తోందన్నారు. ఈ సమాచారంలో శాఖల్లో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఇంకా మెరుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, అలాగే కార్యక్రమాల అమలుకు ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంచేలా ఉపయోగించుకోవచ్చని ఆర్టీజీఎస్‌ను చూశాకా నమ్మకం కలుగుతోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాంకేతిక సహకారం అందించడంలో అద్భుతంగా పనిచేస్తున్న ఆర్టీజీఎస్ సీఈఓ, ఆ సంస్థ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఒకే ప్రభుత్వం, ఒకే రాష్ట్రం, ఒకే పౌరుడు, ఒకే డాటా విధానంతో స్మార్ట్ గవర్నెన్స్‌ను ప్రజలకు అందించే విధంగా ఆర్టీజీఎస్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయనేది నిరంతరం పర్యవేక్షిస్తూ ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు తనవద్ద ఉన్న డాటా ఆధారంగా విశ్లేషిస్తోందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో అపారమైన డాటా లభ్యమవుతోందని, అయితే ఇప్పటి వరకు ఈ డాటా అంతా ఒకే చోట అనుసంధానం కాలేదని, ఆర్టీజీఎస్ ఇప్పుడు అన్ని శాఖల్లో లభ్యమవుతున్న డాటాను సేకరించి ఒక పెద్ద డాటా లేక్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు, డీప్‌టెక్ సాంకేతిక సదుపాయాలను ఉపయోగించుకుని ఈ డాను విశ్లేషించి ప్రజలకు మరింత మెరుగైన సేవలను ప్రభుత్వం అందించడానికి ఆర్టీజీఎస్ సహకారం అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, ప్రతి పల్లెకు ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

## తిరుమల సమాచారం

### 1.20లక్షల వైకుంఠద్వారం దర్శన టోకెన్లు జారీ

### - ఆఫ్‌లైన్‌లో భక్తులకు కేటాయింపు



**తిరుమల,జనవరి 9ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో వైకుంఠఏకాదశి, ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం తిరుపతిలోని 8ప్రాంతాల్లో ఆఫ్‌లైన్‌లో జారీచేసిన టోకెన్లు గురువారం ఉదయం 10గంటలకు 1.20లక్షలు భక్తులు అందుకున్నారు. ఈ టోకెన్ల కోసం బుధవారం మధ్యాహ్నానికే తిరుపతిలోని ప్రత్యేక కౌంటర్ల వద్ద తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల భక్తులతో బాటు తిరుపతి పరిసరాల్లోని భక్తులు, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు భారీగా తోపులాటలు జరిగాయి. కొన్ని విషాద ఘటనలతో భారీ భద్రత, ఏర్పాట్లు మధ్య 12వతేదీ వరకు మూడురోజుల టోకెన్లు కేటాయించారు. గురువారం రాత్రికి తిరుమల కొండ సామాన్యభక్తులతో నిండిపోయింది. గదులు దొరకని భక్తులు ఆలయం ముందు భాగంలో, ప్రత్యేక షెడ్లలో వసతిపొందారు. కాగా 13వతేదీ నుండి 19వరకు ఆయారోజుల్లోనే టోకెన్లు జారీచేస్తారు.

## రేషన్‌బియ్యం మాయం కేసు..

### నిందితుల కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్

**విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పేర్ని నాని కుటుంబ సభ్యులకు చెందిన గిడ్డంగిలో రేషన్ బియ్యం మాయంపై కేసు నమోదైంది ఈ కేసులో నిందితులను 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ మచిలీపట్నం కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఏ2 మానస్ తేజ్, ఏ4 మంగారావు , ఏ5 ఆంజనేయులను కస్టడీకి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే కోర్టు అనుమతిలో పోలీసులు ఒకరోజు వారిని విచారించారు. ఏ1 గా ఉన్న పేర్ని జయసుధను మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశముంది.

## అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

### కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జి మాణికం ఠాకూర్

### - అమిత్ షా వ్యాఖ్యలపై నెల్లిమర్లలో నిరసన

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జనవరి 9 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూర్ డిమాండ్ చేశారు. పార్లమెంటును అంబేద్కర్‌ను అవ మానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నవ సత్యాగ్రహం పేరుతో విజయనగరం జిల్లా నియోజక వర్గ కేంద్రం నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్‌లో డిసిసి అధ్యక్షుడు విద్యాసాగర్, నెల్లిమర్ల నియోజక వర్గ సమన్వయ కర్త గంటా సతీష్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిరసన కార్యక్రమం జరిగింది. తొలుత రామతర్థం జంక్షన్‌లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇందిరా కాలనీకి వెళ్లి అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఠాకూర్ మాట్లాడారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానిస్తూ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత గా పేరుగాంచిన అంబేద్కర్ భారత జాతికి దేవుడని కొనియాడారు. ప్రపంచ మేధావిగా గుర్తింపును పొందారని అన్నారు. అటువంటి మహనీయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తీరుపై రాష్ట్ర పెద్దలు ఖండించకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ అధ్యక్షుడు , సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు, మస్తాన్ వలి తదితరులు మాటాడుతూ రాజ్యాంగ పదవులు అనుభవిస్తున్న వ్యక్తులు అంబేద్కర్‌ను అవమానించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. నవ సత్యాగ్రహం పేరిట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశమంతా ఆందోళన చేపడు తున్నట్లు చెప్పారు. అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పకపోతే 26నుంచి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.





ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు విద్యాసాగర్, నెల్లిమర్ల, గజపతినగరం, ఎస్.కోట నియోజక వర్గాల సమన్వయ కర్తలు గంటా సతీష్, డాక్టర్ చిత్రాడ దుర్గాప్రసాద్, డాక్టర్ గేదెల తిరుపతి, ఓబిసి జిల్లా చైర్మన్ తారకేశ్వరరావు, నియోజక వర్గ చైర్మన్ రాయల సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విషాదంలో తిరుపతి

### - భక్తుల నిరసన

**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ వెంకన్న ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార మోక్షమార్గం తెరచుకోవడానికి 48గంటల ముందే తిరుపతిలో విషాదం అలముకుంది. ఆధ్యాత్మికనగరంలో దర్శన టోకెన్లకోసం వచ్చిన 50వేలమంది యాత్రికులను 8ప్రాంతాల్లో నియంత్రించలేని పోలీసు, టిటిడి అధికారులు విఫలమయ్యారు. దీంతో కొన్నిగంటల్లోపే ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, 40మందివరకు భక్తులు క్షతగాత్రులవడంతో తిరుపతిలో విషాదం అలముకుంది. ఒకచోట, రెండుచోట్ల కాదు....ఏకంగా నాలుగు చోట్ల టోకెన్లు జారీచేసే కేంద్రాల వద్ద ఒక్కసారిగా బుధవారం రాత్రి జరిగిన తోపులాట, తొక్కిసలాట ఘటనలు తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుండి భారీగా తరలి వచ్చిన భక్తుల హృదయాలను కలచివేసింది. ఈ ఘటనలతో పలుచోట్ల తిరుపతిలో సామాన్య భక్తులు నిరసనకు దిగారు. గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్న భక్తులను సర్వదర్శనానికి వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోనికి అనుమతించక పోవడంతో ఏటిసి, ఎంబిసి ప్రాంతాల్లో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నఫళంగా దర్శనాలను నిలిపివేస్తే తమ పరిస్థితి ఏంటనే ఆందోళన చెందారు. టోకెన్లు లేని భక్తులను దర్శనానికి అనుమతించబోమని టిటిడి అధికారులు విజ్ఞప్తి చేసినా భక్తులు ససేమిరా వినిపించుకోలేదు. శుక్రవారం నేడు వైకుంఠ ఏకాదశి, శనివారం వైకుంఠ ద్వాదశి పర్వదినాలు కావడంతో నేటి వేకువజామున 2గంటలకు ఆలయంలోని వైకుంఠద్వారాలను తెరుస్తారు. ఇందుకు సామాన్యభక్తులు భారీగా చేరుకున్నారు. గురువారం సాయంత్రానికి కొండపై విపరీతంగా రద్దీ కనిపించింది. కొండపై వైకుంఠద్వార దర్శనం కోసం విఐపిలు తాకిడి కూడా ఎక్కువైంది. ప్రముఖులు భారీసంఖ్యలో తిరుమలకు రావడంతో వసతి కోసం టిటిడి వసతికల్పన విభాగం అధికారులు తలలుపట్టుకొంటున్నారు.

## సోలార్ పవర్ కార్పోరేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి



సోలార్ పవర్ కార్పోరేషన్ 2025 డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటిరవికుమార్

**విజయవాడ, జనవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సోలార్ పవర్ కార్పోరేషన్ 2025 డైరీ, క్యాలెండర్ ను చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్ తో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సచివాలయంలోని మూడో బ్లాక్ లోని మంత్రి ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. పునరుత్పాదక రంగానికి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ని రూపొందించినట్లు పేర్కొన్నారు. గతంలో రాష్ట్రాన్ని విడిచి వెళ్లిన పునరుత్పాదక రంగం పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో సోలార్ పవర్ కార్పోరేషన్ పనితీరును మంత్రి గొట్టిపాటి అభినందించారు. నాణ్యమైన విద్యుత్ ను అందించడంలో కార్పోరేషన్ కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్ , ఏపీ జెన్కో ఎండీ చక్రధర్ బాబు, ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చెకూరి, సీపీడీసీఎల్ సీఎండీ పఠాన్ శెట్టి రవి సుభాష్ , సోలార్ పవర్ కార్పోరేషన్ ఎండీ కమలాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గేమ్‌ఛేంజరు, డాకు మహారాజ్ సినిమాల టికెట్ ధరల పెంపు 10 రోజులే

**విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాల టికెట్ విషయంలో పెంచిన ధరలను పది రోజులకే పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. గతంలోనూ ఇదే తరహా ఉత్తర్వులిచ్చామని, అవి ప్రస్తుత సినిమాల విషయంలోనూ వర్తిస్తాయని తెలిపింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. గేమ్ చేంజర్ డాకు మహారాజ్ సినిమాల అధిక షోల ప్రదర్శన టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ గుంటూరుకు చెందిన అరిగెల శ్రీనివాసుల హైకోర్టులో పిల్ వేశారు. న్యాయవాది గుండాల శివప్రసాద్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ టికెట్ ధరలను 14 రోజులు పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందన్నారు. ఆ సినిమాల కథానాయకులు, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి బంధువుల కావడంతో అధిక షోలకు, ధరల పెంపునకు అనుమతి ఇచ్చారన్నారు. గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుకకు వెళ్లి వస్తూ ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో చనిపోయారని చెప్పారు. అర్థరాత్రి వేళల్లో సినిమా ప్రీమియర్ షోల ప్రదర్శనను నిలిపివేసేలా ఆదేశాల జారీ చేయాలని కోరారు.

## మైనార్టీ వర్గాల పిల్లలు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి: మంత్రి ఫరూక్



కొండపల్లి దర్గా వద్ద ఉర్సూ కార్యక్రమంలో మంత్రి ఫరూక్

**విజయవాడ.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** జీవన మార్గంలో ఏ రంగంలో రాణించాలన్నా , చదువుకోవడం ద్వారానే అది సాధ్యమవుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి లోని తన క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా, ఆదర్శప్రాయురాలిగా నిలిచిన షేక్ ఫాతిమా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. షేక్ ఫాతిమా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే లతో కలిసి షేక్ ఫాతిమా కలిసి పని చేశారని అన్నారు. బాలికా విద్య కోసం అహర్నిశలు కృషిచేసిన భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా షేక్ ఫాతిమా కార్యాచరణ అమలు లో ఎన్నో ఇబ్బందులకు, భౌతిక దాడులకు కూడా గురైనప్పటికీ తాను అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసిన ఘనత సొంతం చేసుకుని భావితరాలకు ఆదర్శప్రాయురాలిగా నిలిచిందని అన్నారు. మైనారిటీ వర్గాలు, ప్రజలందరూ చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. చదువు తోనే తాము అనుకున్న రంగంలో ఉన్నత స్థాయిలోకి చేరేందుకు మార్గం సులభ తరం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి , అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. బాలిక విద్య కోసం ఎంతో కృషి చేసిన షేక్ ఫాతిమా సేవలను ప్రభుత్వం 8వ తరగతి పాఠ్యపుస్తకాల్లో ఆమె జీవిత చరిత్రను, సేవలు, పడిన కష్టాలను సవివరంగా పేర్కొంటూ తెలుగు పాఠ్యపుస్తకంలో చేర్చి తగిన గౌరవం కల్పించడం జరిగిందని మంత్రి ఫరూక్ అన్నారు. అనంతరం విజయవాడ సమీపంలోని కొండపల్లి గ్రామంలో జరిగిన హజరత్ సయ్యద్ షా బొఖారి వారి 428 వ ఉరుసు ముబారక్ ఉరుసు మహోత్సవం తొలి రోజు కార్యక్రమానికి న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. మూడు రోజులపాటు ఉరుసు మహోత్సవాన్ని నిర్వాహకులు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. పురాతన దర్గాను సందర్శించిన మంత్రి ఫరూక్ చాదర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు... ఎన్ఎండి ఫరూక్ ఉమ్రా యాత్రకు ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఈనెల 10వ తేదీ శుక్రవారం రాత్రి బయలుదేరి వెళ్లనున్నారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా, మదీనా ప్రార్థన మందిరాల సందర్శన అనంతరం 18వ తేదీన మంత్రి ఫరూక్ తిరిగి రానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న మంత్రి ఫరూక్ ను మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య అధికారులు, ఇంకా పలువురు ముఖ్యులు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉమ్రా యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని రావాలని ఆకాంక్షిస్తూ దువా చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం, శాంతి సౌభాగ్యాల కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఉమ్రా యాత్రలో ప్రార్థిస్తానని పేర్కొన్నారు.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజా వేదిక

### అర్జీలు స్వీకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,.జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యలపై వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తున్నామని రవాణా శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేసారు. తవ్వేకొద్ది గత ప్రభుత్వ వైఫల్యాలు బయటపడుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా కారణంగానే సమస్యలు పెరిగాయన్నారు. వాటిపై లెక్కకు మించిన ఫిర్యాదులు తమ పార్టీకి అందుతున్నాయన్నారు. తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నాడు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి గారు పాల్గొని పలు అర్జీలను స్వీకరించారు. పలు దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను శాఖల వారిగా పరిష్కారానికి మంత్రి ఎండర్స్ చేసి పరిష్కారానికిచొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రభుత్వ విప్ పంచమర్తి అనురాధ, కవాలి గిరిష్మా పాల్గొన్నారు. భూములు నష్టపరిహారం ఇప్పించండి. పల్నాడు జిల్లా నడికుడి గ్రామానికి చెందిన కే. శ్రీనివాసరావు సహా మరో ఏడుగురు రైతులకు సంబంధించిన 2 ఎకరాల పొలాలు గత వైకాపా ప్రభుత్వ హయంలో బైపాస్ రోడ్డు విస్తరణలో కోల్పోయామని , రెండు సంవత్సరాల నుండి అధికారులు చుట్టూ తిరిగిన కాలయాపన చేస్తున్నారని మంత్రికి అర్జీ సమర్పించారు. వైకాపా కక్షసాధింపుతో ఇళ్లు కోల్పోయాం 201419 టిడిపి హయాంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ టిడ్కో గృహాలు తమకు మంజూరై, వాటికి 25000/ డిడి కట్టిన కానీ గత వైసిపి పాలకుల కక్ష సాధింపు చర్యలో భాగంగా తమకు గృహాలు ఇవ్వలేదని కడప జిల్లా ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన ఎం చక్రవర్తి టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డికి అర్జీ అందజేశారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి వినతి ఏపీ టూవీలర్స్ అసోసియేషన్ తరఫున వాహన సైట్ లో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. వల్లభనేని వంశీ నిర్వాకంతో తీరని నష్టం కృష్ణాజిల్లా మల్లవల్లి గ్రామానికి చెందిన ఆర్సీ నెంబర్ 11 లో గల 1400 ఎకరాల భూమిని ఎకరాకు ఏడున్నర లక్షలు నష్టపరిహారంతో వారికి కంపెనీల నిర్మాణం రెవెన్యూ వారు అందజేసారని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రోత్బలం తో బాధితులకు తీరని అన్యాయం జరిగిందని, సమస్యను పరిష్కరించాలని మాజీ ఎంపీటీసీ బి. సాంబశివ రావు ప్రజా వేదికలో మంత్రికి అర్జీ సమర్పించారు. శాసనమండలిలో ప్రభుత్వ విప్ పంచమర్తి అనురాధ, కావాలి గిరిష్మా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి సంక్రాంతికి మరికొన్ని అదనపు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జనవరి 9,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందోత్సాహాలతో జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే అదనంగా మరికొన్ని సంక్రాంతి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07209ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10వ తేదీ రాత్రి 8.15గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07210ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5.40గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07211 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12న రాత్రి 9.45గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 10.25గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07212ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13వ తేదీ సాయంత్రం 4.35గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.50గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి. చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07213ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11వ తేదీన రాత్రి 8గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07214ఎక్స్‌ప్రెస్

ఈ నెల 12వ తేదీన సాయంత్రం 7.40గంటలకు కాకినాడ టౌనన నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. శ్రీకాకుళం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07208ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం 2.45గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6.50గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 07206ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12వ తేదీన ఉదయం 9.30గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదేరోజు సాయంత్రం 7.10గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**
Bank of Baroda
తుమ్మికపల్లి బ్రాంచ్, జగన్నాధం కాంప్లెక్స్,
ఫైర్ స్టేషన్ ఎదురుగా, అరకు రోడ్డు, కొత్తవలస, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535183. ఫోన్: 8966-263433, ఇ-మెయిల్: tummik@bankofbaroda.com

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, తుమ్మికపల్లి బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత ఋణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో తుమ్మికపల్లి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.
అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, తుమ్మికపల్లి బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.
కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.
మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఏ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తుల నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయుటమైనది.

ఋణగ్రహీతల వివరములు : శ్రీ చింతగంటి విజయ్ కుమార్, తండ్రి : లేటు చింతగంటి నరసింహ రాజు, 16-865, ఫ్లాట్ నెం.4, ఎ-బ్లాక్, శ్రీకాంత్ నగర్, జీవీఎమ్‌సి లే అవుట్, ప్రభుత్వ డెయిరీ ఫారం, అరిలోవ కాలనీ, విశాఖపట్నం - 530040. A/c No.s: Home Loan (50330600003953).

| డిమాండ్ నోటీసు తేదీ: | స్వాధీనత నోటీసు తేదీ: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేదీ: | రూల్ 8(6) నోటీసు తేదీ: |
|---|---|---|---|
| 22-03-2022 | 28-06-2022 | 02-07-2022 | 31-12-2024 |

తేది.27.01.2022 నాటికి చెల్లించవలసిన మొత్తం: రూ.13,31,326.10 పై (అక్షరాల పదమూడు లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల ఇరవై ఆరు రూపాయల పది పైసలు మాత్రమే) + తేది.28.01.2022 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తి వివరములు:
విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, కొత్తవలస పంచాయితీ, అడ్డన్నపాలెం గ్రామం, సర్వే నెం. 129/1, 2 లోని 622 చ||గ||ల మొత్తం విస్తీర్ణంలో 31.11 చ||గ||ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల నోబుల్ ప్యాలెస్ -6 యొక్క రెండవ అంతస్తు నందు 900 చ||అ||ల ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.4 యావత్తు ఆస్తి శ్రీ చింతగంటి విజయ్ కుమార్ గారి పేరున కలదు. స్థలమునకు హద్దులు: తూర్పు : ఫ్లాట్ నెం.64 యొక్క ఖాళీ స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.లు 73,74,75 & 76 లోని ఖాళీ స్థలం, పడమర : ఫ్లాట్ నెం.67లోని ఖాళీ స్థలం, ఉత్తరం : 40 అ||ల వెడల్పు రోడ్డు. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఉమ్మడి వరండా మరియు ఉమ్మడి మెట్లు, ఉత్తరం : ఫ్లాట్ నెం.3.

తేది : 09-01-2025
ప్రదేశం : తుమ్మికపల్లి
సం/- చీఫ్ మేనేజర్ అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

న-సెయింట్ థెరిస్సా

# సమన్వయ లోపానికి బాధ్యులెవరు?

వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ నిర్వహణతో అధికారుల వైఫల్యంతో ఆరుగురి భక్తుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. సందర్భమేదైనా అనుకోని సంఘటన జరిగిపోయింది. తిరుపతి పట్టణంలో బైరాగి పట్టెడ, విష్ణునివాసం, రామానాయుడు స్కూళ్ల వద్ద వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ కోసం కౌంటర్‌లు ఏర్పాటు చేశారు తప్ప వేలాది భక్తులు వస్తారన్న అంచనాలున్నా అనుభవలేమి వలనో సమన్వయం లేకనో తగినంత భద్రతా సిబ్బందిని నియమించలేదు. టిటిడి సెక్యూరిటీ కానీ పోలీసు సిబ్బంది కాని ఈ కేంద్రాలవద్ద రద్దీని అదుపు చేయలేక పోయారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు లేవు. బుధవారం నాటి తొక్కిసలాట ఘటనలో ఆరుగురు దుర్మరణం చెందగా, 44 మంది క్షతగాత్రులయ్యారు. ముక్కోటి ఏకాదశి నాడు వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుందని అంచనాలు ఉన్నా అధికారుల నిర్ణయ వైఫల్యంతో జరగరాని ప్రాణనష్టం జరిగింది. సరైన పోలీసు బందోబస్తు చేయలేకపోవడం టోకెన్ల జారీ సమయం పట్ల సరైన అవగాహన లేకపోవడమూ ఈ సంఘటనకు కారణాలుగా కనపడ్తున్నాయి. దీనికి తోడు పాత పద్ధతులు, భక్తుల రద్దీ అంచనాలను పరిగణనలోకి తీసుకోకపోవడమూ తప్పిదమే. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి స్వీయ పరిశీలనలోకి వచ్చింది. తిరుపతిలో టోకెన్ల జారీకి ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల వద్ద విశేషమైన రద్దీ ఏర్పడింది. కొత్త కేంద్రాలు, కొత్తఏర్పాట్ల పర్యవేక్షణలో లోపం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. టోకెన్ల జారీ సమయాలను కూడా ముందుకు ప్రకటించినట్లు జరుగకపోవడమూ రద్దీకి కారణంగా గుర్తించారు. టిక్కెట్ల జారీ సమయంలో క్యూలోకి వెళ్లకముందే గుమిగూడిన జనం తొక్కిసలాటలో ప్రాణాలు వదలడమనేది తిరుపతి చరిత్రలోనే ఇది ప్రథమం. నాలుగు దశాబ్దాల నాడు శ్రీవారి దర్శన సందర్భంగా క్యూలైన్‌లో తొక్కిసలాటకు గురై కొంత మంది మరణించిన విషయం విదితమే. ఇలాంటి సంఘటనలు, సందర్భాలలో రోజుకి లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా అందుకు తగ్గట్లు భద్రతా సిబ్బందిని సమకూర్చుకోలేకపోయారు. ఏమయినా బుధవారం నాటి ఘటనకు దేవాలయ అధికారులదే బాధ్యత. సరైన సమాచారం లేకుండా ఉన్నట్టుండి ఒక్కసారిగా క్యూలైన్లలోకి భక్తులను వదలడంతో తొక్కిసలాట చోటు చేసుకుందని భక్తులు టిటిడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలకాలంలో దేవాలయాల్లో అంతరాలయ దర్శనాలు, ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు, గంటల తరబడి క్యూలైన్ల నిలిపివేత వంటి కారణాలచేత భక్తుల రద్దీ బాగా పెరిగిపోతుంది. వాటిని అదుపులో పెట్టగలిగిన యంత్రాంగాన్ని టిటిడి ఇంతవరకు ఏర్పాటు చేసుకోలేకపోయింది. తొలుత క్యూలైన్‌లు అందుబాటులో ఉన్నా భక్తులను ఆ క్యూల్లోకి ప్రవేశించకుండా బయట రోడ్డుమీదనే ఉంచారు. బుధవారం రాత్రి 9 గంటలకు అస్వస్థురాలైన మహిళ కోసం పద్మావతి పార్కు తలుపుతెరవగా ఒక్కసారిగా ఆ క్యూలోని జనం తోసుకువెళ్లారు. ఇలా క్యూలైన్ల వద్ద ఊపిరాడక చాలా మంది అస్వస్థులైనారు. గాయపడిన వారికి టిటిడి సెక్యూరిటీ సిబ్బంది సిపిఆర్ చేసి వారిని ఆపదనుంచి గట్టెక్కించడంవలన కొన్ని ప్రాణాలైనా ఉపశమించినందుకు వారు అభినందనీయులు. వైద్యచికిత్సలకు రూయా ఆస్పత్రికి తరలించిన క్షతగాత్రులకు సకాలంలో వైద్యం అందలేదు. డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది డ్యూటీ మారే సమయం అని సరిపెట్టుకోలేం. ఇలాంటి జాప్యాలకు ఎవరు బాధ్యత వహిస్తారు. రాత్రి 9 గంటలకు 'క్యూ' తలుపులు ఎలాంటి నోటీసులు లేకుండా తెరవడం దుస్సంఘటన జరిగిన తర్వాత 11 గంటలకు టోకెన్ల జారీకి ఉపక్రమించడమంటే నిర్ణీత సమయాల విషయంలో సిబ్బందికి సరైన మార్గదర్శకత్వం లేదన్నవిషయం విశదమౌతోంది. ఆఖరుకు ఈ దుర్ఘటనకు డిఎస్‌పి తొందరపాటు, ఇంటిలిజెన్స్ వైఫల్యం పేరిట విశ్లేషించడం అధికారులు తమతమ బాధ్యతల నుంచి పలాయనం చిత్తగించడమే. ఇంతకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనలు చూస్తే ప్రతీదీ వేర్వేరు పరిస్థితులలో జరిగినవే. 2003 ఆగస్టు 27న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కుంభమేళా పవిత్రస్నానాల సమయంలో జరిగిన తొక్కిసలాటలో 39 మంది, 2005లో ఆ రాష్ట్రంలోని సతారాం జిల్లాలో మంధర్‌దేవి ఆలయంలో జరిగినతొక్కిసలాటలో 350మంది భక్తులు, రాజస్థాన్‌లోనిచాముండా ఆలయంలో 2008 సెప్టెంబరు 30న జరిగిన తొక్కిసలాటలో 250 మంది మృతిచెందారు. అదే సంవత్సరం హిమాచల్‌ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 162మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంతకన్నా దారుణమై తొక్కిసలాట వంతెన కూలిపోతోందన్న ఓ వదంతిని నమ్మిభక్తులు వంతెన మీద నుంచి ఇటూ అటూ పరుగెత్తడంతో 115 మందిని బలితీసుకొంది. మన రాష్ట్రంలోనే గోదావరి పుష్కర సమయంలో జరిగిన తొక్కిసలాటలో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015జులై 14న పుష్కరాలప్రారంభం రోజున గోదావరి ఘాట్‌వద్దకు చేరిన సమయంలో ఈసంఘటన జరిగింది. ఇప్పుడు మళ్లీ ఆయన పాలనలోనే ఈ తొక్కిసలాట దుర్ఘటన జరిగింది. కారణాలేవైనా, కారకులెవరైనా అన్నెంపున్నెం ఎరుగని భక్తులు అమాయకంగా బలైపోయారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై పటిష్ట చర్యలు తీసుకొని మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.



సోక్రటీస్

చేతను మాటగా మార్చడం కంటే మాటను చేతగా మార్చడమే కష్టమని అందరికీ తెలుసు.



మార్టిన్ లూథర్‌కింగ్

# ప్రజావాక్కు



### ఎక్కడ వేసిన గొంగడి అక్కడే

నేరస్తులకేసులగురించి మాట్లాడేటప్పుడురాజకీయ నాయకులు తప్పించుకునే పదం ఏమంటే చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని. నిజంగా అలా జరుగుతోందా అని ప్రశ్నిస్తే ద్వంద సమాధానాలు వస్తున్నాయి. ఉదహరణకు ఏనేరం నిరూపించకుండావట్టినే చంద్రబాబు నాయుడు గారిని 53రోజులు కారాగారం పాలు చేసారు. అదే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద అనేక అవినీతి కేసులున్నా, పదిసంవత్సరాల పైగా బైయిల్ మీద ఉన్నా, వేల మీద కోర్టులలో వాయిదాలు పడుతున్నా కేసుల పరిష్కారానికి తీవ్ర జాప్యం జరుగుతుండడాన్ని ఏమనాలి? చట్టం దాని పని అది చేసుకుపోతోందనాలా? కోట్లకొలది కేసులు దేశంలోని అన్ని కోర్టులలోనూ దశాబ్దాల తరబడి పరిష్కారం కాకుండా పేరుకుపోయిన్నాయంటే ఏమనాలి?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సమాన విద్య అందించాలి

తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం మంది పేదలు బ్రతుకులు ఛిద్ర స్థితిలోనే ఉన్నాయని ఇందిరమ్మ ఇండ్ల సర్వే తెలిపింది. వారి బాగోగుల కోసం ప్రయత్నం చేయవలసి ఉంది. అందుకు సామాజిక భద్రత లేదా సామాజికతతో కూడినఆర్థికభద్రత అందించవలసినఅవసరంఉంది. అయితే ఇందుకు మానవాభివృద్ధి నివేదికను లెక్కలోకి తీసుకోవాల్సినఅవసరంఉంది. తెలంగాణ ఉద్యమం ప్రారంభంలో ఒక స్వేచ్ఛాయుత తెలంగాణకావాలి అని ఒక ప్రజాస్వామిక తెలంగాణ కావాలి అని మాట్లాడుకున్నాం. ఆ దిశగా ప్రయాణం సాగించాం. ఇప్పుడు పరిపూర్ణ హక్కులు కలిగిన తెలంగాణకోసం కొట్లాడుతున్నాం. అందరికి సమానత్వం కలిగిన విద్యను అందించాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రణాళికలు రూపొందించాలి

విపత్కర పరిస్థితులు ఏర్పడడానికి పర్యావరణంలో కలుగుతున్న పెనుమార్పులే ప్రధానకారణం. పట్టణాలు, నగరాలు అతివేగంగా విస్తరిస్తున్నాయి. చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. పర్యావరణానికి నష్టం కలుగుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించి, అమలు చేయాలి. ఈదిశగా ప్రభుత్వాలు చట్టాలు రూపకల్పన చేయాలి.

- ఎన్.కృష్ణమోహన్, కర్నూలు జిల్లా

### విశ్వవిద్యాలయ ప్రక్షాళన అవసరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాల్లో తమిళనాడు, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని యూవర్సిటీల పేర్లతోయథేచ్ఛగా కోర్సులు నిర్వహిస్తున్నారు. వన్ సిట్టింగ్‌లోనే డిగ్రీ సర్టిఫికెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజాలను బురిడీ కొట్టిస్తున్నారు. పగలు ఉద్యోగం చెసుకుంటూ రాత్రిళ్లయూనివర్సిటీలకు హాజరై, పరీక్షలు రాస్తే సర్టిఫికెట్లు ఇస్తామని, క్యాంపస్ ఇంటర్వ్యూలను కూడా ఏర్పాటు చేసి ఉద్యోగాలను పొందేందుకు సహాయం చేస్తామని, ఈ నకిలీ విద్యాసంస్థలు ఆకర్షణీయమైన ప్రకటనలతో అమాయకులైన విద్యార్థులనుఆకట్టుకుంటున్నాయి. అవి నకిలీ యూనివర్సిటీలని తెలియని చాలామంది విద్యార్థులు వాటిల్లో ప్రవేశాలు పొందుతున్నారు. తీరా డబ్బు, సమయం వెచ్చించి చదివిన తర్వాత ఆ ధ్రువపత్రాలు చెల్లవని చెబుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి నకిలీ విశ్వవిద్యాలయాలపై దృష్టి పెట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### పెరుగుతున్న వైద్యం ఖర్చులు

దేశంలో నానాటికీ పెరుగుతున్న వైద్యం ఖర్చులపట్ల సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యం పేరిట జరిగే వ్యాపారానికి కళ్ళెం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈనేపథ్యంలో ఆస్పత్రిఫీజులు అందుబాటులో ఉండే విధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనలను కఠినంగా అమలుచేయాల్సిందిగా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం శుభపరిణామం. అయితే, దేశంలోని కార్పొరేట్ ఆస్పత్రులేవీ ఈనిబంధనలను పాటించడం లేదు. ఆరోగ్యంపై పెరుగుతున్న వ్యయం కారణంగా ప్రభుత్వం ఏదైనా కఠినమైన నిబంధనలను రూపొందించినట్లయితే ఆరోగ్య సంరక్షణలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించవచ్చు.

-సి. సాయిరుత్విక్, నల్గొండజిల్లా

### అన్ని పథకాలకు డిజిటల్ కార్డులు

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు నూతనంగా డిజిటల్ కార్డును అందిస్తుంది. దీనివల్ల ఎంతోమంది ప్రజలు లబ్ధిపొందుతారు. అంతేకాదు వారి ఆరోగ్యసంరక్షణకు, అన్నివిధాల ప్రభుత్వ పథకాలకుకూడా ఈడిజిటల్‌కార్డు ఉపకరించడంహర్షణీయం. అయితే దీన్ని అర్హులకే అందేలా చూడాలి. వీటి జారీ పారదర్శకంగా ఉండాలి. కుల మతాలకు వర్ణాలకు అతీతంగా ఉండాలి.

-పి. అశోక్, జగిత్యాలజిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మళ్లీ మాస్కులే శరణ్యమా?

**కోవిడ్ సోకిన సమయంలో జాగ్రత్తలు పాటించడంలో జాప్యం, కొంతలో కొంత నిర్లక్ష్యం, ఆనక ప్రాణభయం కారణంగా లక్షలాది మంది కరోనా వ్యాధిగ్రస్తులయ్యారు. పుష్కర కాలం నాడే హెచ్‌ఎంపివిని కనిపెట్టినా ఇప్పటికీ దాని నిరోధానికి, నయం చేయడానికి కానీ వాక్సిన్ కనిపెట్టలేకపోవడం తీరా చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందన ప్రభుత్వ ఉదాసీనత వైఖరి కనపడుతోంది. హెచ్‌ఎంపివి చైనా వైరస్ కానేకాదని స్పష్టమైంది. కనుక కాస్తంత ఊరట. అంతే తప్ప ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా అనారోగ్య సమస్యలే.**

వరిగొండ కాశీ విశ్వేశ్వరరావు

సృష్టిలో కనపడిన ప్రతి వైరస్ ప్రమాద భరితం కాకపోయినా తెలిసీ తెలియని పరిజ్ఞానంతో రేకెత్తించే అనుమానాల వల్లనే ప్రజలు ఆందోళన పడుతున్నారనేది జగద్విదితం. అలా అని ఏ వైరస్ వ్యాప్తినీ కొట్టిపారేయలేం. దాదాపు పుష్కరం నాడు నైజీరియాలో 28 మందిని వ్యాధిగ్రస్తులను చేసిన వైరస్ హెచ్‌ఎంపివి ఇన్నాళ్లకు మళ్లీ కనపడి మరోసారి హెచ్చరిస్తోంది. నిజానికి ఈ వైరస్ 2008 నాటికే ఉన్నా అప్పుడప్పుడు కనిపించి వెళ్లిపోతుంటుంది. పెద్ద ప్రమాదకారి కాదు. ఎన్నడూ ప్రాణహానిలేదని, ఇమ్యూనిటీ లేనివారు, బాలలు, వృద్ధులు మాత్రమే ఈ వైరస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆ వైరస్ చరిత్రను చూస్తే తెలుస్తుంది. వైరస్‌లన్నీ వ్యాధి కారకాలే అయినా వాటి విజృంభణ తీవ్రతల స్థాయిలో తేడా గోచరిస్తుంది. ఇన్‌ఫ్లుయెంజా, స్పానిష్ ఫ్లూ, ఆసియన్‌ఫ్లూ, సార్స్, మెర్స్ వంటి వైరస్, కొంతకాలం ఉండి కనుమరుగైపోతాయి. ఆ తర్వాత వచ్చిన హైపటైటిస్ వైరస్ ఇప్పటికీ మనుషుల మీద దాడి చేస్తోంది. అయితే ఆ వైరస్ నిరోధానికి వాక్సిన్ కనిపెట్టినందున పెద్ద ప్రమాదం లేనట్లే. కాగా 2019లో చైనా నుంచి దిగుమతి అయిన కోవిడ్ -19 వైరస్ మాత్రం ప్రపంచంలో మానవాళికి తీవ్రప్రాణ నష్టం కలిగించింది. ఎప్పుడు ఏ వైరస్ ప్రవేశించినా వాటి నుండి గట్టెక్కిన సందర్భాలే ఎక్కువ. కాగా కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా 68లక్షల మందిని, భారత్‌లో 5.3 లక్షలమందిని పొట్టన పెట్టుకుంది. దాని ప్రభావం కోలుకున్న కరోనా రోగల మీద పడడం దురదృష్టకరం. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడిఎస్‌పి) డాటా ప్రకారం చూస్తే దేశంలో ఇన్‌ఫ్లుయెంజా లాంటి అనారోగ్య సమస్యల (ఐఎల్‌ఐ) లేదా తీవ్రశ్వాసకోశ సమస్య (ఎస్‌ఎఆర్‌ఐ) కేసుల సంఖ్య అసంఖ్యాకంగా పెరిగిన జాడ ఏదీలేదు. ఒక్కకరోనా వైరస్ మాత్రమే మానవాళిని ఇబ్బంది పెట్టింది. కోవిడ్ 19తో హెచ్‌ఎంపివిని పోల్చవద్దని అది పూర్తిగా కొత్త వైరస్ కనుక నిరోధక శక్తి లేని మానవుల ప్రాణాలతో ఆటలాడుకుని విజృంభించిందని ఢిల్లీ ఎయిమ్స్ ఇంటర్నల్ మెడిసిన్ అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ నీరజ్ నిశ్చల్ వివరించారు. తాజా హెచ్‌ఎంపివి వైరస్ గూర్చి చెప్పాల్సి వస్తే పదేళ్ల వయసు వచ్చేనాటికి చాలామంది హెచ్‌ఎంపివిని తట్టుకోగల రోగనిరోధక శక్తి అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. దీనికి ప్రత్యేకించి వ్యాక్సిన్ లేకపోయినా కోవిడ్ వ్యాక్సిన్ మూడు డోసులు లేదా ఫ్లూ వ్యాక్సిన్ మూడు డోసులు లేదా ఫ్లూవాక్సిన్ గతంలో తీసుకుని ఉంటే హెచ్‌ఎంపివిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి దానంతటదే వృద్ధి చేసుకుంటుందని బెంగళూరు హెచ్‌సిజి హాస్పిటల్ ఆంకాల జిస్ట్ విశాల్ రోగులకు భరోసానిస్తున్నారు. కోవిడ్ విషాద ఛాయలనుంచి బయటపడక ముందే అంతకన్నా వేగంగా ప్రవేశిస్తున్న హెచ్‌ఎంపివి గురించి కంగారు పడే పరిస్థితి ఇప్పుడు భారతీయుల ఆందోళనకు కారణమైంది. అదీగాక చైనా నుంచి వస్తోందనగానే మరో ఆవేదన. 2001లోనే హ్యూమన్ మెటానిమో వైరస్(హెచ్‌ఎంపివి) ప్రస్తుతం డ్రాగన్ దేశాన్ని ఆందోళనలో ముంచెత్తుతోంది. ఈ వైరస్ వ్యాప్తి చాలా వేగవంతంగా ఉంటుందని, దగ్గుతో వచ్చే తుంపర్లు చాలా ప్రమాదకారియని సబ్బుతో కనీసం 20 సెకండ్లపాటు చేతులు శుభ్రపరుచుకోవాలని తొలి సూచన తప్పక పాటించాలని వైద్య నిపుణులు చెప్పడం చూస్తేమళ్లీ మాస్క్ ధరించడం తప్పని సరిగా అనిపిస్తోంది. గతంలో కోవిడ్ సమయంలో దాని తీవ్రత గుర్తించినా జాగ్రత్తలు పాటించడంలో కాస్త జాప్యం జరిగిందన్నది అందరూ అంగీకరించే విషయమే. లేదు లేదంటూనే కొత్త వైరస్ ఇద్దరికీ సోకింది. నాగ్‌పూర్‌లో రెండు, బెంగుళూరు, గుజరాత్, ఢిల్లీలలో ఒక్కొక్కరికి వెరశి ఇలా మొత్తం ఏడుగురు ఈ వ్యాధితో బాధపడ్తున్నారు. ప్రభుత్వాలు అప్రమత్తమౌతున్న తరుణంలో కేంద్ర ప్రభు



త్వం మార్గదర్శకాలను సూచించింది. వీటిలో ప్రధానంగా 15 సంవత్సరాల లోపు పిల్లలు, వృద్ధులు దీర్ఘకాలిక రోగులు అప్రమత్తంగా ఉండాలి. శ్వాసకోస సంబంధిత ఇన్‌ఫెక్షన్ల నుంచి మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వేగంగా వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. అయినా కోవిడ్ అనుభవాలతో జనం తల్లడిల్లిపోతున్నారు. కేవలం దగ్గు, జ్వరం, ముక్కుదిబ్బడంగా ఉండడం సాధారణంగా ఇప్పుడున్న శీతల వాతావరణానికి ఉండే లక్షణాలే. కొత్త వైరస్‌కు కూడా ఇవే లక్షణాలు చెబుతున్నందున, ప్రచార మాధ్యమాల్లో గమనిస్తున్న యావత్ ప్రజానీకం తమ ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చలిగాలులకు దూరంగా ఉండడం, దూరప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదనే సూచనలు కూడా వినవస్తున్నాయి. ఇంత విస్తృతంగా వ్యాప్తి చెందబోతుందన్న అంచనాలున్నా కూడా ఇది మామూలు వైరస్సే కనుకభయ పడాల్సిన అవసరమేమి లేదని ఐసి ఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగా ఖేడ్కర్ ఊరట కలిగించే మాటలు చెబుతున్నారు. కాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ మాత్రం మరో జన్యు పరివర్తన జరిగిందని నమ్మబలుకుతోంది. దీని వలన ఏ మేరకు ప్రజారోగ్యం కలిగిస్తుందో స్పష్టంగా ఎవరూ చెప్పలేకున్నా వారి వారి మాటల్లో నర్మగర్భంగా దాగివున్న ఆందోళనలు గురించి విశ్లేషించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. గతంలో కోవిడ్ సమయంలో ఇదే జరిగింది. చివరకు ప్రాణాంతకమైంది. ఆనాటి చేదు అనుభవాలు దేశ ప్రజల్ని వెన్నాడుతూనే ఉన్నాయి. హ్యూమన్ మెటానిమో వైరస్ గతంలో మానవాళికి పరిచయమున్న వైరస్సేనని, ప్రపంచ వ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం ఇలాంటివేనని, డాక్టర్లు వివరిస్తున్నారు. ఈ వైరస్ రెస్పిరేల్ వైరస్‌ను పోలి ఉంటుందని నిర్ధారించారు. కాగా చైనాలో ఎంతో మంది ఆసుపత్రుల పాలయ్యారన్న వార్తల నేపథ్యంలో భారత్‌లోనూ ఆసుపత్రులన్నీ సిద్ధమైపోయాయి. ఈ వైరస్ వ్యాప్తి గురించి ఎలాంటి సమాచారం వస్తుందోనని జనమంతా వేచి చూస్తున్నారు. విశేషమేమిటంటే ఈ వైరస్‌పట్ల వైద్య సమాజంలోనూ కలకలం ఉన్నందున తెలంగాణలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 'నమస్కారం ముద్దు -హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదంతో ఈ వైరస్ పట్ల అప్రమత్తం చేసే ఆలోచనలో ఉంది. వైరస్ తీవ్రత ఎక్కువైతే బ్రాంకైటిస్, నమోనియాకు దారి తీస్తుందని ఇవి సోకినా కూడా శ్వాసకోస రోగులు బాగా ఇబ్బంది పడతారన్న విషయం తెలిసిందే. శ్వాసకోశ రోగాలైనా న్యూమోనియా వంటి జబ్బులైనా వాటి బారిన పడి ఊపిరాడక తనువు చాలించనివారు లేకపోలేదు. అందుకే శ్వాసకు సంబంధించి వైద్యం ఏ మేరకు మనిషిని బతికిస్తుందోనని భయాందోళనలు వ్యక్తం చేసే పరిస్థితులు తలెత్తాయి. ఐదేళ్ల క్రితం కరోనా బారినపడి ఎంతో మంది మరణించారు. కాని ఆనాడు బతికి బయటపడ్డవారు కూడా అనంతర కాలంలో హృద్రోగం వల్లనో, మరెందు చేతనో మరణించారన్న సమాచారం వినని విన్నాము. శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధుల బారిన పడడం సహజమే అయినప్పటికీ రోగనిరోధకత తక్కువగా ఉండేపిల్లలు, వృద్ధులను చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. కోవిడ్ సోకిన సమయంలో జాగ్రత్తలు పాటించడంలో జాప్యం, కొంతలో కొంత నిర్లక్ష్యం, ఆనక ప్రాణభయం కారణంగా లక్షలాది మంది కరోనా వ్యాధిగ్రస్తులయ్యారు. పుష్కర కాలం నాడే హెచ్‌ఎంపివిని కనిపెట్టినా ఇప్పటికీ దాని నిరోధానికి, నయం చేయడానికి కానీ వాక్సిన్ కనిపెట్టలేకపోవడం తీరా చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందన ప్రభుత్వ ఉదాసీనత వైఖరి కనపడుతోంది. హెచ్‌ఎంపివి చైనా వైరస్ కానేకాదని స్పష్టమైంది. కనుక కాస్తంత ఊరట. అంతే తప్ప ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా అనారోగ్య సమస్యలే. ఇదిలాఉండగా చైనా వైరస్ హెచ్‌ఎంపివి కేసుల గుబులు ఆసియా మార్కెట్లకు తాకింది. మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీమదుపరుల అమ్మకాల సూచీలను ఒక్కసారిగా నేల చూపులు చూసాయి. సూచీలపతనం ప్రారంభమైంది. మార్కెట్ విలువ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించింది. జనవరి 12నుంచి జరిగే కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు, యాత్రికులు రాగలరని అంచనా. అటువంటి పరిస్థితుల్లో జనం ఎక్కడ గుమికూడడం, జలకాలుష్యం వలన ఇలాంటి వైరస్‌లు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వానిదే. ●

# మానవాళిని ఏకం చేసే ప్రధాన సాధనం భాష

బి.మధుపాళి

హిందీ భాష ఒక్క హిందుస్థాన్‌కే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా 610 మిలియన్ల ప్రజలు మాట్లాడుతున్నారు. ఇంగ్లీష్ (1,456 మిలియన్లు), మాండరిన్ చైనీస్ (1,138 మిలియన్లు) తర్వాత అందరూ మాట్లాడే 'ప్రపంచ భాష'గా హిందీకి ప్రత్యేకత ఉన్నది. హిందీ భాష వ్యాప్తిలో సినిమా పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచంలోనే అతి పెద్ద బాలీవుడ్ ఫిలిమ్ ఇండస్ట్రీ విడుదల చేస్తున్న హిందీ సినిమాలతో ప్రపంచ దేశాలన్నింటిలో హిందీ విస్తృత ప్రచారం, ఆదరణ, మక్కువ క్రమంగా పెరుగుతున్నది. తొలిసారిగా 10 జనవరి 1975న హిందీభాష ప్రాధాన్యం, మాధుర్యాలు, భాషాభిమానాల ఏకీకరణ, ప్రముఖ రచయితల ప్రస్తావనల లక్ష్యాలతో కూడిన"ప్రపంచ హిందీ మహాసభలు పెద్ద ఎత్తున విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజుకు గుర్తుగా 2006 నుంచి ప్రతి ఏటా 10 జనవరిన"ప్రపంచ హిందీ దినోత్సవం లేదా విశ్వ హిందీ దివస్" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ హిందీ దినం సందర్భంగా హిందీ భాషమాట్లాడడం, రచనలు, సాహిత్యం, హిందీ భాషను మాట్లాడే ప్రపంచ మానవాళిని ఏకం చేయడం, సంస్కృతులను ప్రచారం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తున్నారు. అంతర్జాతీయ వేదికల్లో హిందీ భాషకు పట్టం కట్టడం, సాహిత్య వారసత్వాల పరిరక్షణ, విద్యాలయాల్లో హిందీ భాష బోధనలను ప్రోత్సహించడం, హిందీ అందాన్ని ఆదరణను తీసుకు వచ్చిన సాహితీవేత్తలను సముచితంగా గౌరవించడం ఈవేదికలో విధిగాజరగాలి. ప్రపంచ హిందీ దినం2025 థీమ్‌గా ఏకత, సాంస్కృతిక ఆత్మగౌరవ ప్రపంచ గొంతుకహిందీ"అనబడే అంశాన్ని తీసు





కొని ప్రచారం చేస్తున్నారు. డిజిటల్ అంతర్జాల సాంకేతిక ప్రపంచ ఏకీకరణలో హిందీకూడా ప్రధాన భూమిక నిర్వహించే విధంగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని భాషాభిమానులు కోరుకుంటున్నారు. సంస్కృత భాష నుండి జనించిన ఇండో ఆర్యన్ భాషగానే కాకుండా ఇండోయూరోపియన్ భాషగా కూడా హిందీకి పేరుంది. ఈ కారణంగానే యూరోపియన్ భాషలతో, ముఖ్యంగా ఆంగ్లభాషతో హిందీకి పలు సారూప్యతలు కనిపిస్తాయి. భారత దేశంలో అధికారిక భాషగా హిందీకి ప్రత్యేకస్థానం ఇవ్వబడింది. మన దేశంలో 345మిలియన్ల ప్రజలు హిందీమాట్లాడితే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 610 మిలియన్ల జనులు హిందీభాషలో సంభాషిస్తున్నారు. ఆసియాఖండంలో అధిక జనులు హిందీ మాట్లాడుతుండగా దక్షిణ ఆఫ్రికా, అమెరికా, ఫిజీ, మారిషస్, బంగ్లాదేశ్, యెమన్, ఉగాండా లాంటి దేశాల్లో కూడా భాష పోషణ కనిపిస్తుంది. నేడు మేధో వలసలు పెరగడంతో ప్రపంచ దేశాలకు కూడా హిందీవిస్తరించడం క్రమంగా పెరుగుతున్నది. దేవనగరి లిపిలో ప్రకటించే హిందీకి మృదుభాషగా కీర్తిఉన్నది. ఉత్తరభారతంలోని రాష్ట్రాల ప్రజలు హిందీ భాషను అధికంగా వినియోగిస్తున్నారు. 14సెప్టెంబర్ 1949 రోజున హిందీని అధికారిక భారత భాషగా తీర్మానించిన కారణంగా 14సెప్టెంబర్ రోజున జాతీయ హిందీ దినం కూడా ప్రతి ఏటానిర్వహించుకుంటున్నారు. హిందీభాషను విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడం, హిందీభాష సంస్కృతులను కాపాడడం, విద్యాపరంగా ప్రోత్సహించడం, భాషను కాపాడుకోవడం, సాంస్కృతిక వినియమ మాధ్యమాల, అంతర్జాతీయ ఏకీకరణ సాధనంగా వినియోగించడానికి ప్రతిఒక్క భాషాభిమాని కృషిచేయాలి. హిందీభాష విద్యాబోధనలు, సాంస్కృతిక వేడుకలు, ప్రచార మాధ్యమాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే వేదికగా ఉపయోగపడాలి. ●

# భారత్‌ను పీడిస్తున్న రుణభారం, రూపాయి పతనం



మేకిరి దామోదర్

మన దేశం రుణభారంలో కూరుకుపోవడంతో ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. సంపన్న, పెట్టుబడిదారి దేశాలు లాభార్జనే ధ్యేయంగా పెట్టుబడి పెడుతున్నవేళ, రుణభారం నానాటికీ కొండగా పెరిగిపోతోంది. పాలకులకు ముందుచూపు ఆర్థిక క్రమశిక్షణ లేని విధానాలు అవలంభించడంతో మన దేశంలోని పెట్టుబడులకు భద్రత కరువవుతుందని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు భావిస్తున్నా దరిమిలా పెట్టుబడులు ఇతర దేశాలకు తరలిపోతాయి. అప్పుల ఊబిలో చిక్కుకున్న దేశంలో వాటికి వడ్డీలకే సర్కారీ ఆదాయం కరిగిపోతుంది. అభివృద్ధి అనేది అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. ఇలాంటి విధానాల మూలంగానే సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. ఒక్కశాతం జనాభా చేతిలోనే దేశ ఆర్థిక సంపద కేంద్రీకృతం అవుతుంది. దీనితో సమ్మిళిత అభివృద్ధి అనేది సాధ్యం కావడం లేదు. మన ప్రజాస్వామ్య దేశంలో ఐదేళ్లకు ఓసారి ఎన్నికల్లో అధికారం చేపట్టడానికి దేశం, రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులపై అవగాహన లేకుండా పార్టీలు అమలు చేయలేని హామీలను ఇస్తుంటారు. ఆ తర్వాత వాటి అమలుకు అప్పులు చేసే కాలం గడిపేస్తారు. ఇలాంటి ప్రభుత్వాల విధానాలతో అప్పులు పెరిగిపోతున్నాయి. వాటి వడ్డీలకు మళ్లీ అప్పులు చేస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరపతి తగ్గిపోతుంది. అప్పులు, పెట్టుబడులు పుట్టని తీరుకు దారితీస్తుంది. ఆమేరకు 2025 మార్చి కల్లా మొత్తం రుణభారం రూ,181.6 లక్షల కోట్లకు చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి. భారతదేశంలో ప్రభుత్వం చేసిన అప్పుల్లో 67శాతం కేంద్రం ఖాతాలోనిదే. మిగిలింది రాష్ట్రాలు చేసినవి. దేశం, రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ, బడ్జెట్ నిర్వహణ నిబంధనలు విస్మరిస్తూ ఆర్థిక నిపుణుల సూచనలు పాటించకుండా మరీ పరిమితికి మించి అప్పులు చేస్తున్నాయి. ఇలా తెలుగు రాష్ట్రాల్లో గత ప్రభుత్వాలు చేసిన అప్పులు గుది బండగా మారాయి. మరోవైపు ఆదాయం మెరుగు కాకపోవడంతో సంక్షేమ పథకాల అమలు కోసం తరచూ అప్పులు చేయవలసి వస్తుంది. కేంద్రం, రాష్ట్రా ప్రభుత్వాలు ఖర్చులు (దుబారాను)తగ్గించుకొని ఆదాయం పెంచే మార్గాలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. సంపన్న, పెట్టుబడిదారుల సంపదపై అదనపు పన్నులు వేసి, పనుల ఎగవేతను కఠినంగా అరికట్టాలి. ఆర్థిక క్రమశిక్షణ పాటించక, ఆర్థిక నిపుణుల సూచనలను లెక్కచేయని పొరుగు దేశాలైన పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లోని దుర్భర పరిస్థితి నుంచి గుణ



పాఠం నేర్చుకోవాలి. లేదంటే? దేశం ఆర్థిక విపత్తును (సంక్షోభాన్ని)ఎదుర్కోవాల్సి వస్తుంది. అధికారమే ధ్యేయంగా దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకోకుండా, ఆర్థిక నిపుణుల సూచనలు పాటించకుండా ఇలానే ప్రభుత్వాలు పాలనా విధానాలు కొనసాగితే ఆర్థిక ఎమర్జెన్సీకి దారితీస్తుంది. ఆ తర్వాత ఎన్ని ప్రయత్నాలు చేసిన మరణానంతరం మందు (ఔషధం) ఇవ్వడం లాంటిదే అవుతుంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లో రూపాయి విలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ట (క్షీణ) దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 85.79 కనిష్ట స్థాయికి దిగజారింది. 'రూపాయి పతనం గత పది ఏళ్లలో మారకపు విలువ ఎంతగా తగ్గిందంటే? ఇలా.. 2015లో 66.15, 2016లో 67.93, 2017లో 63.87, 2018లో69.77 2019లో 71.38, 2020లో73.07, 2021లో 74.34 2022లో 82.74, 2023లో 83.21 2024లో 84.70 డిసెంబర్ 3దాకా. ఆధారం లోక్‌సభలో కేంద్రం వెల్లడించిన వివరాలు. రూపాయి పతనానికి కారణాలు ఎగుమతులకన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం, కరెంటు ఖాతా లోటు, ముడి చమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ దేశీయంగా, ఆర్థిక క్రమశిక్షణ లేమి, దుబారా పెరిగిపోవడం, ఎగుమతులు పెంచి, దిగుబతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది. మన దేశ జనాభాలో 60శాతం 35ఏళ్ల లోపువారే. ఈ యువశక్తిని జనాభాలో సగభాగమైన మహిళా శక్తిని నిపుణ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించబడాలి. అలా దేశ ఉత్పాదక శక్తి పెంచుకోవడంవల్ల ప్రగతికి దారులు పడతాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందన్న సర్కారీ ప్రచారంతోడు జీడీపీ మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నింపాలి. అంటే ఉపాధి సహిత అభివృద్ధి జరగాలి. మన దేశం వ్యవసాయ ఆధారిత జనాభా 60శాతంకు పైగా ఉంటారు. అందువల్ల వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో సంపన్న దేశాలతో పోటీపడి అభివృద్ధిని సాధించాలి. అతి ప్రధానంగా దిగుమతులపై దృష్టిసారించి, ఆయా దిగుమతుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించి ఎగుమతులు చేసే స్థాయికి చేరుకునే విధానాలు రూపొందించాలి. మన దేశంలో అవినీతి, నిర్లక్ష్యం సమూలంగా నిర్మూలించబడాలి. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చేస్తూ, సమంగా పంచబడినప్పుడే సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుంది. అలాంటి చిత్తశుద్ధితో కూడిన విధానాలు అమలు చేయాలి. ప్రజాస్వామ్య దేశంలో బహుళ పార్టీల పాలన విధానం లో అధికార దాహంతో దేశ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఓటుబ్యాంకు పథకాలకు చరమగీతం పాడాలి. ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామ్యం దేశంగా వెలుగొందుతున్న వేళ ఆ కీర్తికి కళంకం రాకుండా సమ్మిళిత అభివృద్ధికి పాటుపడండి. ●

10-1Pg5.qxd:10-1Pg5.qxd 1/1/02 6:16 AM Page 1





# యుద్ధంతోకాదు బౌద్ధంతోనే భవిష్యత్తు

## ఒడిశా ప్రవాసీ దివస్‌లో ప్రధానిమోడీ



**భువనేశ్వర్, జనవరి 9:** మానవాళి భవిష్యత్తు యుద్ధంలో లేదని బుద్ధుడిలో ఉందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గురువారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దినోత్సవకార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒడిశాలో అడుగడుగునా సంస్కృతి సాంప్రదాయాల వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడినుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తుచేసారు. భారత్‌ప్రజాస్వామ్యానికికేవలం తల్లి వంటిది మాత్రమే కాదని మన జీవితాల్లో భాగం అన్నారు. విదేశాల్లో జీవించేవారు భారత్‌కు రాయబారులుగా నేనుచూస్తానని, భారత్‌నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు వెళ్లేలాచేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. జీ20 సందర్భంగా దేశవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి భారత్ వైవిద్యాన్ని ప్రపంచానికి తెలియజేసామని మన వారసత్వ విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోందని భారత్‌స్వాతంత్ర్యం సాధించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులుకూడా తోడ్పాటునిచ్చారని మోడీ అన్నారు. వచ్చే ఏడాది ప్రవాసీ దివస్‌కు వచ్చే భారతీయులు కనీసం ఐదుగురు విదేశీ మిత్రులను తమతో తీసుకురావాలని, భారత్‌కేవలం యువదేశమే కాదు నిపుణులైన యువకుల దేశం అని భారత్‌కు విశ్వబంధుగా గుర్తింపు ఉందన్నారు. దానిని మరింత బలోపేతం చేయాలని ప్రధానిమోడీ ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు.

మహాకుంభ్, సంక్రాంతి, లోహిర్, మాగ్ బిహు వంటి పండుగల సీజన్‌లోప్రవాస భారతీయ వేడుకలు జరగడం సంతోషంగా ఉంద న్నారు. ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీనే కార్ల్ విడియోసందేశం పంపించారు. ఆమె భారత్‌పురోగతిని కొనియాడారు. రష్యా, ఇజ్రాయెల్ పేర్లను ప్రస్తావించకుండా భవిష్యత్తు అంతా యుద్ధం కాదని బుద్ధుడిబోధనలతోనే శాంతి సామరస్య ప్రపంచం ఏర్పడుతుందని ప్రధాని అన్నారు. అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు అవకాశం ఉన్నా బౌద్ధం స్వీకరించారని గుర్తుచేసారు. మోడీ ప్రవాసిభారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును భువనేశ్వర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. విదేశాంగమంత్రి జైశంకర్, ఒడిశా సీఎం మోహన్‌చరణ్‌మాఝీ తదితరులు పాల్గొన్నారు.



## భారత్ ప్రజాస్వామ్య విలువలు విశ్వసిస్తున్న బ్రిటన్

### లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

**లండన్, జనవరి 9:** భారత దేశప్రజాస్వామ్య విలువలను, అభివృద్ధిని యుకే బలంగా విశ్వసిస్తోందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. యూకే పర్యటనకువెళ్లిన ఆయన లండన్‌లోని హైకమిషన్‌లో జరిగిన సమావేశంలో ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగించారు. ప్రముఖ యుకె పార్లమెంటేరియన్లతో సంభాషించారు. వారికి భారత ప్రజాస్వామ్య విలువలు వృద్ధిపై వలమైన నమ్మకం ఉంది. ఇటీవల భారత్‌లో జరిగిన ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని మరింత బలోపేతంచేసేందుకు దోహదంచేసిందని అన్నారు. ప్రపంచంలోని అతిపెద్దప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్‌ను ప్రజాస్వామ్య మాతృమూర్తిగా కీర్తిస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు.రానున్న రోజుల్లో అభివృద్ధిలో భారత్ ఇతర దేశాలను అధిగమిస్తుందని,ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న భారతీయులు వికసిత్ భారత్‌కోసం సహకారం అందిస్తున్నారన్నారు. ప్రధానిమోడీ నిర్దేశించిన ఈ లక్ష్యం దిశగాప్రవాసులుచేస్తున్న కృషి కీలక పాత్రపోషిస్తుందన్నారు. యుకెభారత్ ద్వైపాక్షిక సంబందాలు మరింత బలోపేతం కావాలని ఓం బిర్లా అన్నారు. సుమారు 17 ఏళ్లతర్వాత లోక్‌సభ స్పీకర్ యునైటెడ్ కింగ్‌డమ్‌లోపర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలోభాగంగా యుకె హౌస్‌ఆఫ్‌కామన్స్ స్పీకర్ లిండ్సే హోయ్‌లతో ఆయన సమావేశం అయి చర్చలుజరిపారు.



## మా 'ఎమర్జెన్సీ' సినిమా చూడాలని ప్రియాంకను కోరా..

### నటి కంగనా రనౌత్

**న్యూఢిల్లీ, జనవరి 9:** కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలో తాను గమనించిన విషయాలను కంగనా రనౌత్ వెల్లడించారు. తాను నటించిన ఎమర్జెన్సీ చిత్రాన్ని వీక్షించాలని ఈ ఇద్దరు నేతలను కంగన కలిసిన సంగతి తెలిసిందే. తొలినుంచి రాహుల్‌గాంధీని కంగన విమర్శిస్తూనే ఉన్నారు. ఇక తన సినిమాను వీక్షించేందుకు రాహుల్‌ను ఆహ్వానించేందుకు వెళ్లగా ఆయన అంత మర్యాదగా వ్యవహరించలేదని వ్యాఖ్యానిం చారు. అదే ప్రియాంక విషయంలో మాత్రం భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమె చిరునవ్వుతో పలకరించి మాట్లాడారు. ఆ సంభాషణ నాకు గుర్తుండిపోతుంది. ఆమె తన సోదరుడిలా కాదు. తెలివైనది. ప్రియాంకతో మాట్లాడటాన్ని నేను ఎంజాయ్ చేశాను అని మీడియాతో మాట్లాడారు. ఇంతకుముందు కూడా ఇదే విషయమై కంగన మాట్లాడిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో ప్రియాంకని కలిసినప్పుడు మా ఎమర్జెన్సీ చిత్రాన్ని తప్పకుండా వీక్షించాలని కోరగా, ప్రయత్నిస్తానని ఆమె బదులిచ్చారు. ఈ సినిమా ఆమెకు తప్పకుండా నచ్చుతుందని తెలియజేశా. ఎమర్జెన్సీ అనేది ఎంతో సున్నితమైన అంశం. ఇందిరాగాంధీ పాత్రను ఎంతో మర్యాదపూర్వకంగా చూపించా. రీసెర్చ్ సమయంలో ఎన్నో విషయాలు గ్రహించా. ఇందిరాగాంధీకి తన భర్త, పిల్లలు, స్నేహితులతో ఉన్న అనుబంధం గురించి తెలుసుకున్నా. శత్రువులతో ఎలా వ్యవహరించేవారో అర్థం చేసుకున్నా. ఆ విషయాలను ఎక్కడా టచ్ చేయకుండా ఉండేందుకు కావాల్సిని అన్న జాగ్రత్తలు తీసుకున్నా అని కంగనా తెలిపారు. తాజాగా ఆ పార్లమెంట్ సంభాషణే మరోసారి ప్రస్తావించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్‌లో విడుదల చేయాలనుకోవడం తన పొరపాటని, డైరెక్ట్‌గా ఓటిటిలో విడుదల చేసుంటే పరిస్థితి మరోలా ఉండేదని కంగనా అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం ఎమర్జెన్సీ. కంగనా రనౌత్ కథానాయిక. అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో తమని తక్కువగా చూపించారని విడుదలను అడ్డుకోవాలని ఒక వర్గం మధ్యప్రదేశ్ న్యాయస్థానాన్ని సంప్రదించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు వారి వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని సెన్సార్ బోర్డుకు సూచించింది.

## ఇండియా కూటమిని మూసేయడం మేలు!

### జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ, జనవరి 9:** అజెండాలో స్పష్టతలేని విధంగా ఎవరికివారు వ్యవహరిస్తున్నట్లయితే ఇండియా కూటమిని రద్దుచేయడం మేలు అని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై మీడియా సంధించిన ప్రశ్నలపై ఆయన జవాబిస్తూ ఢిల్లీ ఎన్నికల్లో ముక్కోణపు పోటీ ఉన్నదని ఆసక్తికరంగా ఆప్ కాంగ్రెస్ పార్టీలు గత లోక్‌సభ ఎన్నికలకు టై అప్ పెట్టుకున్నాయని, అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎవరికి వారు పోటీచేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిణామాల్లో అసలు ఇండియా కూటమి దేనికున్నట్లు రద్దుచేయడమే మేలని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి నాపాత్ర ఏమీ ఉండదని, ఆప్ కాంగ్రెస్ ఇతర పార్టీలు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఉన్నాయని బిజెపిని తుదముట్టించే ప్రక్రియలో ఇండియా కూటమి ఢిల్లీలో కీలక పాత్రలో లేదనే తెలుస్తోందని అన్నారు. దురదృష్టంకొద్దీ ఇండియా కూటమి నిర్వహించినా నాయకత్వం,అ జెండా మనుగడపై ఎలాంటి స్పష్టత లేదని కేవలం పార్లమెంటు ఎన్నికల కోసమే అయితే ఆ కూటమిని రద్దుచేయడం మేలు అని ఒమర్ వ్యాఖ్యలుచేసారు. గడచిన కొన్ని వారాలుగా ఆప్ కాంగ్రెస్‌లు ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకుంటున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ నాయకులు అరవింద్ కేజ్రీవాల్ పార్టీ అవినీతి, అధ్వాన్నపరిపాలనతో కొనసాగుతోందని విమర్శిస్తే ఆప్ కాంగ్రెస్ బిజెపిచేతిలో పావుగా మారిందని విమర్శించింది. ఇండియా కూటమి నాయకత్వం భవిష్యత్తుపై ఇపుడు తీవ్ర స్థాయిలో సందిగ్ధత నెలకన్నదని సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి కార్యకలాపాలు పూర్తిగా స్పష్టత లేకుండా పోయాయని ఒమర్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షం మాత్రమే ఇండియా కూటమికి నేతృత్వం వహించాలని, టిఎంసి నాయకురాలు మమతా బెనర్జీ ఇప్పటికే స్వచ్ఛందంగా ఆఫర్ ఇచ్చినందున కూటమిలోని ఎక్కువ పార్టీలు ఆమెకే మద్దతు పలికినందున ఆమెకు అవకావం ఇవ్వాలన్న డిమాండ్‌కూడా వచ్చింది. ఒమర్ కూడా ఆమెకే వత్తాసుపలికారు. అంతకుముందు అబ్దుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకత్వం తమకే ఉండాలన్న మంకుపట్టుతో ఉండకూడదని అన్నారు. పార్లమెంటులో ఏకైక అతిపెద్ద పార్టీగా ఉన్నందున రాజ్యసభ, లోక్‌సభల్లో కూడా ప్రతిపక్ష నేత బాధ్యతలు కూడా స్వీకరిస్తున్నందున కూటమికివేరొకరి నాయకత్వం అవసరం అవుతుందని, స్వచ్ఛందంగా మరొకరికి పదవిని అప్పగించడమే సముచితమని ఆయన అన్నారు. ఢిల్లీఎన్నికల్లోనే కూటమి వైఖరి స్పష్టం అవుతున్నందున ఏది ఎలాసాగాలో అలా సాగుతుందని భావించడంకంటే కూటమిని రద్దుచేయడమేమేలని, పార్లమెంటు ఎన్నికలవరకే పరిమితమా లేక కొనసాగుతుందా అన్నది స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఒమర్ అన్నారు.

## కోటలో ఆగని విద్యార్థుల ఆత్మహత్యలు

### తాజాగా ఎంపికి చెందిన గుణ విద్యార్థి గదిలో ఆత్మహత్య

### పరీక్షల ఒత్తిడే ఆత్మహత్యలకు కారణమంటున్న పోలీసులు

**కోట(రాజస్థాన్), జనవరి 9:** కోచింగ్ కేంద్రాల హబ్‌గా నిలిచిన రాజస్థాన్‌లోని కోటలో మరో 20 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. జెఇఇకి సన్నద్ధం అయ్యేందుకు వచ్చిన ఈ విద్యార్థి తన గదిలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. రెండురోజుల ముందే జెఇఇ అభ్యర్థి మరొకరు 19 ఏళ్ల విద్యార్థి హాస్టల్ గదిలోనే ఉరివేసుకుని చనిపోయినట్లు తేల్చారు. 20 ఏళ్ల అభిషేక్ లోధా తనవద్ద ఒక లేఖను ఉంచి మరీ చనిపోయాడు. జెఇఇని తాను క్లియర్ చేయలేనని ఆలేఖలో తననిస్సహాయతను వ్యక్తం చేసాడు. దేశంలోని టాప్ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదవాలంటే జెఇఇని క్లియర్‌చేసుకోవాలన్నది తెలిసిందే. తాను చదవలేకపోతున్నానని, జెఇఇ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నా తన వల్ల కావడంలేదని సారీఅని ఆ నోట్‌లో స్పష్టంచేసాడు. మద్యప్రదేశ్‌లోని గుణ ప్రాంతా నికి చెందిన లోధా గత మేనెలలోనే జెఇఇకి సిద్ధం అయ్యేందుకు వచ్చాడు. చదువుపరంగా టాపర్ అయిన లోధా తనంతతానే కోటకు కోచింగ్‌కోసం వచ్చాడని చాలా బాగుందని, తాను నిరంతరం శ్రమిస్తున్నానని చెప్పేవాడని ముందు రోజు సాయంత్రమే తాను వాడితో మాట్లాడానని లోధా మేనమామ చెప్పాడు. పరీక్షల ఒత్తిడికి తట్టుకోలేకనే ఆత్మహత్యచేసుకున్నట్లుగా పోలీసులు కూడా అనుమానిస్తున్నారు. పిజి అకామిడేషన్ రూమ్‌లలో యాంటిహ్యాంగింగ్ ఫరికరాలను ఫ్యాన్‌కు అమర్చలేదని ఇదేవిషయమై యాజమాన్యాన్ని కూడా పిలుస్తున్నట్లు విజ్ఞాన్‌నగర్ ఇన్‌ఛార్జి ముకేష్ మీనా అన్నారు. అలాగే హర్యానాలోని మహేంద్రఘర్‌కు చెందిన నీరజ్ అనే విద్యార్థికూడా గదిలోని సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకుని చనిపోయాడు. అందువల్లనే యాంటి హ్యాంగింగ్ డివైస్‌లు ఏర్పాటుచేయాలనిముందే చెప్పామని ఎస్‌హెచ్‌ఒ చెపుతున్నారు. నీరజ్ తండ్రి బబ్లూప్రజాపత్ మాట్లాడుతూ మధ్యాహ్నమే తనకొడుకుతో మాట్లాడానని సాయంత్రం ట్రైన్‌కు వస్తానని కూడా నీరజ్ చెప్పాడని తన చిన్నకొడుకు కూడా నీట్ సన్నద్ధంకోసం కోటలోనే ఉన్నాడని ఆతడు మెడికల్ ఎంట్రన్స్‌కోసం చదువుతున్నట్లు చెప్పాడు. కేసులో నిష్పాక్షిక విచారణ చేయాలని ప్రజాపత్ డిమాండ్‌చేసారు.

## ఢిల్లీ జాట్‌లను కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాల్సిందే: కేజ్రీవాల్ డిమాండ్

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్దీ రాజకీయపార్టీలు పలు డిమాండ్లు పెడుతున్నాయి. పలు హామీలు కూడా కుమ్మరిస్తున్నాయి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ గురువారం తన ప్రచారంలో భాగంగా ఢిల్లీలో నివసిస్తున్న జాట్ కులస్తులకు రిజర్వేషన్ అమలుచేయాలని కేంద్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేసారు. ప్రధాని మోడీకి ఇదే విషయమై లేఖను రాస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ఒబిసి కులాల జాబితాలో ఢిల్లీ జాట్‌కులాన్ని కూడా చేర్చాలని ఆయన డిమాండ్ చేసారు. 2015లో బిజెపి జాట్ నేతలను ప్రధానినివాసానికి పిలిపించుకుని వారిని ఒబిసి జాబితాలో చేరుస్తామని కూడా హామీ ఇచ్చారని గుర్తుచేసారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇదే మాటను 2019నుంచి చెపుతూనే వస్తున్నారని ఇప్పటివరకూ ఎలాంటి హామీ నిలబెట్టుకోలేదని అన్నారు. రాజస్థాన్‌లోని జాట్ విద్యార్థులు రిజర్వేషన్లనుంచి లబ్ధిపొందుతున్నారని, ఢిల్లీలో ఉన్న జాట్ విద్యార్థులు మాత్రం లబ్ధిపొందలేకపోతున్నారన్నారు. వేలాదిగా ఢిల్లీలోని జాట్ పిల్లలు ఢిల్లీయూనివర్సిటీలో అడ్మిషన్ పొందలేకపోతున్నారని, ఇతర రాష్ట్రాల్లో ఒబిసి కేటగిరీ కింద లబ్ధిపొందుతున్నవిద్యార్థులు అదే ఢిల్లీలోని జాట్ విద్యార్థులకు మాత్రం కేంద్రం తిరస్కరిస్తోందని ఆరోపించారు.

## లెబనాన్ అంతర్జాతీయ విమానాశ్రయంపై బాంబింగ్‌కు ఇజ్రాయెల్ ప్రణాళిక!



**బీరుట్, జనవరి 9:** ఇరాన్‌కు చెందిన ఖుద్స్ ఫోర్స్ నుంచి హెజ్‌బొల్లాకు మిలియన్‌ల డాలర్లు అందకుండా చేసేందుకు ఇజ్రాయెల్ దళాలు ఏకంగా బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంపైనే బాంబింగ్ చేసేందుకు ప్రణాళిక రూపొందించారట. ఈ విషయాన్ని సౌదీ అరేబియా ప్రభుత్వరంగ ఛానల్ 'అల్ అరేబియా' కథనంలో పేర్కొంది. వాస్తవానికి గత గురువారం ఇరాన్ మిలియన్ల డాలర్ల సొమ్మును హెజ్‌బొల్లాకు అందజేసేందుకు ప్లాన్ చేసినట్లు సౌదీ ప్రతిక అల్ హదాత్ పేర్కొంది. టెహ్రాన్ నుంచి డబ్బు తీసుకెళ్లేందుకు 'మహాన్ ఎయిర్' విమానం వినియోగించాలని వ్యూహరచన చేసింది. ఈ విషయం లెబనాన్‌కు తెలిసింది. ఆ మర్నాడే కొందరు ఇరాన్ అధికారులు మహాన్ ఎయిర్ ఫ్లయిట్‌లో బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. వెంటనే విమానం మొత్తాన్ని భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. వారి లగేజీని తనిఖీ చేయడానికి లెబనాన్ భద్రతాధికారులు ప్రయత్నించగా.. ఇరాన్ అధికారులు ప్రతిఘటిం చారు. కానీ, లెబనాన్ సిబ్బంది మాత్రం తనిఖీలు చేసి కొన్ని అనుమానాస్పదమైనవి, సొమ్ములను స్వాధీనం చేసుకొన్నారు. దీనిపై ఆ విమానంలో వచ్చిన ఇరాన్ దౌత్య ప్రతినిధి మాట్లాడుతూ.. తమ బ్యాగుల్లో కొన్ని పత్రాలు, ఎంబసీ నిర్వహణ ఖర్చులకు చెల్లించేం దుకు సొమ్ములు ఉన్నాయని పేర్కొన్నారు. మరోవైపు లెబనాన్ మంత్రి బస్సమ్ మలావి మాత్రం ఆ రోజుసాయంత్రం వరకు ఎయిర్‌పోర్టు నుంచి వచ్చే ప్రతి ఒక్కరికి తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. నగదు లేకపోవడంతో ఎయిర్‌పోర్టుపై బాంబింగ్ ప్లాన్‌ను ఇజ్రాయెల్ పక్కనపెట్టినట్లు తెలుస్తోంది.

అక్టోబరు 2024 నుంచి లెబనాన్ సైన్యమే స్వయంగా బీరుట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తనిఖీలు చేస్తోంది. గతంలో ఈ ఎయిర్‌పోర్టును హెజ్‌బొల్లా అధీనంలో పెట్టుకుని ఆయుధాలు, నగదు స్మగ్లింగ్‌కు వాడుకొంటోందని చాలామంది రాజకీయ నాయకులు కొన్నేళ్లుగా అసంతృప్తితో ఉన్నారు.

**లెబనాన్‌లో అధ్యక్ష ఎన్నిక..**

లెబనాన్ పార్లమెంట్‌లో అధ్యక్ష ఎన్నిక ప్రయత్నాలు జోరందుకొన్నాయి. మాజీ అధ్యక్షుడు మైఖేల్ ఔన్ స్థానంలో కొత్త వ్యక్తిని ఎన్నుకోవడానికి గత రెండేళ్లలో 12 సార్లు యత్నించినప్పటికీ సాధ్యపడలేదు. ప్రస్తుతం అధ్యక్ష రేసులో ఆర్మీ కమాండర్ జోసఫ్ ఔన్ ముందంజలో ఉన్నారు. అమెరికా, సౌదీకి అత్యంత సన్నిహితుడిగా అతడికి పేరుంది. ఇజ్రాయెల్–హెజ్‌బొల్లా మధ్య జరుగుతున్న యుద్ధం నుంచి కోలుకొని దేశ పునర్నిర్మాణం చేయాలంటే అతడి ఎంపిక చాలా అవసరం ఉంది.

## ఇంటికి ఆహ్వానించి తాళం చెవి మరిచిన మహిళ..

### కాఫీషాప్‌లో రాహుల్‌కు ఎదురైన ఆసక్తికర ఘటన..

**న్యూఢిల్లీ, జనవరి 9:** కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ప్రజలతో మమేకమయ్యే ఏ సందర్భాన్ని వదులుకోరు. ఇటీవల ఆయన ఓ ప్రముఖ కాఫీ షాప్‌కు వెళ్లి యాజమాన్యంతో ముచ్చటించారు. వారి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కస్టమర్లను పలకరించారు. ఇందుకు సంబంధించి రాహుల్ చేసిన దృశ్యాల్లో ఓ సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ షాప్‌లో రాహుల్ స్వయంగా కోల్డ్ కాఫీ తయారుచేశారు. తర్వాత అక్కడున్న ఓ వృద్ధురాలు రాహుల్‌ను ఇంటికి ఆహ్వానించింది. ఆమె అదే భవనంలో నివాసం ఉంటున్నారు.

ఆమె ఆహ్వానంతో రాహుల్ ఇంటివద్దకు వెళ్లగా సదరు మహిళ ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నారు. రాహుల్‌నైతే పిలిచారు కానీ ఇంటి తాళం చెవిలేదన్న విషయాన్ని మరిచిపోయారు. తాళం చెవి కోసం హైరానా పడ్డారు. ఆమె పరిస్థితి అర్థం చేసుకుని రాహుల్ వారితో ఫొటోలు దిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు.





## మేము కూడా 'మెక్సిన్ అమెరికా' అనొచ్చు కదా!

### డొనాల్డ్ ట్రంప్‌కు మెక్సికో అధ్యక్షురాలి కౌంటర్

**మెక్సికో సిటీ, జనవరి 9:** అగ్రరాజ్య అధ్యక్ష బాధ్యతలను రెండోసారి చేపట్టేందుకు సిద్ధమవుతున్న డొనాల్డ్ ట్రంప్.. ప్రమాణస్వీరానికి ముందే పొరుగు దేశాలతో కయ్యానికి కాలు దువ్వుతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కెనడా, గ్రాన్‌లాండ్, పనామా కాలువలను విలీనం చేకుంటామన్న ట్రంప్.. గల్ఫ్ ఆఫ్ మెక్సికోను 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మారుస్తానని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ స్పందిస్తూ.. అమెరికాకు కాబోయే అధ్యక్షుడికి గట్టి కౌంటర్ ఇచ్చారు. యుఎస్‌ను తామెందుకు 'మెక్సికన్ అమెరికా' అని పిలవకూడదంటూ చురకలంటించారు.

బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) మీడియా సమావేశంలో మాట్లాడిన క్లాడియా.. 17వ శతాబ్దం నాటి ప్రపంచపటాన్ని చూపించారు. అప్పట్లో ఉత్తర అమెరికాను 'మెక్సికన్ అమెరికా' అని పేర్కొనే వారనే విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'గల్ఫ్ ఆఫ్ మెక్సికోను ఐక్యరాజ్య సమితి గుర్తించిందన్న విషయాన్ని మర్చిపోవద్దు (పరోక్షంగా ట్రంప్‌ను ఉద్దేశిస్తూ) మనమెందుకు యునైటెడ్ స్టేట్స్‌ను 'మెక్సికన్ అమెరికా' అని పిలవకూడదు. ఇది వినడానికి చాలా బాగుంది కదా..? ఆయన (ట్రంప్) పేరు గురించి మాట్లాడారు. మేమూ దాని గురించే చెబుతున్నాం' అని మెక్సికో అధ్యక్షురాలు వ్యాఖ్యానించారు. అమెరికాకు కొత్త అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు ఉండాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

జనవరి 20న ట్రంప్ నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. అయితే, గత కొద్ది రోజులగా ఆయన తనలోని విస్తరణ కాంక్షను కాంక్షను బయటపెడుతున్నారు.

ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లా డుతూ.. 'గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చాలని అనుకుంటున్నా. అదే సరైంది కూడా..! లక్షలాది మంది మా దేశంలోకి అక్రమంగా ప్రవేశించకుండా మెక్సికో అడ్డుకోవాలి. ఆ దేశాన్ని మాదకద్రవ్యాల ముఠాలు నడిపిస్తున్నాయి' అని దుయ్యబట్టారు. అంతకు ముందు కూడా ఈ అంశంపై ట్రంప్ మాట్లాడుతూ.. అక్రమవలసదారులు, డ్రగ్స్ రవాణాను అడ్డుకోకపోతే.. మెక్సికోపై టారిఫ్‌లు కఠినంగా విధిస్తామని హెచ్చరించారు.

## బీహార్‌లో సంక్రాంతి తర్వాత కేబినెట్ విస్తరణ

### ఆరుగురికి చోటు కల్పించేందుకు సిఎం నితీశ్ కసరత్తు

**పాట్నా, జనవరి 9:** సంక్రాంతి తర్వాతకేబినెట్ విస్తరణ ఉంటుందని బీహార్ సిఎం నితీశ్‌కుమార్ సంకేతాలు వదిలారు. దీనితో ఆశావహుల్లో మరింతగా ఉత్కంఠపెరిగింది. పార్టీలోను, కూటమిలోను పెరుగుతున్న అసంతృప్తిని అధిగమించేందుకు నితీశ్ కేబినెట్‌ను విస్తరించాలని చూస్తున్నారు. వచ్చే ఏడాది ఎటూ ఎన్నికలకు వెళ్లాల్సి ఉన్నందున ఈలోపే కేబినెట్‌ను విస్తరించే అవకాశం ఉందని ఆయన పార్టీనేతలు చెపుతున్నారు. కూటమిలో బిజెపికిసైతం స్థానాలు కల్పించాల్సిన అవసరం ఉంది. బిజెపి కోటానుంచిఉన్న నలుగురు ఎమ్మెల్యేలనుమంత్రులుగా కేబినెట్‌లోకి చేర్చుకోవచ్చు. ప్రస్తుతం 50 మంది మంత్రులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంలతో సహా కేబినెట్ 30కి పరిమితం అయింది. గత కేబినెట్ 2024 మార్చి 15న ఏర్పాటయింది. 21 మంది మంత్రులతో ఏర్పాటయింది. తొమ్మిది మంది జెడియు, 12 మంది బిజెపినుంచి ఎన్నికయ్యారు. కొత్త ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన 46 రోజుల తర్వాత మంత్రివర్గం ఏర్పాటయింది. 243 మందిసభ్యులున్న అసెంబ్లీలో మొత్తం 36 మందివరకూ మంత్రివర్గ సభ్యులు ఉండవచ్చని రాజ్యాంగం చెపుతోంది. అనేక మంత్రి బిజెపి మంత్రులు ఇప్పటికే అదనపుబాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్తకేబినెట్‌కూర్పుతో వీరందరికీ కొంత విరామం ఇవ్వడంతోపాటు కొత్తవారికి ఛాన్స్ ఇచ్చినట్లవుతుందని అంచనా. వచ్చే ఏడాది అక్టోబరు,నవంబరు మాసాల్లోనే అసెంబ్లీ ఎన్నికలకు వెళుతున్న సందర్భంలో కొత్తవారిని చేర్చుకోవడంద్వారా వారికి శాఖలను కేటాయించి అసంతృప్తిని బుజ్జగించవచ్చని నితీశ్‌కుమార్ యోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈనెల 30వ తేదీలోపు కేబినెట్ విస్తరణ చేపట్టాలని ప్రతిపాదిస్తామని బిజెపినేతలు చెపుతున్నారు. గరిష్టంగా ఆరుగురు కొత్తమంత్రులు కేబినెట్‌లోకి వస్తున్నారు. కొత్తముఖాలుకూడా ఉంటాయన్న అంచనాలున్నాయి. అలాగే మంత్రివర్గ శాఖలను కూడా ప్రక్షాళన చేస్తారని మరో బిజెపినేత చెపుతున్నారు. కొంతమందిమంత్రులను కేబినెట్ నుంచి తప్పించే అవకాశం కూడా లేకపోలేదని, మంత్రుల పనితీరు అధ్వాన్నంగా ఉన్నందున వారిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తారని బిజెపినేతలు పేర్కొంటున్నారు. మార్చిన మంత్రులను వారి సామాజికవర్గాలనేతలతోనే భర్తీచేస్తారని అంచనా. జనవరి 15లోపే కేబినెట్ విస్తరించేందుకు నితీష్ ఆలోచనచేస్తున్నట్లు జెడియు నేతలు స్పష్టంచేస్తున్నారు. 30వ తేదీలోపు కేబినెట్ విస్తరిస్తే ఫిబ్రవరిలో ఎటూ బడ్జెట్ సమావేశాలు ఉంటాయి. సారన్, తిర్హట్, పాట్నా డివిజన్లనుంచి ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ లాబీయింగ్‌ను ముమ్మరంచేసారు. కేబినెట్ బెర్తులు కావాలంటూ రాయబేరాలు పంపిస్తున్నట్లు పార్టీనేతల్లోనే గుసగుసలు పెరిగిపోయాయి.

## చెన్నై జాతీయ రహదారిపై ప్రమాదం

### 4గురు మృతి, 44 మందికి తీవ్రగాయాలు

**చెన్నై,జనవరి 9:** చెన్నై బెంగళూరు హైవేపై ప్రయాణీకులతో వెళుతున్న కర్ణాటక బస్సు ప్రైవేటు టిప్పర్ లారీని ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు చనిపోగా బస్సులో ఉన్న 44 మందికి తీవ్ర గాయాలయ్యాయి. రాణిపేట్ జిల్లాలోని సిప్‌కాట్ ఎమరాల్డ్ నగర్‌వద్ద ఉన్న జాతీయ రహదారిపై గురువారం తెల్లవారు ఝామున ప్రమాదం జరిగింది. మృతులు ఎన్‌సోమశేఖరన్(30), వి.మంజునాథ్(31), సి.శంకర(32), వి.కృష్ణప్ప(65)లు కోలార్ జిల్లాకు చెందినవారని వీరంతా బస్సులో మేలమరువత్తూరులో ఉన్న ఆదిపరాశక్తి దేవాలయంలో అమ్మదర్శనం అనంతరం తిరిగి వెళుతున్న సందర్భంగా ఈ ప్రమాదంలోచనిపోయారు. హైవేపై బస్సులు ఓవర్‌టేక్‌చేసుకుంటూ ఒకదానికి మించి ఒకటి వెళ్లాయని, ఈక్రమంలో అటుగా వస్తున్న ప్రైవేటు టిప్పర్ లారీని ఢీకొనడంతో నలుగురు మృతిచెందిన 44 మంది గాయాలపాలయ్యారన్నరు. క్షతగాత్రులను వలాజా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరందరినీ వెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, క్రిస్టియన్‌మెడికల్ కళాశాల ఆసుపత్రిలోకూడా కొందరికి చికిత్స జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# అబ్బురపరిచిన స్వామివారి తెప్పోత్సవం



## భద్రాద్రిలో వేలాదిగా పాల్గొన్న భక్తులు
## నేడు వైకుంఠ ఉత్తరద్వార దర్శనం
## ఆద్యంతం ఆధ్యాత్మికతతో నిండిన గౌతమీతీరం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ అధ్యయనోత్సవాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు దశావతారాలను రోజుకోక అవతారంలో రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అయితే గురువారం స్వామి వారిని దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి సన్నిధానం నుంచి ఊరేగింపుగా మేళతాళాలతో, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ బయలు దేరి గౌతమీ నది తీరానికి చేరుకుని గోదావరిలో దేవస్థాన అధికారులతో అత్యంత వైభవోపేతంగా అలంకరించిన హంసవాహనంపై జలవిహారం చేశారు. ఈ విధంగా మొదలైన జలవిహారం 5 పర్యాయాలు నదిలో విహరిస్తుండగా వేదపండితులు మంత్రోచ్చరణాలు, మరోవైపు దేవస్థానం సిబ్బంది కాల్చే బాణాసంచా వెలుతూరులతో గౌతమీ నది తీరం ఆధ్యాత్మికతతో పులకరించింది. ఇంతటి సీతారామచంద్రస్వామి వారి దంపతుల తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు కన్నులారా చూసి తన్మయత్వంతో పులకరించారు. దీంతో గోదావరి నది తీరం జనసంద్రంగా మారింది.

### ఆద్యంతం ఆధ్యాత్మికతతో నిండిన గౌతమీ తీరం

ఆద్యంతం ఆధ్యాత్మికతతో ఒక పక్క వేదపండితుల మంత్రోచ్చరణలతోను, మరోపక్క బాణాసంచా వెలుగులతోను గౌతమీ నదీ తీరాన్ని చూసి తరించిన భక్తులు ఆహా ... భూలోక స్వర్గం అంటే ఇదేనా ...! అని ఆశ్చర్యార్థకంలో మునిగిపోయే విధంగా రామా ... ఈ జన్మకు ఇది చాలు ... ఇంత అద్భుతమైన దర్శనభాగ్యం కల్పించావు ... మా జన్మ పునీతమైంది అని శ్రీరామనామజపంతో వేలాదిమంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఇటు శాంతి, భద్రతలకు కానీ, అటు ఆధ్యాత్మికతకు భంగం కలగకుండా అధికారులు కట్టుదిట్టంగా భద్రత చర్యలు చేపట్టారు. స్వామి వారి సేవలో తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు వైకుంఠ ఉత్తరద్వార దర్శనం

శుక్రవారం తెల్లవారుజామునే స్వామి వారు వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి నాడు స్వామి వారిని దర్శించుకోవడానికి ముక్కోటి దేవతల దివి నుంచి భూలోకానికి తరలి వస్తారని, శ్రీవైకుంఠ ఏకాదశి పరమ పవిత్రమైన రోజు ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తులకు అపారమైన నమ్మకం. భక్తులందరూ దర్శించుకునేలా 6 సెకార్టులుగా విభజించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను సైతం చేపట్టారు.

# కోర్టుల్లో ఊరట రావడం లేదంటే కెటిఆర్ తప్పు చేసినట్లు తేలినట్టే!

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** కెటిఆర్‌కు ఏ కోర్టులో ఊరట రావటం లేదంటే, తప్పు చేసినట్లు తేలిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నా రు. సిఎల్‌పి ఆఫీసులో గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా కేటీఆర్ విచారణకు పూర్తిగా సహకరించాలని హితవు చెప్పారు. ఆర్బీఐ నిబంధనలు తుంగలో తొక్కి రూ. 55 కోట్లు ఎలా దారిమళ్లించారని ఆయన విమర్శించారు. గ్రీన్‌కో కంపెనీ ద్వారా ఎలక్టోరల్ బాండ్ల పొందారంటేనే అందులో క్విడ్‌ప్రోకో ఉందని స్పష్టం అవుతుందన్నారు. గతంలో మీ హయాంలో రేవంత్‌రెడ్డిని మీరు ఎంతగా వేధింపులకు గురిచేసినా చట్ట పరంగా ఎదుర్కొన్నారు తప్ప మీలా వ్యవహరించలేదని గుర్తు చేశారు. సిరి సిల్లలో కెటిఆర్ అండతో భూఅక్రమాలు చేశారని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డిను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. చేసిన తప్పులకు మూల్యం చెల్లించక తప్పదని ఆయన కెటిఆర్‌కు హితవు చెప్పారు.




# ఎల్ఐసి దక్షిణమధ్య జోన్‌లో 6,284 మంది 'బీమా సఖి'ల నియామకం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ఎల్ఐసి దక్షిణమధ్య జోన్‌లో 6,284 మందిని బీమా సఖిలుగా నియామకం చేశామని అందులో మూడువేల మంది వరకు ఎల్ఐసి ఇన్సూరెన్స్ విక్రయాలు చేసి కమీషన్ సంపాదించడం మొదలు పెట్టారని హైదరబాద్ ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా బీమా సఖి యోజన కార్యక్రమాన్ని హరియాణలోని పానిపట్టులో ప్రధానమంత్రి నరేంద్రమోడీ డిసెంబరు9 లాంఛనంగా ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. దేశంలో ఆనాటి నుంచి యుక్త వయస్సు బాలికల నుంచి మొదలుకొని70 ఏళ్ళ మహిళ వరకు బీమా సఖి యోజనతో ఆర్థిక స్వావలంభన కోసం కష్టపడేవారు పనిచేయడానికి వీలుగా ఉందని ఆయన వివరించారు. దేశంలో 52,511 మంది బీమా సఖి యోజన కోసం దరఖాస్తుచేయగా అందులో 27,695 మందికి నియామకపత్రాలు అందించామని తెలిపారు. సౌత్ సెంట్రల్ జోన్‌లో 12 201 మంది దరఖాస్తుచేసుకోగా 6284మందికి నియామకపత్రాలు అందించామని తెలిపారు. బీమాసఖికి నెలకు ఏడు వేల ఉపకారవేతనం చొప్పున మూడు సంవత్సరాలు ఇస్తామని తెలిపారు. బీమాసఖి కనీసం పదవతరగతి విద్యార్హత ఉండాలని సూచించారు. ఎల్ఐసి ఇండియా వికసిత్ భారత్‌లో భాగస్వామ్యం అవుతున్నందుకు గర్వంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అధికారులు ఆర్ సతీష్‌బాబు, ఉతూప్ జోసెఫ్, సరస్వతి గోపుకుమార్, జిబివి రామయ్య, ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంగా దొరికిపోయిన కెటిఆర్.. రేవంత్‌రెడ్డిపై అవాకులు, చెవాకులు

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** కేటిఆర్ అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి దొంగలుగా దొరికిపోయి ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పైన అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి విమర్శించారు. కేటిఆర్ మతిస్థిమితం కోల్పోయి పిచ్చి వాడిలాగా మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గురువారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ నిబంధనలను ఉల్లంఘించి ప్రజా ధనాన్ని 55 కోట్ల రూపాయలు విదేశీ కంపెనీలకు ఇచ్చి ఇప్పుడు నిజాయితీ పరునిలాగా మాట్లాడ్డం విడ్డురంగా ఉంది అని అన్నారు. అసలు ఇది కేసు కాదు. లొట్టపీసు కేసు అని, దమ్ముంటే అరెస్ట్ చెయ్యమని, నా వెంట్రుక కూడా పీకలేరు అని అనేక మాటలను మాట్లాడిన కేటిఆర్ ఇప్పుడు నేను నన్ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టులో, సుప్రీంకోర్టులో కేసులు ఎందుకు వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చట్టంపైన పూర్తి నమ్మకం ఉందని చెప్తున్న కేటీఆర్ తప్పు లేకపోతే ఎందుకు భయపడుతున్నారు అనిఆయన నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకు పోతుందని ముందే చెప్పారని గుర్తుచేశారు. కేటిఆర్ తాను తప్పు చేశాననే విషయాన్ని దాట వేసేందుకు రేవంత్‌రెడ్డిపైన అడ్డగోలుగా మాట్లాడుతున్నారు అన్నారు. కేటిఆర్ మాటలను ప్రజలు ఎవరు విశ్వసించరు, ఆయన తప్పు చేయకపోతే కోర్ట్‌లో తన నిజాయితీని నిరూపించుకోవాలి అని సూచించారు.

# సంస్థాగత ఎన్నికలపై బిజెపి దృష్టి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయాలన్న లక్ష్యంగా సంస్థాగత ఎన్నికలపై అధిష్టానం దృష్టిసారించింది. పార్టీని బలోపేతం చేసేందుకు మండల అధ్యక్షులను ప్రకటించింది. అభిప్రాయ సేకరణ తరువాత పార్టీ అధిష్టానం అనుమతి తీసుకుని మండల అధ్యక్షుల జాబితాను విడుదల చేయనుంది. అదేవిధంగా జిల్లా కౌన్సిల్‌ను ప్రటకించింది. శుక్రవారం జిల్లా అధ్యక్షులతో బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునిల్ బన్సాల్ సమీక్ష నిర్వహించనున్నారు. జిల్లా రిటర్నింగ్ అధికారులు, పరిశీలకులతో భేటీ కానున్నారు. జిల్లా అధ్యక్షులు పోటీలో ఉన్నా, పదవి అడుగుతున్న ఐదుగురి పేర్లతో కూడిన జాబితా ఇవ్వాలని నేతలకు సూచించారు. రాష్ట్రంలో 80శాతం జిల్లాలకు జిల్లా అధ్యక్ష ఎన్నికలకు అర్హత ఉండడంతో పోటీ ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో చాలా మంది లాబీయింగ్ మొదలు పెట్టారు. ఆశావాహులు పార్టీ కీలకనేతల ఇళ్లచుట్టూ తిరుగు తున్నారు. సంక్రాంతి తరువాత జిల్లా అధ్యక్షులపేర్లు వెలువడే అవకాశం ఉంది.

# 14వ తేది ప్రజావాణి 17కు వాయిదా

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రజల సమస్యలను స్వీకరించేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం బేగంపేటలోని మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో రాష్ట్రస్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ దర ఖాస్తులు స్వీకరిస్తుంది. అయితే ఈ నెల 14న నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మకర సంక్రాంతి సందర్భంగా శుక్రవారం 17కు వాయిదా వేస్తు న్నట్లు ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి ఒక ప్రకటనలో తెలియజేసారు. దర ఖాస్తుదారులు ఈ మార్పును గమనించి 17వ తేదీ శుక్రవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ ప్రకటనను రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేసారు.



దేవాదాయ భూముల్లో షెడ్ల తొలగించిన అధికారులు

# 4.26 ఎకరాల దేవాదాయ భూమి స్వాధీనం

## కబ్జాలో వెలిసిన షెడ్లు తొలగింపు
## ఆలయ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు
## జిల్లా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్

**హైదరాబాద్ (అత్తాపూర్) జనవరి 9, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ పరిధిలోని అనంత పద్మనాభస్వామి దేవాలయ భూముల్లో కొందరు ఆక్రమార్కులుఆక్రమణలకు తెగబడుతున్నారు. ఈ క్రమంలో స్థానికుల ఫిర్యా దుతో విచారణ చేపట్టిన జిల్లా దేవాదాయ శాఖ అధికారులు అనంత పద్మనాభ స్వామి భూములను గుర్తించారు. హైకోర్టు ఆదేశాల మేరకు అత్తాపూర్ పరిధిలోని సర్వే నెంబరు 435, 446లలో గల 4.26 ఎకరాల భూమిలో అక్రమార్కులు షెడ్లు, హోటళ్లు, కారు షోరూమ్‌లు, క్రికెట్ గ్రౌండ్ వంటివి వేసుకొని వ్యాపారాల కొనసాగిస్తున్నారు. గురువారం జిల్లా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య షెడ్లను తొలగించి స్వాధీనం చేసుకొని దేవాదాయ భూమిగా బోర్డు ఏర్పాటు చేశారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ.. కబ్జా గురైన అనంత పద్మనాభస్వామి దేవాలయానికి సంబంధించిన 4.26 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అక్రమార్కులు నకిలీపత్రాలు సృష్టించి కోర్టులో నాట్ ఇంటర్ ఫెయిర్ అర్డర్లు తెచ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దేవాదాయ భూములో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుర్గామాత ఆలయ సేవా సమితి, వనరాసేనల ఆధ్వర్యంలో దేవా దాయశాఖ అధికారులకు ఆలయ భూముల ఆక్రమణపై ఫిర్యాదు చేశామని రాష్ట్ర బిజెపి మహిళ నేత ఉమామహేశ్వరి రెడ్డి పేర్కొన్నారు. కొంత భూమిని దేవా దాయ శాఖ కాపాడడం సంతోషంగా ఉందన్నారు.

# ఎఐఎస్ మహిళా అధికారులతో ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకంగా ఆల్ ఇండియా సర్వీసుల(ఎఐఎస్)మహిళా అధికారులు స్వయంగా తనిఖీచేసి, హాస్టళ్లలో రాత్రి బసచేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో 540 బాలికల సంక్షేమ హాస్టళ్ల ఉన్నాయని, ఈ హాస్టళ్లలో విద్యాప్రమాణాలు పెంచడంతో పాటు ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారం బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ హాస్టళ్లలో ఏఐఎస్ మహిళా అధికారుల తనిఖీలపై గురువారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 540 ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విభాగాల బాలికల హాస్టళ్లున్నాయని, ఈ హాస్టళ్లను తొలిదశలో 29 మంది మహిళా ఐఏఎస్ అధికారులు సందర్శించి ప్రస్తుత పరిస్థితులను స్వయంగా పరిశీలించి, హాస్టళ్లలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు, వీటిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తగుప్రతిపాదనలను అందచేస్తారని వివరించారు. ఈ తనిఖీలు గురించి ఇప్పటికే సవివరమైన మార్గదర్శకాలను రూపొందించామని తెలిపారు. కామన్ డైట్ నిర్వహణ, విద్యా ప్రమాణాలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై ఈ మహిళా అధికారులు పరిశీలిస్తారని వెల్లడించారు. ఈనెల 25వ తేదీలోపు తొలిదశ తనిఖీలు పూర్తి చేస్తారని సిఎస్ తెలిపారు. తొలిదశ తనిఖీలు ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌పై సవివరమైన సమీక్ష చేపడతామని అన్నారు. తదుపరి అన్ని స్థాయిల ఏఐఎస్ అధికారులతో సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిఎస్ శాంతి కుమారి వెల్లడించారు. ఎస్.సి. డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

### కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డి జయంతికి ఏర్పాటు చేయండి

మాజీ కేంద్రమంత్రి, దివంగత ఎస్. జైపాల్ రెడ్డి 83వ జయంతిని ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 16వ తేదీన జైపాల్‌రెడ్డి జయంతిని స్టేట్ ఫంక్షన్‌గా జరపనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెక్లెస్‌రోడ్‌లో జైపాల్‌రెడ్డి మెమోరియల్ స్ఫూర్తిస్థల్‌లో సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండిఏ కమీషనర్‌ను ఆదేశించారు.

# వర్గీకరణ చేస్తే విజయోత్సవం

## లేదా సర్కారుకు చావు డప్పే: మందకృష్ణ మాదిగ




గురువారం ఒయులో విద్యార్థి సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 9, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దత్తుగా ఒయులో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎంఎస్ఎఫ్ నిర్వహించారు. తెలంగాణలో మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం కోసం గురువారం సాయంత్రం ఓ.యూ దూర విద్యాకేంద్రం కన్ఫరెన్స్ హాల్ లో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా.దరువు ఎల్లన్న, డా.నలిగంటి శరత్ చామర్ సమన్వయం చేసి సభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని, వర్గీకరణ చేస్తే విజయోత్సవం లేకుంటే సర్కారుకు చావు డప్పే అని, దండోరా దండ యాత్రతో చూపిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని రెండుసార్లు సాధిస్తే వర్గీకరణ ఉద్యమంతో వర్గీకరణను మూడుసార్లు సాధించామని అయిన ఇప్పటికీ స్వార్థపర కొంతమంది మాలలు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఆనాడు తెలంగాణకు అడ్డుపడింది లగడపాటి రాజగోపాల్ రెడ్డి అయితే వర్గీకరణకు అడ్డుపడేది వివేక్ వెంకటస్వామి అని లగడపాటి కంటే వెయ్యి రెట్లు వివేక్ శక్తివంతుడని కానీ న్యాయమైన వర్గీకరణ ముందు వివేకు ఓడిపోవలసిందే అన్నారు. అంతిమ పోరాటంగా ఒక సాంస్కృతిక ఉద్యమాన్ని ముందు పెట్టి మాదిగల అస్తిత్వమైన డప్పు తోనే యుద్ధం చేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ అన్యాయం జరిగినా స్పందించే విద్యార్థి సంఘాల నాయకులు న్యాయబద్ధమైన వర్గీకరణ పోరాటంలో మొదటి నుండి అండగా ఉన్నారన్నారు. ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# టి-72 కంటైనరైజ్డ్ క్రూ గన్నరీ సిమ్యులేటర్ సిస్టమ్

## ఇండియన్ పేటెంట్ మంజూరును ప్రకటించిన జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** తమ టి-72 కంటైనరైజ్డ్ క్రూ గన్నరీ సిమ్యులేటర్ సిస్టమ్ ఇండియన్ పేటెంట్ మంజూరైనట్టు జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రకటించింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలో జెన్ టెక్నాలజీస్‌కు 11వ పేటెంట్. ఈ కొత్త పేటెంట్‌తో జెన్ టెక్నాలజీస్ తమ అత్యాధునిక సైనిక శిక్షణ సాంకేతికతలలో నాయకత్వాన్ని మరింత సుస్థిరం చేస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. టి-72 కంటైనరైజ్డ్ క్రూ గన్నరీ సిమ్యులేటర్ సిస్టమ్ (టి-72 సిజిఎస్)ఖి అనేది టి-72 యుద్ధ ట్యాంక్ కమాండర్లు, గన్నర్ల గన్నరీ నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడిన ఒక అధునాతన శిక్షణా వేదిక. ఈ వ్యవస్థ రియల్ టైం, ప్రభావవంతమైన శిక్షణను నిర్ధారించడానికి యుద్ధభూమి పరిస్థితులు, కార్యాచరణ పనులను ప్రతిబింబిస్తూ, లీనమయ్యే ఇంటరాక్టివ్ అనుభవాన్ని అందిస్తుంది. లక్ష్య సముపార్జన, మందుగుండు సామగ్రి ఎంపిక మరియు కాల్పులు వంటి క్లిష్టమైన కార్యకలాపాలను అనుకరించడం ద్వారా, టి-72 సిజిఎస్ రియల్ వరల్డ్ పోరాట దృశ్యాలకు సిబ్బందిని సిద్ధం చేస్తుంది.

# బిసి గురుకులాలకు అదనంగా రూ.256 కోట్లు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకులాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 256 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గురుకులాలకు ప్రభుత్వం 251 కోట్ల రూపాయలను ప్రతిపాదించగా, ఆ మేరకు నిధులను విడుదల చేసింది. తాజాగా గురుకుల ఉద్యోగుల వేతనాలు, ఇతర ఖర్చుల నిర్వహణకు అదనంగా 256 కోట్ల రూపాయలను విడుదల చేసింది. మరోవైపు సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు 13.50 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ మరో ఉత్తర్వులు జారీ చేసింది.

# గిరిజన గురుకులాల్లోని ఔట్‌సోర్సింగ్ నియామక అక్రమాలపై విచారణ జరిపించాలి

## ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘాల డిమాండ్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి పేషీ ద్వారా 40 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను సృష్టించి అక్రమంగా నియమించారని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), తెలంగాణ గిరిజన సంఘాలు విమర్శించాయి. ఆయా ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో పెద్దఎత్తున అక్రమాలకు జరిగాయని.. కోట్లాది రూపాయల డబ్బులు చేతులు మారాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీరాంనాయక్ విమర్శించారు. ఈ అక్రమాలపై సమగ్రమైన విచారణకు ఆదేశించాలని సంఘాల నాయకులు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గుట్టుచప్పుడు కాకుండా 40 ఔట్‌సోర్సింగ్ ఉద్యో గాలను మంజూరుచేస్తూ గత నవంబరు 14న గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి పేరుతో నియమాకాలను చేశారని మండిపడ్డారు. ఒక్కో పోస్టుకు రూ. 2 లక్షల నుండి రూ. 5లక్షల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నా యన్నారు. ఈ నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన గురుకులాల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణకు ఆదేశించి, దోషులు కఠినంగా శిక్షించాలని .. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పూనుకోవల్సి వస్తుందని ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం నాయకులు హెచ్చరించారు.

# రెచ్చగొట్టి వాస్తవాలను కప్పిపుచ్చుకోవడం తగదు

## విచారణకు సిద్ధం అన్న కెటిఆర్.. అడ్డుకొనే యత్నం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** నిబంధనలు ఉల్లంఘిస్తూ, అధికారమత్తు అంధకారంతో ప్రభుత్వ ధనం కేటీఆర్ దుర్వినియోగం చేశారని, ఇప్పుడు రెచ్చగొట్టి వాస్తవాలను కప్పిపుచ్చుకోవాలని జిత్తులు వేయడ తగదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం సిఎల్పీ మీడియా పాయింట్‌వద్ద ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముందస్తుగా గవర్నర్ అనుమతితో కేసు విచారణ చేపట్టిందని ఆయన గుర్తుచేశారు. ఫార్ములా ఈ రేస్‌లో నిధుల దుర్వినియోగం కొట్టొచ్చినట్లు కనిపి స్తుంది అని ఆయన వివరించారు. డబ్బులు ఎక్కడికి వేళ్ళయో తెలియాలని ఏసీబీతో విచారణ ప్రభుత్వం జరిపిస్తుననదని ఆయన అన్నారు. ఏ విచారణ కు అయిన సిద్ధం అన్న కేటీఆర్ ఇప్పుడు విచారణ అడ్డుకోవాలని ఎందుకు చూస్తున్నారు అని ప్రశ్నించారు. ఫార్ములా ఇ రేసులో కేటీఆర్ స్వప్రయోజనం ఏంటో తెలుసుకునేందుకే విచారణ అని ఆయన చెప్పారు. పదేళ్లు మంత్రిగా చేసిన వ్యక్తి లొట్ట పీచు కేసు, లొట్ట పీచు సీఎం అని మాట్లాడవచ్చా అని ఆయన అన్నారు. చదువుకున్న వ్యక్తి మాట్లాడే మాటలేనా..!కేసిఆర్ నేర్పిన సంస్కారం.. సంస్కృతి ఇదేనా? సీఎం హోదా ను ఆ పదవిని గౌరవించు అని ఆయన అన్నారు. ఎందుకు 8 కోట్లు హెచ్ఎండిఏ పెనాల్టీ కట్టింది? దుర్వినియోగం కాకపోతే పెనాల్టీ ఎందుకు కట్టినట్లు అని ఆయన ప్రశ్నించారు. జనంను రెచ్చగొట్టి వాస్తవానలు కప్పి పుచ్చడం సాధ్యం కాదు అసందర్భ ప్రేలాపనలు మానుకో కెటిఆర్ అని ఆయన సలహా ఇచ్చారు.

# హైకోర్టు, సుప్రీంకోర్టులో ఊరట లభించకపోవడంతో మతిస్థిమితం కోల్పోయిన కెటిఆర్

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** హైకోర్టు సుప్రీంకోర్టులో ఊరట లభించకపోవడంతో కెటిఆర్ మతిస్థిమితం కోల్పోయాడని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల తారక రామారావు అలియాస్ కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ లాగా గుర్తింపు పొందారని అన్నారు. కేటీఆర్‌కు హైదరాబాద్‌పై ఒక స్పష్టత లేదని అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో బావ, బామ్మర్ది ఎన్నో స్కామ్‌లకు పాల్పడ్డారని ఆయన దుయ్యబట్టారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో అడ్డమైన జీవోలు ఇచ్చి ప్రభుత్వ భూములను ప్రైవేటు రంగానికి, బిల్డర్లకు ఇచ్చి డబ్బులు దోచుకు తిన్నారని ఆరోపించారు.

కేటీఆర్ చేసిన అక్రమాలకు ఇప్పుడు కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ అక్రమ ఇసుక రవాణా చేసింది మీ తమ్ముడు, మీ బాబా య్ కాదా అని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌లో చెల్లె కవిత ఇరుక్కుని ఊచలు లెక్కపెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్‌లో అదానీతో కెసిఆర్ చేసుకున్న అక్రమ ఎలక్ట్రిసిటీ ఒప్పందాల సంగతేంటి అని నిలదీశారు. ఫోన్ టాపింగ్ విషయంలో ఆర్థిక, రాజకీయ అంశాలను చేర్చి దోపిడీకి తెరలేపింది కేటీఆరే అని నిందించారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం వల్ల తెలంగాణ దోపిడీకి గురైందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతికహక్కు కేటీఆర్‌కు లేదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

# స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి చట్టం చేయాలి

## లేదంటే ఆమరణదీక్ష చేస్తా : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 9, ప్రభాతవార్త:** బిసి కులగణన పూర్తి అయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టి రిజర్వేషన్‌లను పెంచాలని రాజ్యసభసభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను ఆమరణ నిరా హారదీక్ష చేపడతానని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్‌ల శాతాన్ని 20 నుంచి 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు ఉందని, న్యాయపరమైన అవరోధాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, బిసిలకు రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచుతూ అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 10 జనవరి 2025






మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో
18న క్యాంపస్ డ్రైవ్
పోస్టర్ ఆవిష్కరించిన సెంట్రల్ మేనేజర్

⏭ వివరాలు 8లో..



టీడీపీ నాయకుడు బొడ్డేటి నాయుడు
కుటుంబానికి చింతకాయల విజయ్
# ప్రగాఢ సానుభూతి



⏭ వివరాలు 8లో..

# విశాఖలో.. విషాద ఛాయలు

- తిరుమలలోని వైకుంఠ ద్వారా దర్శన టోకెన్ల కేంద్రం వద్ద జరిగిన తొక్కేసలాటలో భక్తులు మృతి
- తిరుపతి తొక్కిసలాటలో ఉమ్మడి జిల్లాలో నలుగురు మృతి
- నగరంలో ముగ్గురు, అనకాపల్లి కి చెందిన మరోకరు మృతి
- కన్నీటి పర్యంతమవుతున్న కుటుంబ సభ్యులు
- తిరుపతి చరిత్ర లో మొట్ట మొదటిసారిగా ఘటన







విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

తిరుమలలోని వైకుంఠ ద్వారా దర్శన టోకెన్ల కేంద్రం వద్ద జరిగిన తొక్కేసలాటలో ఐదుగురు భక్తులు మృతి చెందారు. మరో 48 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే తిరుపతి తొక్కిసలాటలో బుధవారం అర్ధరాత్రి విషాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో విశాఖకు చెందిన ముగ్గురు, అనకాపల్లి కి జిల్లాకు చెందిన మరొకరు మృతి చెందారు.దైవ దర్శనానికి వెళ్ళిన వారికి అదే చివరి మజిలీగా మారింది. వారి మృతితో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వైకుంఠ ఏకాదశి పవిత్ర దినం పురస్కరించుకుని భక్తుల స్వామి దర్శనం కి వెళ్లిన వీరు మృత్యువాత పడటంతో వారి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. క్యూలైన్ల జరిగిన తొక్కిసిలాట లో మొత్తం ఆరుగురు మృతి చెందారు. మృతదేహాలు తిరుపతి రియా ఆస్పత్రి మార్చురీ కి తరలించారు.పోస్టుమార్టం అనంతరం విశాఖకు మృతదేహాలు రానున్నాయి..ఈ ఘటనలో మరో 41 మందికి గాయాలయ్యాయి. ప్రస్తుతం ఈ సంఘటన పై విచారణ జరుగుతోంది.ప్రాథమిక చికిత్స అనంతరం కొందరిని వైద్యులు డిశ్చార్జి చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారికి చికిత్స జరుగుతోంది.

మృతి చెందిన వారి వివరాలు.....

నగరం తాటి చెట్ల పాలెం, శివాలయం వీధికి చెందిన ఎస్. లావణ్య (38),కంచరపాలెం, ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన కందిపల్లి శాంతి (33),మద్దిలపాలెం, రామాలయం వీధికి చెందిన జి.రజినీ (47) ,నర్సీపట్నం, బొడ్డు పల్లి,కాపు వీధికి చెందిన బొడ్డేటి నాయుడు బాబు (55)లు ఉన్నారు.

# 'కూటమి'లో జోష్ నింపిన మోడీ పర్యటన

సభ గ్రాండ్ సక్సెస్‌తో కూటమికి పెరిగిన బలం



విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

వెనుకబడిన ప్రాంతంగా ముద్రపడిన ఉత్తరాంధ్ర చరిత్రలో ఇంతటి చారిత్రక ఘట్టాన్ని మునుపెన్నడు చూడలేదు. గత ప్రభుత్వాలు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనంపై జాలి చూపటమే తప్ప, ప్రజా ప్రయోజనాల కోసం క్షేత్రస్థాయిలో చేసింది చాలా తక్కువ అని చెప్పుకోవాలి. ఉత్తర వెనుకబాటు తనాన్ని సమూలంగా తొలగించేందుకు కూటమి నేతలు ఆరు నెలలుగా చేస్తున్న కృషికి ప్రధాని మోదీ తుదిమెరుగులు దిద్ది, భారీ ప్రయోజనాన్ని చేకూర్చే విధంగా 2.08 లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ఈ ప్రాంతానికి కేటాయించారు. ఇంతటి భారీ ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి రావడం దాదాపు ఇదే మొదటిసారి అని చెప్పుకోవచ్చు. ఉత్తరాంధ్రకు పోర్టులు, ఎయిర్పోర్టులు తీసుకొచ్చే విషయంలో వైసిపి ప్రభుత్వం చూపిన చొరవను కూడా కాదనలేం. ఏ ఏ ప్రాజెక్టులకు ఏఏ ప్రభుత్వాలు శంకుస్థాపన చేశాయన్న దానిపై ఒకపక్క చర్చ జరుగుతున్నప్పటికీ, ఆయా ప్రాజెక్టను వాస్తవ రూపంలోకి తీసుకువచ్చి, ప్రజలకు అంకితం చేసిన ఘనత ఎవరిది అన్నదే ఇప్పుడు మాట్లాడుకోవాల్సిన అంశం. నిరంతరం జీవన పోరాటంతో సతమతం అవుతూ చేసేందుకు పనిలేక, అర్ధాకలితో అలమటించలేక, కడుపు చేతపట్టుకుని వేలాదిమంది ఉత్తరాంధ్ర వాసులు అనేక ప్రాంతాలకు వలస వెళ్లిన దాఖలాలు అనేక ఉన్నాయి. ఉత్తరాంధ్ర ప్రజల జీవన స్థితిగతులను, ఈ ప్రాంత గతిని మార్చేందుకు కూటమి ప్రభుత్వం చొరవ, కార్యదక్షత ఇప్పుడు అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూపిన చొరవకు ప్రధాని మోదీ ఫిదా అయిపోయారు. అందుకు బహుమతిగా 2 లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ఏపీకి అందించారన్నది అక్షరసత్యం. ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడమే కాకుండా, అవి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి రావాలన్నది ప్రధాని మోదీ ప్రసంగ ఆంతర్యం. ప్రధాని హోదాలో మోడీ అనేక సందర్భాలలో విశాఖకు వచ్చారు. ఆనాటి సభల్లో ఆయనలో కనిపించని జోష్ బుధవారం నాటి సభలో ప్రస్ఫుటంగా కనిపించింది. ఈ ఉత్తరాంధ్ర పై ఆయనకున్న మమకారాన్ని, ఈ ప్రాంత ప్రజల్లో ఉన్న కార్యదీక్షను మోడీ తన ప్రసంగ%శీ%ల్లో పరోక్షంగా మెచ్చుకున్నారు. దేశాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ దిక్సూచిగా ఉంటుందని మోడీ చెప్పడాన్ని విశ్లేషిస్తే భవిష్యత్తులో మన రాష్ట్ర అభివృద్ధికి మరింత శ్రద్ధ తీసుకుంటారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. మోడీ ప్రసంగంతో కూటమి ప్రభుత్వం రాజకీయంగా మరింత బలోపేతమైంది అని చెప్పవచ్చు. కాగా విశాఖ రైల్వే జోన్ కార్యాలయం మంజూరై చాలా కాలం అయింది. అయితే ఆ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించాల్సిందిగా ఎన్డీఏ నాయకులు అప్పటి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినా, ఏ కారణం చేతనో గత ప్రభుత్వం ఆ అంశాన్ని పక్కన పెట్టింది. కూటమి ప్రభుత్వ అధికారులకు రాగానే ఉత్తరాంధ్ర ప్రజలకు సెంటిమెంట్ అయిన రైల్వే జోన్ కార్యాలయానికి భూమిని కేటాయించి, ప్రధాని చేతుల మీదుగా దానికి శంకుస్థాపన చేయించడంతో ప్రజల దగ్గర కూటమి మార్కులు కొట్టేసింది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

## అల్లిపురం వెంకటేశ్వర స్వామికి వైకుంఠ ఏకాదశి శోభ...



విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

అల్లిపురం శ్రీ వెంకటేశ్వర మెట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు, ఉత్తర ద్వార దర్శనం ఘనంగా జరుగుతుందని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి.రమాబాయి తెలిపారు.శుక్రవారం తెల్లవారుఝామున ఒంటిగంట నుండి ఆరాధన, నివేదన, తిరుప్పావై సేవా కాలం, ధనుర్మాస అర్చనలు, నీరాజన మంత్రపుష్పం పల్లకి సేవ, ఉదయం 3 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, శ్రీ స్వామివారి మండపంలో ప్రథమ అర్చన, సహస్రనామార్చన ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు మళ్లీ సహస్రనామార్చన జరుగుతుందని పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి వేడుకలు ఉత్తర ద్వారదర్శనం సంబరాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.శనివారం కూడారై ఉత్సవం, 12న గోదాదేవి,శ్రీ స్వామి వారిని కళ్యాణ దంపతులుగా అలంకరణ,13న భోగి పండుగ సందర్భంగా గోదాదేవి కళ్యాణం, 14న మకర సంక్రాంతి వేడుకలు, 15న కనుమ పండగ సందర్భంగా తిరువీధి మహోత్సవం,16న ముక్కనుమ సందర్భంగా పరస మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లోభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రామబాయి విజ్ఞప్తి చేశారు.

# గేమ్ ఛేంజర్‌గా 'విశాఖ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు'

ఎన్‌టిపిసి గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా విశాఖ - విశాఖ ఐటి సెజ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఓ.నరేష్ కుమార్ వెల్లడి



విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా కార్బన్ ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. దీనివలన వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. వాతావరణంలో అనూహ్య మార్పులు సంభవిస్తున్నాయి. ఇది భవిష్యత్తులో మరింత ప్రతికూల పరిస్థితులను చూపిస్తాయని ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఈ పరిస్థితి నుంచి బయటపడటానికి గేమ్ చేజర్ గా గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ అందుబాటులోకి వచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ విప్లవం ఇప్పుడు భారతదేశంలో వేగంగా ముందుకు కదులుతోంది. అందరి నోట్లో నానుతున్న గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ గురించి పూర్తి స్థాయిలో వివరాల అందించేందుకు విశాఖ ఐటీసీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఓ నరేష్ కుమార్ ముందుకు వచ్చారు. పర్యావరణహితం కోరుతూ ఎన్టిపిసి దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ ప్లాంట్ ను విశాఖ సమీపంలోని పూడిమడక వద్ద 1200 ఎకరాలలో 1. 8 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడితో ఏర్పాటు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంట్ ద్వారా రోజుకు 15 వేల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ 7500 టన్నుల మిథనాల్, యూరియా వంటి వాటిని ఉత్పత్తి చేయచ్చని నరేష్ కుమార్ వివరించారు. ఈ ఉత్పత్తులు స్థానిక అవసరాలకే కాకుండా ప్రపంచ దేశాలన్నింటికీ కూడా సరఫరా చేయగలిగే సామర్థ్యం ఈ ప్లాంట్ కు ఉందని నరేష్ కుమార్ తెలియజేశారు. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు విశాఖ రూపురేఖలను మార్చడమే కాదు..దేశానికే గేమ్ ఛేంజర్‌లా మారనుంది! అని ఆయన అన్నారు. ఇక్కడ ఉత్పత్తి ప్రారంభమైతే భవిష్యత్‌లో పెట్రోల్, డీజిల్ వినియోగ%శీ% చాలా వరకు తగ్గిపోతుంది. దేశం మొత్తానికి గ్రీన్ ఎనర్జీ ఇచ్చే ఏకైక భారీ ప్రాజెక్ట్ వైజాగ్‌లో జనవరి 8న శంకుస్థాపన జరిగింది. లక్షా 81వేల కోట్ల రూపాయల ఎన్ టి పి సి, గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ , ఆంధ్ర ప్రదేశ్ న్యూ రెన్యువబుల్ కార్పొరేషన్ జాయింట్ వెంచర్గా ఏర్పాటు ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతున్నాయి అని నరేష్ కుమార్ వివరించారు . ఎన్ టి పి సి కి పరవాడ దగ్గర సింహాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఉంది. దీనికి కాస్త దూరంలో పూడిమడక వద్ద కొత్త ప్రాజెక్టు రాబోతోంది. మొదట్లో దీన్ని థర్మల్ ప్లాంట్‌గానే అనుకున్నారు. తర్వాత ప్రయారిటీ మారి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు వచ్చింది. దీనికి సమీపంలోనే గంగవరం, విశాఖ పోర్టులున్నాయి. ఇక్కడి నుంచి మిథనాల్ ఎగుమతికి కోర్టులు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టు వలన పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయి. గో గ్రీన్ అప్రోచ్ 2032 నాటికి 60 గిగావాట్స్ రెన్యూవల్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలన్నది ఎన్టీపీసీ టార్గెట్. ఇప్పటికి 5 గిగావాట్ల ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. మరో 22 గిగావాట్ల ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయి. సోలార్, విండ్, న్యూక్లియర్ వంటి ఇతర ప్రాజెక్టులు ఉన్నా.. గ్రీన్ హైడ్రోజన్ అన్నది చాలా ప్రత్యేకం. దీనికి భారీగా నీరు, ఎలక్ట్రిసిటీ అవసరం. ఉత్పత్తి ఖర్చు కూడా ఎక్కువే. ప్రస్తుతానికి కిలో హైడ్రోజన్ ఫ్యూయెల్ ఖర్చు 3 డాలర్లు. పరిశోధన సంస్థల సహకారంతో ఉత్పత్తి పెంచి దీన్ని ఒక డాలర్‌కు తీసుకొచ్చి, గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ ఉత్పత్తిలో భారత దేశం నెంబర్ వన్ స్థానంలో నిలిచి, ప్రపంచ గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ హబ్ గా భారత్ ఏర్పడాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు పనిచేస్తుందని నరేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## వి.మాడుగులలో గీతం వైద్య శిబిరం

- మిగిలింది 8లో.



మోదీ రోడ్డు షో,సభ సక్సెస్
# ఉత్తరాంధ్ర ప్రజల విజయం

త్రిమూర్తులకు పూల వర్షంతో స్వాగతం - రూ.2లక్షల 9వేల కోట్ల వరాలు
రోడ్డు షో, సభ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు
జనసేన నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- మిగతా 8లో..



## గీతం విద్యార్థుల "సంక్రాంతి" సంబరాలు

⏭ వివరాలు 8లో..




## హెచ్‌ఎంపీవీ వైరస్‌పై అలెర్ట్

విమ్స్ ఆస్పత్రిలో 20 పడకల వార్డు ఏర్పాటు
మందులు, ఆక్సిజన్ సిలిండర్లను సిద్ధం చేసిన అధికారులు
వైరస్ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్న వైద్యులు

- వార్త 8లో..

# ది రియల్ గేమ్ ఛేంజర్ రామకృష్ణ

లంకవాణిపాలెం గ్రామ దిశను మార్చిన ఘనత
రామకృష్ణ ను రియల్ హీరో అంటూ కొనియాడుతున్న గ్రామ ప్రజలు
విచారణకు ఆదేశించిన ఎమ్మెల్యే బండారు



అనకాపల్లి, జనవరి, 09, ప్రభాతవార్త

మనిషి జన్మ ఎత్తాక ఎంతో కొంత సమాజసేవ చేయకుంటే ఆ జన్మ నిరుపయోగం. పక్కవాడు ఏమైపోయినా పట్టించుకునే రోజుల్లో తాను పుట్టి పెరిగిన గ్రామానికి, గ్రామస్తులకు మేలు చేయడానికి ఒక యువకుడు ముందడుగు వేసాడు. అనకాపల్లి జిల్లా, కె కోటపాడు మండలం, లంకవాణిపాలెం గ్రామంలో రామకృష్ణ అనే యువకుడు గ్రామస్తులకు కంటిలో నలుసులా మారిన ఒక ఉపాధ్యాయుడు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలపై పోరు బాట పట్టారు. సదరు ఉపాధ్యాయుడు అరాచకాలను, అహంకారాన్ని ఎదిరిస్తూ రామకృష్ణ విజయనగరం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యా శాఖాధికారికీ

⏭ మిగిలింది 2లో..

తిరుపతి ఘటనలో విశాఖ వాసుల మృతి
# బాధాకరం

డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త



తిరుపతి ఘటనలో ముగ్గురు విశాఖ వాసులు మృతి చెందడం బాధాకరం. దైవ దర్శనానికి వెళ్లి చనిపోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు పరిహారం ఇచ్చి ఆదుకుంటాం. చనిపోయిన భక్తుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ..వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.



## అమర్నాథ్ నీ పంథా మార్చుకోపోతే రాజకీయాల నుంచి కనుమరుగవుతావు..

టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి హెచ్చరిక

⏭ వివరాలు 8లో..

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో 18న క్యాంపస్ డ్రైవ్

### పోస్టర్ ఆవిష్కరించిన సెంట్రల్ మేనేజర్

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఆధ్వర్యాన జనవరి 18న క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థాప్ సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపస్ డ్రైవ్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ "డిజిటల్ ఇండియా కొత్త తరం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఎల్లప్పుడూ ఆహ్వానం పలుకుతుందన్నారు. దేశంలో టెక్, నాన్-టెక్ రంగాల్లో వేగంగా డిజిటలైజేషన్ పెరగడంతో డిమాండ్‌కు అనుగుణంగా ఏడాదికి దాదాపు 9-10 లక్షల మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అవసరం అవుతున్నారన్నారు. విద్యార్థులకు అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాత్రలో సుమారు 50 ప్లేస్‌మెంట్‌లను రూపొందించడానికి M/S భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, IT SEZ, విశాఖపట్నంతో కలిసి క్యాంపస్ డ్రైవ్ జనవరి 18న మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గడచిన 25 సంవత్సరాల నుండి, మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ జాబ్ మేళాలు/క్యాంపస్ డ్రైవ్‌లను నిర్వహిస్తోందనీ గుర్తుచేశారు. ఇప్పటి వరకు 5,00,000 మందికి పైగా విద్యార్థులకు ప్లేస్‌మెంట్‌లను కల్పించటంలో తమ సంస్థ విజయవంతమైందని ఆయన తెలిపారు. "2023-24 విద్యా సంవత్సరం నుంచి 60శాతం మొత్తంతో B.Tech (CSE) విద్యార్థులు మరియు C, Python, .NET ఫ్రేమ్‌వర్క్, HTML, CSS లేదా Java Scriptలో మంచి నైపుణ్యం ఉన్న కంప్యూటర్ సైన్స్, ఇతర గ్రాడ్యుయేట్లు ఈ క్యాంపస్ డ్రైవ్‌కు అర్హుల'ని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ హెచ్‌ఆర్ మేనేజర్ బి.దివ్య జ్యోతి తెలిపారు. M/S భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నంలో ప్రముఖ IT బిజినెస్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అని ఆమె తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు 18 జనవరి 2025న ద్వారకా నగర్‌లోని వారి క్యాంపస్‌కి నేరుగా నడవవచ్చని లేదా వారి రెజ్యూమ్‌లను hr@millenniumsoftsol.comకు పంపవచ్చని ఆమె తెలిపారు. ఈ డ్రైవ్‌కు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, గరిష్టంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు వారి వెబ్‌సైట్ www.millenniumsoftsol.comని సందర్శించవచ్చు లేదా 9248753098లో సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో సాగర్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ తదితరులు పాల్గొన్నారు.

### అమర్నాథ్ నీ పంథా మార్చుకోపోతే

## రాజకీయాల నుంచి కనుమరుగవుతావు..

### టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి హెచ్చరిక

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

తిరుమలలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం అని రాష్ట్ర కో-ఆపరేటివ్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము అని చెప్పారు. క్షతగాత్రులకు పూర్తి స్థాయి చికిత్స అందించి వారిని ఇళ్లకు పంపిస్తామని గండి బాబ్జి భరోసా ఇచ్చారు. మృతి చెందినవారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. నిన్న మోదీ పర్యటన లో సుమారు 2 లక్షల కోట్ల పెట్టుబడులకు శంకుస్థాపన చేశారు.ఈ పెట్టుబడులు మూడు నుంచి నాలుగు లక్షల ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కాగా బుధవారం శంకుస్థాపనలు చేసిన ప్రాజెక్టులకు గతంలోనే తమ ప్రభుత్వం శంకుస్థాపన చేసింది అని వైసీపీ నాయకులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని బాబ్జి విమర్శించారు. గతంలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ వచ్చి మళ్లీ ఎందుకు శంకుస్థాపన చేస్తారని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నాయకులకు పరిపాలన చేతకాదని కేవలం దోపిడీ పైనే గత వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టిందని రెండు బాబ్జి దుయ్యబట్టారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో అమర్నాథ్ ఏం సాధించారో చెప్పాలి అని బాబ్జి డిమాండ్ చేశారు. అమర్నాథ్ నెలకి ఒక దేశం వెళ్తున్నారు. ప్రమాదాలు జరిగితే కమీషన్లు వసూలు చేసుకొనే అమర్నాథ్ ఇప్పుడు చంద్రబాబు గురించి మాట్లాడుతున్నారు. సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదని ఆయన స్పష్టం చేశారు. మైక్ దొరికింది కాదా అని అమర్నాథ్ మాట్లాడితే సరికాదు. కోడిగుడ్డు మంత్రిగా పేరుపొందిన అమర్నాథ్కు కథ ఎన్నికల్లో ప్రజలు చుక్కలు చూపించారని ఇకనైనా ఆయన పందా మార్చుకుంటే బాగుంటుందని లేకుంటే రాజకీయాలకు శాశ్వతంగా దూరం కావాల్సి వస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో రైల్వే జోన్ కు కనీసం భూములు కూడా కేటాయించలేదు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైల్వే జోన్ భవనానికి భూ కేటాయింపులు జరిగాయని బాబ్జి సందర్భంగా గుర్తు చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గొంపా సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## హెచ్ఎంపీవీ వైరస్‌పై అలెర్ట్

### విమ్స్ ఆస్పత్రిలో 20 పడకల వార్డు ఏర్పాటు - మందులు, ఆక్సిజన్ సిలిండర్లను సిద్ధం చేసిన అధికారులు

### వైరస్ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్న వైద్యులు

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

హ్యూమన్ మెటాన్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు దేశంలో నమోదు కావడంతో కోవిడ్ లో వేలాది మందికి వైద్యం అందించిన విమ్స్ ఆస్పత్రి అలెర్ట్ అయ్యింది. వ్యాధి గ్రస్తులకు చికిత్స అందించడం కోసం ముందస్తు చర్యగా విమ్స్ ఆస్పత్రిలో 20 పడకలతో ప్రత్యేక వార్డును విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే.రాంబాబు ఆదేశాల మేరకు సిద్ధం చేశారు. ఆస్పత్రిలో కోవిడ్ సమయంలో ఏర్పాటు చేసిన హై ఫ్లోన్యాసల్ కాన్యులా (నిమషంలో 60 లీటర్ల ఆక్సిజన్ అందించే) వాటిని కూడా సిద్ధం చేశారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచారు. ప్రజలు ఈ వైరస్ పై వస్తున్న వదంతులు నమ్మవద్దని, ఇది ప్రాణాంతకం కాదని, సాధారణ ఫ్లూ వైరస్ లక్షణాలే కనిపిస్తాయని తెలియజేసింది.

**వైరస్ లక్షణాలు**

జ్వరం, గొంతునొప్పి, ముక్కు దిబ్బడ, ఆయాసం వంటివి వైరస్ లక్షణాలు. వైరస్ సోకిన వారికి రిబావిరిన్ , అజిత్రో మైసిన్ లాంటి మందులతో చికిత్స అందిస్తారు. పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఈ వైరస్ బారిన పడే అవకాశం ఉంది.

## గీతం విద్యార్థుల "సంక్రాంతి" సంబరాలు

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

తెలుగు వారి అతి పెద్ద పండుగలలో ఒకటైన సంక్రాంతి రాక సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ముందస్తు పండుగ సంబరాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెలుగు దనం ఉట్టి పడేలా సంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థిని, విద్యార్థులు విశ్వవిద్యాలయ ఆవరణంలో సందడి చేశారు. ఎప్పుడూ జీన్స్ ప్యాంట్ వంటి ఆధునిక వస్త్ర ధారణతో కేంపస్‌లో తిరుగాడే విద్యార్థులు ఒక్కసారిగా పంచెలు, చీరలు, ఓణీలతో తరగతులకు హాజరుకావడంతో పాటు గీతం ప్రాంగణంలోని రహదారులపై రంగ వల్లులను తీర్చి దిద్దుతూ సంక్రాంతి శోభను ముందుగానే తీసుకువచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలకు చెందిన విద్యార్థులు రంగోళీ పోటీ, సంప్రదాయ వేషధారణ పోటీలలో పాల్గొని సంక్రాంతి సంబరాలకు ఉత్సాహాన్ని నింపారు. బోధన, బోధనేతర సిబ్బంది సహితం విద్యార్థులతో కలసి సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. గీతంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు తెలుగు వారి సంప్రదాయాలను తెలియజేస్తూ ఈ వేడుకలు ఉపయోగపడతాయని గీతం ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అన్నారు. విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలతో గీతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## వి.మాడుగులలో గీతం వైద్య శిబిరం

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

గిరిజన గ్రామాలలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన వాతావరణం పట్ల అవగాహన కలిగించడంతో పాటు ఉచిత వైద్య శిబిరం ద్వారా ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కమ్యూనిటీ రెజిలెన్స్ రిసోర్స్ సెంటర్ (సిఆర్ఆర్‌సి) లను అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన నాలుగు మండలాలలో నిర్వహిస్తున్నట్లు గీతం ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్ డాక్టర్ స్వాతి చిక్కాల తెలిపారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డీఎస్టీ) సహకారంతో అనకాపల్లిజిల్లాలోని వి.మాడుగుల, చీడికాడ, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జి.మాడుగుల, పాడేరు మండలాలలో పలు కార్యక్రమాలను గురువారం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. గీతంతో పాటు ఆరోహన్ (ట్రైబల్ సొసైటీ), కృషి విజ్ఞాన కేంద్ర, రోటరీ విశాఖ పెరల్ సిటీ సంయుక్తంగా జిఎంఆర్ ఆసుపత్రి వైద్యులతో కలసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత మందులు అందజేశామన్నారు. అలాగే స్థానిక గిరిజనులకు తాగు నీటిని శుద్ధ పరచుకునే విధానం, స్థానికంగా లభించే ఉత్పత్తులతో ఉపాధిని పెంపుకొనే పద్ధతులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు సోకకుండా రక్షించుకొనే పద్ధతులను వివరించినట్లు ఆమె వెల్లడించారు.

### టీడీపీ నాయకుడు బొద్దేటి నాయుడు కుటుంబానికి

## చింతకాయల విజయ్ ప్రగాఢ సానుభూతి

అనకాపల్లి, నర్సీపట్నం జనవరి, 09, ప్రభాతవార్త

తిరుపతి ఘటనలో మరణించిన టీడీపీ నాయకుడు బొద్దేటి నాయుడు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే, అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. బొద్దేటి నాయుడు 1983 నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా కొనసాగుతూ పార్టీకి అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. మృతదేహం తిరుపతిలో త్వరగా పోస్టుమార్టం పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు విజయ్ గారు చేపట్టారు. నర్సీపట్నం తరలించేందుకు బొద్దేటి వార్డుకు చెందిన తెలుగుదేశం కార్యకర్తలను పంపించి అవసరమైన ఏర్పాట్లు చేయించారు. పోస్టుమార్టం పూర్తి అయిన తర్వాత, మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా తిరుపతి నుండి నర్సీపట్నం తరలించి, స్వగ్రామానికి అంతిమ కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు టీడీపీ నాయకులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు రాజుల నాయుడు, దసరథ్, రూత్తల కృష్ణ పాల్గొన్నారు.

### రెవెన్యూ అధికారుల సంఘ డైరీని

## ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, జనవరి, 09, ప్రభాతవార్త



కలెక్టర్ కార్యాలయం లో గురువారం గ్రామ రెవిన్యూ అధికారులు సంఘం వారి డైరీ, క్యాలెండరు ను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డి ఆర్ ఒ వై. సత్యనారాయణ రావు, ఆర్ డి ఒ షేక్ అయిషా, వి ఆర్ ఒ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోదీ రోడ్డు షో, సభ సక్సెస్ ఉత్తరాంధ్ర ప్రజల విజయం

### జనసేన నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త

ఏయూ మైదానంలో బుధవారం నిర్వహించిన ప్రధానమంత్రి మోదీ బహిరంగ సభ, రోడ్ షో సక్సెస్ కావడం ఉత్తరాంధ్ర ప్రజల విజయమని జిల్లా జనసేన అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శివాజీ పాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మోదీ రోడ్ షో, సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయవంతం కావడంలో కీలక భూమిక పోషించిన రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, డోలా బాల వీరాంజనేయ స్వామి, అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, ఎంపీ శ్రీభరత్, స్థానిక ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి త్రిమూర్తులుగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రజలు పూల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారన్నారు. నగర వేదికగా సుమారు రూ.2 లక్షల 9వేల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నాంది పలికారని కొనియాడారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ రైల్వే జోన్ ను ప్రధాని మోడీ పట్టా లెక్కించారని చెప్పారు. గత అయిదేళ్లలో అభివృద్ధిలో కుంటిపడిన రాష్ట్రానికి ఏయూ మైదానంలోని బహిరంగ సభలో మోడీ మందు పూసి పరుగులు పెట్టించారని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై అసూయతో వైసీపీ నేతలు చేసే విమర్శలకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితోనే సమాధానం చెబుతామని పేర్కొన్నారు.

## ది రియల్ గేమ్ ఛేంజర్ రామకృష్ణ

పిర్యాదు చేశారు. సదరు ఉపాధ్యాయుడు చనిపోయిన వ్యక్తుల పేరు మీద ఫోర్జరీ సంతకాలు చేసి గ్రామంలోని వారిపై గ్రేవియన్స్ లో ఫిర్యాదు చేయడం, గ్రామంలోని దేవస్థానం భూములను కబ్జా చేయడం చేస్తున్నారు. దేవస్థానం వారు విచారణ నిమిత్తం వచ్చినపుడు చనిపోయిన వ్యక్తి సంతకాలు పోర్జరీ చేస్తున్న వైనం బయటపడింది. విషయం తెలుసుకున్న దేవస్థానం అధికారులు అతడిని మందలించారు. దీ ఆ అధికారులపై కూడా అవినీతికి పాల్పడుతున్నారు అంటూ లోకాయుక్తలో ఫిర్యాదులు సైతం చేసారు. అదేవిధంగా గ్రామంలోని కొంతమందిని రెచ్చగొడుతూ వారితో కూడా గ్రామంలో వారిపై ఫిర్యాదులు చేయించడం వంటి చేష్టలతో గ్రామస్తులలో ఉపాధ్యాయుని పట్ల ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. వీటన్నిటికీ ఆధారాలతో కోరుపోలు రామకృష్ణ ఫిర్యాదు చేయడం జరిగింది. అతడి ఫిర్యాదు మేరకు బుధవారం జిల్లా ఉప విద్యా శాఖాధికారి కె వి రమణ, మండల విద్యా శాఖాధికారి ఎ వి రమణ విచారణ నిమిత్తం గ్రామానికి వచ్చారు. అధికారుల ఎదుట ఉపాధ్యాయుడు అరాచకాలను బట్టబయలు చేస్తూ, గ్రామంలోని ఇల్లులు లేకుండా చేయాలనుకున్న వారి కుట్రను భగ్నం చేయడం సహించలేని ఉపాధ్యాయుడు బంధువులు రామకృష్ణ పై వ్యక్తిగత దూషణలకు దిగారు. గ్రామంలో ఉపాధ్యాయుడి ద్వారా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్న సమయంలో పిర్యాదు ధారులపై ఉపాధ్యాయుడి యొక్క బంధువులు విసురుగా ప్రవర్తిస్తూ దూషించడంతో గ్రామ ప్రజలకు ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం తారాస్థాయికి చేరుకుంది. దీనితో విచారణకు వచ్చిన అధికారులు వెనుదిరిగారు. రామకృష్ణ మాత్రం గ్రామంపై జరుగుతున్న కుట్రను ఎలాగైనా బయట పెడతా అని, నా గ్రామానికి న్యాయం జరగడం కోసం నేను ఏదైనా చేస్తానని చెప్పారు. రామకృష్ణ చేసిన ధైర్యానికి గ్రామ ప్రజలు,చుట్టుప్రక్కల గ్రామాలలో వారు అతడు నిజంగా హీరో అంటూ కితాబునిచ్చారు. మా గ్రామ దిశను మారుస్తున్న రామకృష్ణ మాకు రియల్ గేమ్ ఛేంజర్ అంటూ కొనియాడుతున్నారు. చాలా సంవత్సరాలుగా సమస్యలను ఎదుర్కొంటున్న మేము ఎంతో ఓపికతో ఉన్నాం అని మా కోసం మా వాడు ఒకే ఒక్కడు నిలబడ్డాడు అని గ్రామ ప్రజలు వారి ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారు. ఇలా గ్రామం కోసం నిజాయితీగా వేసిన ఒక్క అడుగుతో రామకృష్ణ రియల్ హీరో అయ్యాడు. కాగా విషయాన్ని పాత్రికేయుల ద్వారా సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వార్తల గురించి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ఉపాధ్యాయుడిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజయనగరం జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## నేడే సింహాద్రినాథుని వైకుంఠ ద్వార దర్శనం

సింహాచలం, జనవరి, 09, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామి ఉత్తర ద్వార దర్శనం కు ఏర్పాట్లు ఘనంగా చేశారు. ఉదయం ఐదు 10 .30 వరకు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం లభించనున్నది. ఈసారి సుమారు 50 వేలు మంది భక్తులు వస్తారని అంచనా, ఒంటిగంట నుంచి వైది కార్యక్రమాలు పంచరాత్ర ఆగమ శాస్త్రాన్ని అనుసరించి ఆలయ అర్చకులు శుక్రవారం తెల్లవారుజామున ఒంటిగంటకు స్వామిని సుప్రభాత సేవతో మేల్కొల్పి ఆరాధన నిర్వహిస్తారు అనంతరం సోము వారి ఉత్సవ మూర్తి గోవింద రాజు స్వామి కి వైకుంఠ నారాయణుడి అలంకరణ చేసి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల తో సహా పల్లెకిలో అధిష్టింప జెస్తారు. ఆలయ బేడ మండపంలో 3.30 నుంచి 4.15 కు స్వామి ప్రధాన ఆలయ ఉత్తర ద్వారం వద్దకు తీసుకువచ్చి ఆయనపై ఉండే మేలిముసుకుని తొలగిస్తారు. సాంప్రదాయం మేరకు అక్కడ దేవస్థానం అనువంశిక ధర్మకర్త కల్పిస్తారు. అనంతరం స్వామిని ఉత్తర రాజగోపురంలో కొలవంచుతారు ఉదయం 10:30 వరకు అక్కడే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తారు.10:30 నుంచి 11:30 వరకు సింహగిరి మడ వీధిలో తిరుపతి నిర్వహిస్తారు.

## తిరుపతి ఘటనలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన విష్ణు కుమార్ రాజు

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త



తిరుపతి ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అసలు అక్కడ ఏం జరిగింది అనే విషయంపై అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటనపై విచారణ వ్యక్తం చేసి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పీఎం పర్యటించిన ప్రాంతాలను పరిశుభ్రపరచండి.

### జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త



మహా విశాఖ నగరంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ రోడ్ షోలో పర్యటించిన , ప్రసంగించిన కార్యక్రమ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టి పరిసరాలను పరిశుభ్రపరచాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జోన్ 3 లో సిరిపురం జంక్షన్ నుండి వేంకటాద్రి వంటిల్లు మీదుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ రోడ్డు షోలో పర్యటించిన ప్రాంతాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ముందుగా సిరిపురం జంక్షన్ సమీపంలో వేంకటాద్రి వంటిల్లు ప్రాంతాల్లో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బుధవారం భారత ప్రధాని సిరిపురం జంక్షన్ నుండి ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానం వరకు రోడ్ షోలో పర్యటించిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టి ఆయా ప్రాంతాలను పరిశుభ్రపరచే చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్ కు ఆదేశించారు. రోడ్ షోలో రోడ్డుకు ఇరువైపులా , మధ్యలో ఏర్పాటుచేసిన బార్కేడ్లను, అదనంగా ఏర్పాటు చేసిన వీధిలైట్లను వెంటనే తొలగించి ఆ యా ప్రాంతాలను పరిశుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ పి. శివప్రసాదరాజు కు, జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ కు కమిషనర్ ఆదేశించారు. రోడ్డు షో కొరకు రోడ్డుపై గుంతలు కలగకుండా, రోడ్లు మరమ్మతుకు గురికాకుండా సులభంగా అతికించి తొలగించుకునేలా బార్కేడ్లను వినూత్నంగా ఏర్పాటు చేసినందుకు ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ అభినందించారు. ప్రధానమంత్రి పర్యటించిన కార్యక్రమ ప్రాంతాల్లో గురువారం నాటికి అన్ని పనులను పూర్తి చేసి ,పారిశుద్ధ్య పనులను చేపట్టి ఆయా ప్రాంతాలను పరిశుభ్రపరిచేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీరు పి వి సత్యనారాయణ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్, సహాయ వైద్యాధికారి బి.ప్రసాద రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సిహెచ్ .మధుసూదన రావు, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలలో 'సే నో టు ప్లాస్టిక్' స్టిక్కర్లను అతికించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జనవరి, 09, ప్రభాతవార్త




విశాఖను ప్లాస్టిక్ ఫ్రీ సిటిగా తీర్చిదిద్దడమే ప్రథమ లక్ష్యమని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన జీవీఎంసీ జోన్-3, వార్డు-27 లో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగానున్న సాయి కృష్ణ పార్లర్ దుకాణంలో "సే నో టు ప్లాస్టిక్" స్టిక్కర్ ను వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు, జివిఎంసి అధికారులతో కలిసి అతికించి అందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ మహమ్మారిని ఈ నగరం నుండి తరిమి వేయడమే ప్రథమ కర్తవ్యంగా విశాఖ నగరం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను జనవరి 1వ తేది నుండి నిషేధించడమైనదని, ఆ దిశగా ప్రజలకు, వినియోగదారులకు, ఉత్పత్తి, అమ్మకం, సరఫరాదారులకు అవగాహనపరుస్తూ, అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. విశాఖ నగరం లో వ్యాపార లైసెన్సులు కలిగిన 50 వేల దుఖాణాలలో, వాణిజ్య సముదాయాలలో "సే నో టు ప్లాస్టిక్" అనే స్టిక్కర్లను గురువారం 598 సచివాలయాల పరిధిలో గల అందరు వార్డు కార్యదర్శులు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఆర్పీలు, ఎస్.హెచ్.జి మహిళల ద్వారా సమూహంగా దుఖాణాలలో ఒకేసారి అతికించే కార్యక్రమం చేపట్టడమైనదన్నారు. ఈ సందర్భంగా సాయి క్రిష్ణ పార్లర్ నందు సే నో టు ప్లాస్టిక్ స్టిక్కర్ ను అతికించిన అనంతరం కమీషనరు జూమ్ యాప్ ద్వారా వార్డు కార్యదర్శులతో మాట్లాడుతూ గురువారం నుండి సంక్రాంతి లోగా అన్ని దుఖాణాలలో ఈ స్టిక్కర్లను అతికించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని కొనుగోలు దారులకు దుఖాణాల యజమానులు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో 3వ జోనల్ కమీషనరు కె.శివప్రసాద్, ఎ.ఎమ్.ఒ.హెచ్. బి.ప్రసాదరావు, ఎపిడి రాము, ఆర్పీలు, ఎస్.హెచ్.జి మహిళలు, జూమ్ యాప్ నందు అన్ని సచివాలయాల పరిధిలో గల అందరు వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలకు పద్మనాభం మండలంలో వైష్ణవ ఆలయాలు సిద్ధం



పద్మనాభం, జనవరి, 09, ప్రభాతవార్త

ఈ నెల పదివ తేదీన జరగనున్న ముక్కోటి ఏకాదశి వేడుకలకు పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ఉన్న వైష్ణవ ఆలయాలు ముస్తాబయ్యాయి. ముఖ్యంగా పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి సన్నిధిలో ఉన్న కుంతీమాధవస్వామి ఆలయంలో ఈ ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈ ఒ ఎస్.నానాజీబాబు అన్నారు. ఉత్సవ కమటీ సహాయంతో జరగనున్న ఈ ఏకాదశి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. వేకువజామున నాలుగు గంటలకు స్వామివారికి అభిషేకాలు, ఆరుగంటలకు బేడా సేవ, ఏడుగంటకు గ్రామోత్సవం నిర్వహిస్తారని అనంతరం ఎనిమిది గంటలకు ఉత్తరద్వార దర్శనంను భక్తులకు కల్పిస్తారని ఆయన అన్నారు. అలాగే ఆలయం వద్ద సంక్రాంతి సంబరాలు,సాయంత్రం ఏడు గంటలకు స్వామికి 12 రకాల పుష్పాలతో పుష్పయాగం నిర్వహిస్తారని అన్నారు. అయితే మద్దిగ్రామం, రెడ్డిపల్లి గ్రామాలలో ఉన్న సత్యనారాయణ స్వామి, రామాలయాలలో కూడా ఏకాదశి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయా గ్రామాల పెద్దలు తెలిపారు.

## వైసీపీ పాలనలో గీత కార్మికులకు అన్యాయం

ఆనందపురం, జనవరి, 09, ప్రభాతవార్త



గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో కల్లుగీత కార్మికులకు ఎంతో అన్యాయం జరిగిందని వారికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాష్ట్ర యాత సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు అంగటి రాము చెప్పారు. ఆనందపురం కళ్యాణ మండపంలో గురువారం భీమిలి నియోజకవర్గంలోని కల్లుగీత సహకార సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగటి రాము మట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన కల్లుగీత వృత్తి పాడైందని వారి పై ఎన్నో దాడులు జరిగాయన్నారు. బాపట్లలో తన అక్కని కాపాడు కోవడానికి వెళ్ళిన అమర్నాథ్ గౌడ్ ని పెట్రోల్ పోసి కాల్చి చంపారన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా పై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి డిక్లరేషన్ లో భాగంగా కల్లుగీత కార్మికులకు బ్రాందీ షాపుల్లో 10 శాతం కేటాయించారని గుర్తు చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, బిజెపి నేతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన కాపులుప్పాడ నీటి చానల్ డైరెక్టర్ గండిబోయిన రమణ, గుడిలోవ ఛానల్ డైరెక్టర్ కొలుసు శీను, రాష్ట్ర నాయకులు హరి ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు చిట్టి బోయిన రాము, రీసు రమణ, గండి బోయిన రమణ, కాకర ఎల్లారావు, హరి ప్రసాద్, కొలుసు శ్రీను, గండిబోయిన సత్యం, కళ్ళు గీత సహకార సంఘాల అధ్యక్షులు మెంబర్లు పాల్గొన్నారు.

## కూలీలకు పనికల్పించే విధంగా నూతన పద్ధతులు చేపట్టాలి: ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, జనవరి, 09, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామా ల్లో కూలీలకు పనులు కల్పించే విష యంలో నూతనమైన పద్ధతుల్లో వ్యవ సాయ రంగానికి ఉపయోగపడే విధం గా పనులు చేపడితే ఉపయోగ ఉం టుందని ఆ విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సూచించారు. మండల కేంద్రమైన నక్కపల్లి ఐకెపి కార్యాలయంలో నందు పాయకరావుపేట నియోజకవర్గం చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు రోజులు పాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ తరగతులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గురువారం ప్రారంభించారు. మొదటి రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు విషయాలను వివరించారు, ఫీల్డ్ శిక్షణా అనగా ప్రతి కూలీకి 300 రూ వచ్చే విధంగా ఏ విధంగా అవగాహన కల్పించాలి అనే విదానాన్ని ప్రత్యేక శిక్షణ పొందిన సాంకేతిక సిబ్బంది ద్వారా తెలియజేశారు. వ్యవసాయ అనుబంధ పనులు అనగా ఫాంపాండ్స్, పంట కాలువలు, సరి హద్దు కందకాలు, అమృత్ సరోవర్ చెరువులు వంటి పనులు, శ్రమశక్తి సంఘాలు బలోపేతం చేయటం, తగు సమయం లో మొబైల్ ద్వారా హాజరు పంపటం అని కమీషనర్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు ఆదేశించిన విషయాలను దృష్టిలో ఉంచుకుని వివరించాలని అన్నారు. అనంతరం ఇటీవల రాష్ట్రపతిచే నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామానికి ఉత్తమ పంచాయతీ అవార్డులో భాగంగా ఆ కార్యక్రమంలో భాగస్వాములైన ఎండిఓ దెందుకూరు సీతారామరాజును ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇటువంటి అధికారి దగ్గర పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఏపీలో భాగ్యలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లు అన్నారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఎపిడి ఎరకయ్య, ఏపీవోలు భాగ్యలక్ష్మి నాని బాబు తదితరులు ఉన్నారు.

## వేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నక్కపల్లి, జనవరి, 09, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో చాంద్ పాషా చేతుల మీదుగా శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాల చదువుతున్న తల్లిదండ్రులు లేని నిరుపేదలైన 20 మంది విద్యార్థులకు సంక్రాంతికి బట్టలు కొనుక్కోవడానికి రూ.18వేలు, నెల్లిపూడికి చెందిన విద్యార్థికి ఎస్మార్ట్ అలవెన్సుగా రూ.2వేల ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థులకు ప్రధానో పాధ్యాయులు మూర్తిరాజు, విశ్రాంతి సివిల్ ఇంజినీర్ సత్యమోహన్ చేతుల మీదుగా విద్యార్థులకు అంద జేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రత్నకళ, మోహనరావు, రాజేష్, గోవిందరావు, గుర్నాథం ఉన్నారు.




## గోడ పత్రిక విడుదల

నక్కపల్లి, జనవరి, 09, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం పిఆర్‌టియు మం డల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన నిర్వహించే సంక్రాంతి సంబరాలు నిర్వహించే గోడపత్రికను సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రామ కృష్ణ చేతుల మీదుగా శుక్రవారం విడుదల చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్‌లో యువకులంతా క్రీడా స్ఫూర్తితో అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న పిఆర్టియు ను ఆయన అభినందించారు. ముగ్గుల పోటీల వలన మహిళలు గల సృజనాత్మకత ప్రపంచాన్ని పరిచయం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు భద్ర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ రమేష్ పాల్గొన్నారు.

## కూనవరంలో అవార్డు ఎంక్వైరీ నోటీసుల పంపిణీ

కూనవరం జనవరి, 09, ప్రభాతవార్త

కూనవరం సచివాలయం పరిధిలోని పోలవరం నిర్వాసితులకు ఇండ్లకు నష్టపరిహారానికి సంబంధించి స్ట్రక్చర్ వాల్యూషన్ అవార్డు ఎంక్వయిరీ నోటీసులను గురువారం నుండి పంపిణీ జరుగుతుంది. శుక్రవారం రోజున కూడా నోటీసులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన గ్రామసభ ఈనెల 23న జరుగుతుందని, తమ ఇంటికి సంబంధించిన వాల్యూషన్లో ఎటువంటి అభ్యంత రాలు ఉన్నా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్( భూ సేకరణ) కూనవరం యూనిట్) వెంకటరమణ నాయక్ తెలిపారు. ఇంకా సచివాలయం పరిధిలోని కూనవరం, టేకుల బోరు గ్రామాలలోని 700 ఇండ్లకు సంబంధించి స్ట్రక్చర్ వాల్యూషన్ పనులు పూర్తి కాలేదని, అవి కూడా త్వరలోనే పూర్తి చేసి వాటికి సంబంధించిన గ్రామసభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## వెంకన్న ఆలయంలో నేడు వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

అరకులోయ,జనవరి, 09, ప్రభాతవార్త



అరకలోయలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నేడు శుక్రవారం స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ప్రధాని అర్చకులు బాల గణేష్ తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లా డుతూ ఉదయం ఐదు గంటలకు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం జరుగునని తెలియజేశారు. అలాగే మధ్యాహ్నం 12గంటలకు స్వామివారికి అమ్మవార్లకు నవ కలశ పంచామృత అభిషేకం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా సాయంత్రం 7 గంటలకు అష్టోత్తర శత నక్షత్ర హారతి ఇవ్వబడుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## పీసా చట్టం పటిష్టంగా అమలు చేయండి..




పాడేరు,జనవరి9,ప్రభాతవార్త

పాడేరు పంచాయతీ పరిధిలో పాడేరు, గుడివాడ, సుంద్రుపుట్టు పీసా కమిటీ గ్రామసభ సభ్యులు పాడేరు ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్‌ను మర్యాద పూర్వకంగా గురువారం కలిసారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి పీసా కమిటీ సభ్యులు మాట్లాడుతూ చట్టం పరిధిలో ఉన్న ప్రతి అంశాన్ని పరిసలించి గ్రామ సభ ద్వారా గ్రామ అభివృద్ధికి, లబ్ధిదార్ల ఎంపిక చేయుటకు గ్రామ సభ తీర్మానం చేసి గ్రామ అభివృద్ధికి సహాకారిస్తూ, ప్రతి విషయానికి గ్రామ సభ తీర్మానం చేయాలనీ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధక్షులు సల్ల రామకృష్ణ, బోనంగి వెంకట రమణ, ధన్నేటి పలసీ రాంబాబు, కార్యదర్సులు కిల్లో రాధాకృష్ణ నాయుడు, కొట్టగుల్లి సింహాచలం నాయుడు (పెద్ద), జవ్వాది లింగమూర్తి పాల్గొన్నారు.

## సామాజిక మరుగు దొడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు



పాడేరు,జనవరి9, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో సామా జిక మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రతిపా దనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి గ్రామీణ నీటి సరఫరా విభాగం, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు ఎంపిడిఓలతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సమూహాం అధికంగా ఉన్న ప్రాం తాలు, వారపు సంతలు, పర్యాటక ప్రాంతాలలో నీటి సదుపాయం ఉన్న గ్రామాల్లో సామాజకి మరుగు దొడ్లు నిర్మిస్తామని చెప్పారు. మరుగుదొడ్లు లేని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రతిపాదించాలని చెప్పారు. పారిశుద్ధ్యపు పనులకు మంజూరు చేసిన వాహనాలను వినియోగంలోకి తీసుకుని రావాలన్నారు. సోలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు సక్రమంగా జరగాలన్నారు. పారిశుద్ధ్యపు పనులకు జిల్లాకు మంజూరు చేసిన ట్రాక్టర్ల ఎక్కడ, ఎటువంటి స్థితిలో ఉన్నాయో ఆడిట్ చేసి నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు. కోరిన వారందరికి వ్యక్తిగత ఇంకుడు గుంతలు మంజూరు చేస్తామన్నారు. మురుగు కాలవుల కంటే ఇంకుడు గుంతలు నిర్మించడం మంచిదని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మిస్తామని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్రా కార్పోరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు అర్జున రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేస్తామన్నారు. ఇప్పటికే నిర్మించుకుని నివాసం ఉంటున్న గృహాలకు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మంజూరు చేసిన గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల ను మంజూరు చేస్తామన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12 వేల నిధులు మంజూరు చేస్తామన్నారు. రూ.3 లక్షల వ్యయంతో సామాజకి మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడతామ న్నారు. ఎంపిడి ఓలు జిల్లా కలెక్టర్ ద్వార ప్రతిపాదనలు పంపిస్తే దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, నాడు నేడులో కవర్ కాని పాఠశాలలు, కెజిబివి పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మి స్తామన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో నిర్మించిన గృహాలకు 27834 వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు చేసామన్నారు. జిల్లాలో 22 వేల ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రతిపాదించామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మించమని ఆదేశించిందని చెప్పారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పి ఓ వి.అభిషేక్, చింతూరు పి.ఓ అపూర్వ భరత్, రంపచోడవరం పి ఓ.కె.సింహాచలం పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, హౌసింగ్ పిడి బి.బాబు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతం చేయండి..



పాడేరు,జనవరి9,ప్రభాతవార్త

గణతంత్రదినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మం దిరంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధి కారులతో గురువారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శకటాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసులను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వా నించాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు, తరువాత మైదాన్ని పరిశుభ్రంగా ఉం చాలని చెప్పారు. అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ.కె.పద్మలత, డి.ఆర్.డి. ఏ.పి.డి. వి.మురళి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎన్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, పశు సంవర్ధక శాఖ డి.డి. నరసింహులు, జిల్లా సెరీ కల్చర్ అధికారి అప్పారావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ జి.డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 20.85 లక్షల 417కిలోల గంజాయి పట్టివేత



కొయ్యూరు, జనవరి 9, ప్రభాతవార్త

గురువారం మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధి చీడిపాలెంజంక్షన్ వద్ద రూ. 20.85 లక్షల విలువ గల 417 కిలోల గం జాయి పోలీసులకు పట్టుబడింది. కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ అందించిన వివరాల ప్రకారం–ఒడిస్సా నుండి గంజాయి తీసుకువ స్తున ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, 417 కిలోల గంజాయిని, అతని నుండి ఒక బొలెరో వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ మాట్లాడుతూ గంజాయి సాగు, క్రయవిక్రయాలకు దూరంగా ఉండాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పలువురు పోలీస్ సిబ్బంది, చీడిపాలెం సచివాలయ సిబ్బంది జాన్, గురుమూర్తి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి..ఎం.ఇ.ఓ



రాజవొమ్మంగి, జనవరి 09, ప్రభాతవార్త

పదోతరగతిలో సి, డి గ్రేడ్ ల విద్యార్థులు కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఏ గ్రేడ్ కు చేరేలా అన్ని ఉన్నత పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు కృషి చేయాలని మండల విద్యాధికారి. కె.వి.వి. సత్యనారాయణదొర సూచించారు. గురువారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయం లో ప్రదానోపాధ్యాయులు, సిఆర్పిలతో సమా వేశాన్ని నిర్వహించారు. మండలంలో సింగం పల్లి, రాజవొమ్మంగి జిల్లాపరిషత్, లాగరాయి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, అమినాబాద్, బోర్న గూడెం ఆశ్రమోన్నత పాఠశాలలు కలిపి ఐదు కాంప్లెక్స్ పాఠశాలలుగా కొనసాగనున్నాయని అన్నారు. ప్రతీ క్లస్టర్‌లో నాలుగు మోడల్ పాఠశాలలు కొనసాగాలని అన్నారు. క్లస్టర్ కమిటీగా యం.ఇ.ఓ లు, కాంప్లెక్స్ హెచ్.యం, సి.డి.పి.ఓ, సిఆర్పిలు ఉంటారని వెల్లడించారు. మండలస్థాయిలో తహసీల్దారు, ఎంపీడీఓ, యం.ఇ.ఓ.లు ఎప్పటికప్పుడు విద్యాప్రగతిపై తనిఖీలు చేస్తారని యం.ఇ.ఓ టి.సూరయ్యరెడ్డి వివరించారు. ఈకార్యక్రమంలో యం.ఇ.ఓలు కె.వి.వి. సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, సిఆర్పిలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, సతీష్, ఆదినారాయణ రెడ్డి, ప్రదానోపాధ్యాయులు సుబ్రమణ్యేశ్వరి, పరిశిక సుబ్బారావు, గోపాలకృష్ణ, దినకర్, ఉదయ్, ఈకా బాపూజీ, కుమారి, మఠం శేఖర్ బాబు, యం.రమేష్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన బుద్ధ



అనకాపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌ను మాజీ శాసనమండలి సభ్యులు, బుద్ధ నాగ జగదీశ్వరరావు మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి డైరీని అందించి సంక్రాంతి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్ బొలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అన్ని యాజమాన్యాల పాఠశాలలు సంక్రాంతి సెలవులు అమలు చేయాల్సిందే..

అనకాపల్లి, జనవరి 9, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన విధం గా అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఈ నెల 10 నుండి 19 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలతో పాటు అనకాపల్లి జిల్లాలో సంక్రాంతి సెలవులు పక్కగా అమలు చేయాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గొండు సీతారాం అన్నారు. గురు వారం విడుదల చేసిన పత్రికా ప్రకటన విడుదల చేశారు. తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే వీటిపై జిల్లాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈ సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల పేరిట కొన్ని యాజ మాన్యాలు ఇప్పటికే ఒత్తిడి తెస్తున్నట్లు ఆధారాలతో పాటు తమ కమిషన్ కు ఫిర్యాదులు అందుతు న్నాయని అన్నారు. ఏ యాజమాన్యానికి ఎటువంటి మినహాయింపులు లేవని అన్నారు. ఇటువంటి పాఠశాలలపై ఆయా జిల్లా విద్యాశాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. తమ కమిషన్ ఈ సెలవులు అమలుపై పర్యవేక్షణ జరుపుతున్నట్టు చెప్పారు. ఆధారాలతో ఫిర్యాదులు అందితే చట్ట ప్రకారం చర్యలకు వివిధ సిఫారసులు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.

## నేడు, రేపు డావిన్సీ ఉత్సవ్




అనకాపల్లి, జనవరి 9, ప్రభాతవార్త

తిమ్మరాజుపేట గ్రామంలో డావిన్సీ అంతర్జాతీయ పాఠశాలలో జనవరి 10, 11 తేదీలలో డావిన్సీ ఉత్సవ్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య, డైరెక్టర్ రమణాజీ, పాఠశాల ప్రధానాచార్యులు మీనా మిశ్రా తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు చదువే లక్ష్యం కాదని చదువుతోపాటు శారీరక, మానసిక, సాంస్కృతిక ,నైపుణ్యాలను పెంపొందించాలని సదుద్దేశంతో ఉత్సవ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సరీ నుంచి ౦2 వరకు నాలుగు హౌసెస్‌గా విభజించబడి వారిలో వారికే ఇంటర్నల్ స్పోర్ట్స్ కాంపిటీషన్, ఎడ్యుకేషన్లో క్విజ్, రామానుజమ్ టాలెంట్ టెస్ట్, డావిన్సీ సైంటిస్ట్ వంటి అనేక విద్యాపరమైన పరీక్షలను నిర్వహించి వారి జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా శారీరక, దృఢత్వాన్ని పెంపొందించే ఫిజికల్ ఫిట్నెస్ వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వారి ప్రతిభ నైపుణ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శిం చడానికి తల్లిదండ్రులు సహకారంతో, పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో జరుగుతున్నటు వంటి కార్యక్రమం అద్వితీయం అని తెలిపారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాలను చూడడానికి తల్లిదండ్రులుతో పాటుగా ఈ స్కూల్‌కు ఆనుకొని ఉన్న చుట్టుపక్కల గ్రామాల వారు కూడా వచ్చి తిలకించి పండగ వాతావరణాన్ని ముందుగానే చవి చూస్తూ కుటుంబ సమేతంగా గడుపుతూ ఉంటారని తెలిపారు.

## సప్పరం వాహనంపై స్వామివారి తిరువీధి సేవ



నక్కపల్లి, జనవరి 9, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంక టేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవముల లో భాగంగా గురువారం ఉదయం సప్పరం వాహ నంపై గ్రామ తిరువీధి సేవ ఘనంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం దేవస్థానం అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామివారికి నిత్య పూజా కార్యక్రమాలు ధూప దీప నైవేద్యాలు విశేష హోమములు నిత్య సేవాకాలములు నిర్వహించారు ఉభయ దేవేరులతో కూడిన స్వామివారి ఉత్సవమూర్తులను వాహనము పైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింప చేసి స్వామివారి మాడ వీధులలో ఊరేగింపు నిర్వహించారు. తరువాత అమ్మవారి మూల విరాట్ సన్నిధి వద్ద అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా తిరుప్పావైలోని ఒరుత్తు మగనాయ్ పిఱందు 25వ పాశురంతో ప్రత్యేకంగా హారతులు సమర్పించారు. తరువాత తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాద వినియోగం నిర్వహించారు.

## భారతీయ చేనేతలతో సంక్రాంతి పండుగ .. వివాహాలు జరుపుకోండి

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త



రాబోయే సంక్రాంతి పండుగ, వివాహాల కాలానికి నగరంలోని నివాసితులు కోసం అద్భుతమైన వస్త్రా_లను అందించే గొప్ప ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభమయ్యాయి. నేషనల్ సిల్క్ ఎక్స్‌పో – ఎగ్జిబిషన్ కమ్ సేల్ –9 జనవరి నుండి జనవరి 13వ తేదీ వరకు 5 రోజులు పాటు విజయవాడ, బందర్ రోడ్‌లోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసారు. ఈ ఎగ్జిబిషన్ నందు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించి తెచ్చిన ఎన్నో రకాల వస్త్రాలను అందుబాటులో ఉంచారు. నేషనల్ సిల్క్ ఎక్స్ పో వస్త్రాలతో పండుగ అనుభూతిని పొందవచ్చునని నిర్వాహకులు చెపుతున్నారు. అందరు ఉత్సా హంగా ఎదురు చూస్తున్న పండుగను వైభవంగా జరుపుకోవచ్చును. దేశంలోని వివిధ ప్రాంతాల సాం స్కృతిక సంబంధాలను, వివిధ రాష్ట్రాలకు చెందిన మగ్గాలపైన నేసిన ఉత్పత్తులను అన్నింటిని ఒకేచోట అందించాలని, ఎక్స్‌పో సందర్శన దేశంలోని నేత సంప్రదాయాల చుట్టూ చేసే యాత్రకు సమానమని వివరించారు. భారతదేశం అంతటా ఉన్న నేత కార్మికులు వేల రకాల సిల్క్, కాటన్ డిజైన్ వస్త్రాలు, డిజైనర్ బ్లౌజ్‌లు, కుర్తీలు మొదలైన వాటిని 50% వరకు తగ్గింపు ధరలతో ఒకే పైకప్పు క్రింద విక్రయించు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శన జనవరి 9 నుంచి 13 జన వరి వరకు ఉ.గం.11 నుంచి రాత్రి 9 గంటలు వరకు నిర్వహిస్తున్నారు. ప్రవేశం ఉచితం. డెబిట్, క్రెడిట్ కార్డులు స్వీకరిస్తారు.

## గర్భిణులకు నేరుగా కిట్లు అందేలా చూడాలి..



రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త

గర్భిణీలకు అందించాల్సిన బాల సంజీవని పోషకాహార కిట్లు నేరుగా వారికే అందేలా చూడాలని సి.డి.పి.ఓ ఎల్. దేవమణి అంగన్వాడీ వర్కర్లుకు సూచించారు. గురువారం రాజవొమ్మంగి ఐ.సి.డి.ఎస్ .ప్రాజెక్టు కార్యాలయం వద్ద ప్రాజెక్టు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు నిర్ణీత సమయంలో తెరవాలని అన్నారు. సమయపాలన పాటించాలన్నారు. రోజు వారీ విధుల్లో చేయాల్సిన బాలసంజీవని, పోషణ ట్రాకర్ యాప్‌లలో ఆన్ లైన్ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. బరువులు నమోదులో ప్రత్యేక శ్రద్ధ పాటించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు మంజూరైన టాయిలెట్స్, విద్యుత్, త్రాగునీటి పనులు పూర్తి అయిన తరువాత సూపర్ వైజర్ దృష్టికి తేవాలన్నారు. ఈకార్యక్రమంలో సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, సూపర్ వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ, బి.పి.ఏ సోనీ, యు.డి.సి సత్యకుమారి, చక్రవేణి, 101 మంది వర్కర్స్ పాల్గొన్నారు


## గొలుగొండ స్మశాన వాటికలో బోరు నిర్మాణం



గొలుగొండ, జనవరి 9, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ నిధుల నుండి గొలుగొండ స్మశా నానికి వెళ్లే దారిలో బోరు నిర్మాణం సర్పంచ్ కసిపల్లి అప్పారావు తెలిపారు. స్మశాన వాటికకు అని సంధానంగా నిర్మించిన బోరుబావి స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉంటుందని నిర్మించామన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ కుంత్సం లక్ష్మీనారా యణ, మాజీ ఎంపీటీసీ గండెం ఈశ్వరరావు, కస్తూరిబాయ్ పాఠశాల చైర్మన్ కుందేటి పట్టాలు, ఏఐఎం పొలిట్ బ్యూరో సభ్యులు సరమండ వీరబాబు,సీనియర్ నాయకులు బొర్రా రాజబాబు, కొమరవోలు చిన్న, చిట్టి బాబు, పాల్గొన్నారు.

## మాచ్‌ఖండ్ బ్యాక్ వాటర్ వద్ద పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు..



పాడేరు, జనవరి9, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం సజనకోట గ్రామం వద్ద మాచ్ ఖండ్ బ్యాక్ వాటర్ వద్ద పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అధికారు లను ఆదేశించారు. గురువారం పర్యాటక అభి వృద్ధి, చలి అరకు ఉత్సవం 25పై కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం సుజన కోట పంచాయతీలో పర్యటించానని మాచఖండ్ రిజర్వాయర్ కేజ్ కల్చర్, ప్యారా సైలింగ్, పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా ఉందన్నారు. రిజర్వా యరు పరివాహక ప్రాంతంలో 350 మంది వరకు మత్స్యకారులు ఉన్నారన్నారు. మత్స్యకారులతో సొసైటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కేజ్ కల్చర్ ఏర్పాటుకు బ్యాంకుల నుండి రుణాలు ఏర్పాటు చేస్తామన్నారు. రూ.5 లక్షల పెట్టుబడితో కేజ్ కల్చర్ ఏర్పాటు చేస్తే మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందన్నారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేజ్ కల్చర్ ఉపయోగంగా ఉంటుందని అన్నారు.

### *గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా చలి అరకు ఉత్సవం*

గిరిజన సంస్కృతి ఆచార సాంప్రదాయాలు ప్రతిబింబించేలా చలి అరకు ఉత్సవం నిర్వహించాలని చెప్పారు. ఉత్సవం నిర్వహణ ఏర్పాట్లపై పలు ఆదేశాలు జారీ చేసారు. సాంస్కృతిక ప్రదర్శనకు అవస రమై కళాకారుల వివరాలు సేకరించి. రవాణా, వసతి సౌకర్యాలు సమకూర్చాలని చెప్పారు. ప్రతీ రోజు నిర్వహించవలసిన కార్యక్రమాలపై చర్చించారు.

ఫుడ్కోర్టులు, ఎమ్యూజ్మెంట్, పార్కింగ్, స్టాల్స్ ఏర్పాట్లపై పలు సూచనలు చేసారు. మొబైల్ టవర్ ఆన్ వీల్స్, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని చెప్పారు. గిరిజన మ్యూజియం, గిరి గ్రామదర్శిని, పద్మాపురం గార్డెన్లను సుందరంగా అలంకరించాలని చెప్పారు. అరకు పట్టణంలో విద్యుత్తు దీపాలు అన్ని వెలిగే విధంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడిఎ, పి.ఓ. వి.అభిషేక్ సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, మ్యూజియం మేనేజర్ మురళి, పర్యాటక శాఖ అధికారులు ఎంపిడిఓలు పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PYDIKONDALA BAPANAMMA W/O PYDIKONDALA VEERASWAMY, previously called PYDIKONDALA BAPANAMA R/O 03-02-067, VISHNALAYAM STREET, YANAM, PUDUCHERRY, now changed my name from PYDIKONDALA BAPANAMA to PYDIKONDALA BAPANAMMA Henceforth I will be called as PYDIKONDALA BAPANAMMA for all purposes.
(Ro.No.37892)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# త్వరలో విశాఖ రైల్వేజోన్ ఆధికారిక కార్యకలాపాలు

## - ఏ క్షణంలోనైనా రైల్వే బోర్డు ఆదేశాలు - విశాఖలో పనిచేసేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని రైల్వే బోర్డు అధికార ప్రతినిధి వెల్లడి

**గుంతకల్లు రైల్వే,జనవరి 9,ప్రభాతవార్త :** భారతీయ రైల్వేలో కొత్తగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో అధికారిక కార్యకలాపాలు ఏ క్షణంలో నుంచి అయిన ప్రారంభం అయ్యే అవకాశాలు న్నాయి. విశాఖ రైల్వే జోనల్ కేంద్రంలో పనిచేసేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని రైల్వే బోర్డు అధికార ప్రతినిధి వెల్లడించారు. రాష్ట్ర పున:ర్విభజన చట్టం-2014ప్రకారం కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను పది సంవత్సరాల ఆలస్యంతో ఎట్టకేలకు ప్రారంభించేందుకు నిర్ణయించడం, ఇందులో రూ.149కోట్ల అంచనా వ్యయంతో జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బుధవారం శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. విశాఖపట్నం, విజయవాడ,గుంటూరు,గుంతకల్లు రైల్వే డివిజన్లను కలుపుకుని దక్షిణ కోసా రైల్వే జోన్ అందుబాటులోకి రానుంది. ఇందులో భాగంగా రానున్న రెండేళ్లలో శాశ్వత భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు విశాఖలో తాత్కాలికంగా భవనాలను అద్దెకు తీసుకుని కార్యకలాపాలను వెంటనే చేపట్టాలని రైల్వే బోర్డు సూచనాప్రాయంగా నిర్ణయించినట్లు అధికార వర్గాల సమాచారం.

విశాఖ రైల్వే జోన్ నైసర్గిక స్వరూపం : విశాఖ రైల్వే జోన్ పరిధి 3,496కి.మీల వరకు విస్తరించి ఉండగా వీటితో పాటు రన్నింగ్ రైలు మార్గం పొడవు 5,437కి.మీలు, అవసరమయ్యే



విశాఖ రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం

సిబ్బంది 65,800ల మంది,సరుకు రవాణా చేసే ఓడరేవులు : విశాఖపట్నం,గంగావరం, క్రిష్ణపట్నం, కాకినాడ. ప్రధాన రైల్వే స్టేషన్లు విశాఖపట్నం,విజయవాడ,తిరుపతి. విద్యుత్ లోకోషెడ్లు విజయవాడ,విశాఖపట్నం,గుంతకల్లులలో విద్యుత్ లోకో షెడ్డులు,డీజిల్ లోకో షెడ్లు విశాఖ,గుత్తి,గుంతకల్లు,విజయవాడలో నాలుగు డీజిల్ షెడ్లు. రైల్వే వర్క్‌షాపులు తిరుపతిలో కోచింగ్ వర్క్‌షాప్,రాయనపాడు,విశాఖలలోని వడ్లపూడిలో రెండు వాగన్ వర్క్‌షాప్ వెరసి మొత్తం మూడు వర్క్‌షాపులు, ప్రధాన సరుకు పరీక్ష రవాణా యార్డులు విశాఖపట్నం, కాకినాడ,విజయవాడ,గుత్తి. ప్రధాన కోచింగ్ డిపోలు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ, కాకినాడ, నర్సాపూర్, మచిలీపట్నం, గుంటూరు, ట్రాక్‌మిషన్ వర్క్‌షాపులు రాయనపాడులోని సెంట్రల్ పిరియాడికల్ ఓవర్హాలింగ్ వర్క్‌షాప్, మెమోకార్ షెడ్ రాజ మండ్రి. జోన్‌లో విధుల నిర్వహణకై అవసరమైన గెజిటెడ్ అధికారులు జనరల్ మేనేజర్-1,అదనపు జీఎం/హైయ్యర్ అడ్మిని స్ట్రేటివ్ గ్రేడ్(ప్రిన్సి పల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్-13 మంది అధికారులు,ఎస్ ఏగ్రేడ్- 30మంది అధికారులు,జేఏ గ్రేడ్/ఎస్‌జీ గ్రేడ్ అధికారులు-45మంది,సీనియర్ స్కేల్, జూనియర్ స్కేల్ హోదా కలిగిన అధికారులు మరో 81మంది వెరసి జనరల్ అడ్మినిస్ట్రేషన్,అకౌంట్స్,కమర్షియల్,ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్,ఆపరేటింగ్,మెకానికల్,మెడికల్,పర్సనల్,ఎస్‌అండ్‌టీ,స్టోర్స్,సెక్యూరిటీ విభాగాలకు సంబంధించి మొత్తం 170మంది అధికారులు విధుల నిర్వహణకై కావాలసి ఉంటుంది. అలాగే ఈ విభాగాలలో నాన్-గెజిటెడ్ క్యాడర్‌లో మొత్తం 1200మంది సిబ్బంది అవసరం ఉంది. వీరిలో నాన్ మినిస్టీరియల్(సూపర్‌వైజర్స్,సీనియర్ సెక్షన్ ఇంజనీర్స్,జూనియర్ ఇంజినీర్స్,ఎస్‌ఎస్ఓట్లు,ఎస్‌ఓలు,అకౌంట్స్ అసిస్టెంట్లు, ఐఎస్‌ఎలు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది 700మంది కాగా మినిస్టీరియల్ స్టాఫ్-380మంది,లెవెల్-1 సిబ్బంది-120మంది అవసరమవుతారు. ఇక డివిజనల్ కేంద్రాలు అక్కడ అవసరమయ్యే సిబ్బందిని ఆప్షన్స్,బదిలీల రూపంలో సర్దుబాటు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రైల్వే శాఖ ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే తిరుపతిలో తొక్కిసలాట : మాజీ మంత్రి ఆర్‌కె రోజా

## -ప్రజా పాలనను గాలికొదిలేసిన కారణంగానే ఈ దుర్ఘటన



**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ నిర్లక్ష్యంతో తిరుపతిలో తొక్కిసలాట జరిగిందని మాజీ మంత్రి ఆర్‌కె రోజా స్పష్టీకరవైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్‌కె రోజా.తొక్కిసలాట ఘటనలను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు క్రిమినల్ కేసులు కాకుండా ప్రమాదవశాత్తు జరిగినట్టు ఎఫ్ఐఆర్ బీఎన్ఎస్-105 సెక్షన్ కింద కాకుండా 194 కింద కేసులు నమోదు :మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఆక్షేపఘటనలపై పూర్తి పారదర్శకంగా దర్యాప్తు చేయాలి నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి తొక్కిసలాట నిందితులకు శిక్ష పడేదాకా వదిలే ప్రసక్తే లేదు మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి :ప్రెస్‌మీట్‌లో తేల్చి చెప్పిన మాజీ మంత్రి ఆర్‌కె రోజాతాడేపల్లి: తిరుపతి తొక్కిసలాట ఘటనల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం అడుగడుగునా కొట్టొచ్చినట్టు కనపడుతున్నా, ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా తక్కువ చేసి చూపి, చేతులు దులిపేసుకునే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఆక్షేపించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజుల స్వామి వారి దర్శనం కోసం లక్షలాది భక్తులు తరలి వస్తారని తెలిసినా, టోకెన్ల జారీలో అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే తొక్కిసలాటలు జరిగాయని ఆమె వెల్లడించారు. గేమ్ చేంజర్ ఈవెంట్ నిర్వహణలో ఉన్న చిత్తశుద్ధి కూడా భక్తుల విషయంలో ఈ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆమె ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా నమోదు చేసిన బీఎన్ఎస్-194 సెక్షన్‌ను మార్చి బీఎన్ఎస్-105 కింద కేసులు నమోదు చేయాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన రోజా డిమాండ్ చేశారు.భక్తుల భద్రత గాలికొదిలేశారు చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా తొక్కిసలాట ఘటనలు జరిగి అమాయకులు చనిపోవడం ఆనవాయితీగా మారింది. గతంలో గోదావరి పుష్కరాల తొక్కిసలాటలో 29 మంది చనిపోగా, ఇప్పుడు తిరుపతిలో ఆరుగురు బలయ్యారు. తిరుపతి తొక్కిసలాట ఘటనతో చంద్రబాబు అసమర్థ పాలన మరోసారి బహిర్గతమైంది. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాల్సింది పోయి నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. తాను తప్పించుకునేందుకు అధికారుల నిర్లక్ష్యమంటూ చంద్రబాబు తేలిగ్గా కొట్టి పారేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల పట్ల గౌరవం, ప్రేమ లేనివారిని తీసుకొచ్చి టీటీడీ చైర్మన్, పాలక మండలి సభ్యులుగా నియమించారు. కలెక్టర్, ఎస్పీ సైతం ఈ ఘటనకు బాధ్యత వహించాలి. కుప్పంలో చంద్రబాబు పర్యటనలో తిరుపతి, చిత్తూరు జిల్లాల అధికారులంతా ఆయన చుట్టూనే తిరగడానికే సరిపోయింది. ప్రజా పాలనను గాలికొదిలేసిన కారణంగానే ఈ దుర్ఘటన జరిగింది. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి దర్శనం కోరుతూ,

టోకెన్ల కోసం వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలన్న కనీస ఇంగితం ప్రభుత్వానికి లేదు.

# రాష్ట్రంలో ఖరీఫ్ కరవు పరిస్థితులపై కేంద్రప్రభుత్వానికి నివేదిక

## - విపత్తుల నిర్వహణ, స్పెషల్ సిఎస్ ఆర్పీ సిసోడియా




రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పెరిన్ దేవి నేతృత్వంలోని కేంద్ర బృందంతో జరిగిన సమవేశంలో ఆర్పీసిసోడియా

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి** ఖరీఫ్ కరువు పరిస్థితులను అర్థం చేసుకుని సాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో అధ్యాయనం చేసిన కేంద్రబృందాన్ని రెవెన్యూ శాఖ (ల్యాండ్స్, విపత్తుల నిర్వహణ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్) స్పెషల్ సీఎస్, ఆర్పీ సిసోడియా కోరారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో గురువారం కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పెరిన్ దేవి నేతృత్వంలోని కేంద్ర బృందంతో సమావేశమై రాష్ట్రంలో కరువు పరిస్థితులను వివరించారు.కేంద్రబృందం సభ్యులు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్ పెండిచర్, డిప్యూటీ డైరక్టర్ సుప్రియా మాలిక్, నీతి ఆయోగ్ సీనియర్ రీసెర్స్ ఆఫీసర్ అనురాధ బట్నా, డీ/వ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ కమిషనర్ డా. దీపాంకర్ సేథ్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ డా.ప్రదీప్ కుమార్, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరక్టర్ మన్నూజీ ఉపాధ్యాయ్, గ్రామీణ అభివృద్ధి శాఖ అండర్ సెక్రటరీ జయంతి, ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా. కె. పొన్నుస్వామి లు ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ డిల్లీరావు, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో భేటీయై చర్చించారు,ఈ సందర్భంగా ప్రభుత్వ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరువు పరిస్థితులను కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు జిల్లాల్లోని 54 మండలాలు (అన్నమయ్య 19, చిత్తూరు 16, శ్రీ సత్య సాయి 10, అనంతపురం 7 మరియు కర్నూలు 2) ఇప్పటికే ప్రకటించడం జరిగింది. వీటిలో 27 తీవ్ర కరువు మండలాలు, 27 మధ్యస్థ కరువు మండలాలు ఉన్నాయి. కేంద్ర కరువు నిబంధనల ప్రకారం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం, వర్షాభావంతో అత్యధిక డ్రైస్పెల్స్, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిశ్చర్, హైడ్రాలజీ, పంట నష్టం 33 అంతకంటే ఎక్కువ ఉన్న మండలాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం కరువు ప్రాంతాలను ప్రకటించిందని ప్రభుత్వ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా అన్నారు. కరువు ప్రభావంతో పత్తి, జొన్న, వేరుశెనగ, ఎర్ర శనగలు, మొక్కజొన్న మొదలైన 14 రకాల పంటలు దెబ్బతిని ఐదు జిల్లాల్లోని 1.06 హెక్టార్ల విస్తీర్ణంలో 1.44 లక్షల మంది రైతులు నష్టపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1 లక్ష మంది రైతులకు రూ.16.67 కోట్ల వ్యయంతో 80 సబ్సిడీపై విత్తనాలు, రూ.55.47 కోట్ల వ్యయంతో పశుగ్రాసం, పశుగ్రాస విత్తనాల సరఫరా, 60 సబ్సిడీపై 40 సబ్సిడీపై చాఫ్ కట్టర్లు, మందుల సరఫరా వంటి ఉపశమన చర్యలు చేపట్టినట్లు కేంద్ర బృందానికి సిసోడియా వివరించారు. కరువు ప్రాంత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రూ. 90.62కోట్లు, రూరల్ వాటర్ సప్లై రూ. 0.78 కోట్లు, అర్బన్ వాటర్ సప్లై రూ. 4.89 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.55.47 కోట్లు ఆర్థిక సహాయం అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో కరువు నష్టానికి సంబంధించి వాస్తవిక వివరాలను అందించామని, రైతులను ఆదుకోడానికి సత్వరమే రూ.151.77 కోట్లు సాయం చేయాలని ప్రభుత్వ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పెరిన్ దేవి మాట్లాడుతూ..కరువు కారణంగా నష్టపోయిన పంటల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందచేస్తామని తెలిపారు.

# తిరుపతి తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి

## - అత్యంత బాధాకరం: విపక్షనేత రాహుల్ గాంధీ

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతిలో తొక్కిసలాట జరగడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తోందని తెలిపారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట చాలా బాధాకరమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. బాధితులకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం జరిగిన తోపులాటలో ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టోకెన్ల కోసం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చిన సందర్భంలో చోటుచేసుకున్న ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని సీఎం అన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అందుతున్న చికిత్సపై అధికారులతో సీఎం ఫోన్లో మాట్లాడారు.



# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

## - ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

**కోవూరు,(నెల్లూరు) జనవరి 9 ప్రభాతవార్త :** తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుమంది భక్తులు మృతిచెందడంపై ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆమె గురువారం ఉదయం హుటాహుటిన తిరుపతికి వెళ్లి పద్మావతి ఆస్పత్రిలో, సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారితో ఆమె మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, ఎవరూ అధైర్య పడవద్దని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత డాక్టర్లతో చర్చించారు. బాధితుల యోగక్షేమాలపై ఆరా తీసి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆమె వైద్యులకు సూచించారు.ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని, తప్పకుండా వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షలు పరిహారం ప్రకటించిన విషయమై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించేందుకే ఉద్యోగ మేళాలు

## - ప్రతి ఒక్కరూ ఆర్థికాభివృద్ధి చెందాలి :మంత్రి సత్యకుమార్ యాదవ్



ఉద్యోగ నియామక పత్రాలు అందుకుంటున్న యువత

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 09, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగం పొందాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాంటి వ్యయ ప్రాయాసాలు లేకుండా చేసి యువతకు ఉపాధి కల్పించేందుకే ఉద్యోగ మేళాలునిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం ధర్మవరంలోని సిఎన్‌బి కళ్యాణ మండపంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో 99 కంపెనీల ప్రతినిధులతో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ జాబ్‌మేళాలో పాల్గొనలేక పోయినందుకు మంత్రి విచారం వ్యక్తం చేస్తూ ఫోన్ ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన యువతీయువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం మీకు తక్కువ జీతం వస్తుందని నిరాశ చెందకుండా ప్రతి ఒక్కరూ ఉద్యోగంలో చేరి మీ స్కిల్స్ పెంపొందించుకోవాలని, తరువాత మీ స్కిల్స్‌ను బట్టి జీతం పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం జరుగుతుందని, యువత ఒక లక్ష్యసాధన దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళాలని, ఈ జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలన్నారు. అనంతరం మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, వైద్య, విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె సంస్కృతి పేరు మీద ఉన్న సంస్కృతి స్వచ్ఛంధ సేవ సంస్థ ట్రస్ట్ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీయువకులకు అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలుకల్పించాలన్న సంకల్పంతో రాష్ట్రంలోనే ప్రముఖ 99 కంపెనీల ప్రతినిధులతో ఈజాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాలో 5121 మంది హాజరుకాగా, 1668 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయాకంపెనీల హెచ్‌ఆర్‌లకు మెమొంటోలు అందించారు.

# గుంటూరులో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**సచివాలయం, జనవరి 9,ప్రభాతవార్త :** ప్రథమస్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటిష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈనెల 11న రాష్ట్రసా యిలోనూ మరియు అన్ని జిల్లా కేంద్రాల్లోను అధికార పూర్వకంగా జరుపుతున్నట్లు రాష్ట్ర బిసి ఇడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత మరియు టెక్స్‌టైల్స్ శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాటా డుతూ సీఎం చంద్రబాబు బీసీల ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తూ విశ్వకర్మ,వాల్మీకి కనకదాస జయం తులను ఎంతో ఘనంగా నిర్వహిండం జరిగిందన్నారు.అదేవిధంగా మరో బిసి ముద్దుబిడ్డ,స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈనెల 11న గుంటూరు నగరంలోని ఏ1 కన్వెన్షన్ హాల్లో మరియు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఎంతోఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఉత్తర్వులను జారీచేయడం జరిగిందన్నారు.

# వ్యర్థాలతో విద్యుదుత్పత్తికి కార్యాచరణ: సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో చెత్త, వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా కూటమి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.సీఎం చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికలో చేసిన పోస్టులో ఆయన ఇందుకోసం వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంట్లను ప్రైవేటు రంగంలో ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఇలాంటి ప్లాంట్లు విశాఖపట్నం, గుంటూరులో ఉన్నాయి. రాజమహేంద్రవరం, నెల్లూరు, కర్నూలులో మరో మూడు ప్లాంట్లు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం జిందాల్ సంస్థతో ప్రభుత్వం సంప్రదిస్తోంది. ఇతర సంస్థలనూ ఆహ్వానిస్తోంది. పట్టణాల్లో రోజూ వచ్చే వ్యర్థాలు డంపింగ్ యార్డులకు బదులుగా నేరుగా ప్లాంట్లకు వెళ్లేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధంచేస్తోంది. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తిచేసే ఆరు ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నం జరిగింది. విశాఖ గుంటూరులోని రెండు ప్లాంట్లకూ అప్పట్లోనే భూమిపూజ చేశారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మిగతా ప్రాంతాల్లో ప్లాంట్ల ఏర్పాటు కాగితాలకే పరిమితమైంది. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పేరుతో ఇళ్ల నుంచి చెత్త సేకరించే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం చేపట్టి ప్రజలపై ఫీజుల భారాన్ని మోపింది. పట్టణాల్లో చెత్త సమస్యే లేకుండా చేస్తామని చెప్పి డంపింగ్ యార్డులను వ్యర్థాలతో నింపేసింది. డంపింగ్ యార్డుల్లో ఖాళీ లేక కొన్ని పట్టణాల్లో రోడ్లకు ఇరువైపులా కూడా వ్యర్థాలు పోశారు. గత ప్రభుత్వం నిర్వాకంతో డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన వ్యర్థాల సమస్యను పరిష్కరించి ఈ ఏడాది అక్టోబరు 2 నాటికి స్వచ్ఛ నగరాలు, పట్టణాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. యార్డుల్లోని లక్షల టన్నుల వ్యర్థాల పునర్వినియోగానికి వీలున్న అవకాశాలపై పరిశీలనకు అధికారులతో కమిటీలను వేసింది. వీరు ఇచ్చే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈలోగా వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాజమహేంద్రవరం కాకినాడ నగరపాలక సంస్థలతోపాటు మరో 12 పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, అవసరాన్ని బట్టి ఏలూరు పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని పురపాలక సంఘాలను ప్రతి పాదించారు. నెల్లూరు , తిరుపతి, ఒంగోలు నగరపాలక సంస్థలతోపాటు మరో 15 పురపాలక సంఘాలు నగర పంచాయతీలు, కర్నూలు, అనంతపురం కడప నగరపాలక సంస్థలతోపాటు 18 పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, అవసరం మేరకు చిత్తూరు జిల్లా నుంచి చెత్తను తరలించే ఏర్పాట్లు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సర బడ్జెట్ రూపకల్పనపై దృష్టి సారించిందని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఆయన అందించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో మౌలిక సౌకర్యాల కల్పనకు మూలధన వ్యయం పెంపు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలకు ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపొందించనున్నారు.

# తొక్కిసలాట ఘటనపై అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ, జనవరి9, ప్రభాత వార్త ప్రతి నిధి:** తిరుపతిలో భక్తుల తొక్కిలాట ఘటనకు పూర్తి రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆకోపించారు.గురువారం ఆమె పీసీసీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రభవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో తిరుపతి దుర్గటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఈ ఘటనలో ప్రభుత్వ,టీటీడీ బోర్డు బాధ్యతా రాహిత్యం కన్పడుతుందన్నారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళ్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట ఘోరమైన మృత్యుఘోష. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా ..కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనం. ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలి. చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయం. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలి.




విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## సింహాద్రప్పన్న పల్లకి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, జనవరి 9 ప్రభాతవార్త :

సింహాచలం శ్రీ చందన్ పెరుమాళ్ల పీఠం ఆధ్వర్యంలో ఎస్.కోట పట్టణంలో గురువారం నిర్వహించిన సింహాదప్పన్న సేవా గరిడి పల్లకి ఊరేగింపు మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోళ్ల మాట్లాడుతూ ఎస్.కోటలో ప్రతి యేటా సింహాద్రప్పన్న స్వామి పల్లకి ఊరేగింపు కార క్రమం నిర్వహించడం ఎంతో శుభపరిణామమని అలాగే స్వామి వారి పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టమని తెలిపారు. ఇటువంటి దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు అనకాపల్లి చెల్లయ్య కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సంప్రదాయాలతో ముందుస్తు సంక్రాంతి సంబరాలు



గుర్ల, జనవరి 9 ప్రభాతవార్త :

మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేస్తూ గుజ్జింగవలస గ్లోబల్ పాఠశాలలో ముందుస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు పాఠశాల ప్రాంగణంలో సంబర వాతావరణం నెలకొంది. ఈ మేరకు పాఠశాల యాజమాన్య సభ్యులు ఆధ్వర్యంలో ఎల్‌కేజి నుంచి తొమ్మిదోతరగతి వరకు చదువుతునన విద్యార్థులు వివిధ వేషధారణలతో అలంకరించుకుని పంచకట్టులు, చీరలు కట్టుకుని చూపర్లకు అలరించే విధంగా వస్త్రదారణ వేసుకుని ఎంతగానో అలరించారు. అనంతరం బోగి పళ్లతో బాలబాలికలకు యాజమాన్య సభ్యులతో పాటుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీర్వదించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో బోగి పూజ నిర్వహించి బోగి మంట మండిచి సక్రాంతి వచ్చింది తుమ్మెంటూ నృత్యం చేసుకుంటూ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి సందడి చేశారు. ఇటువంటి సంస్కృతి సాంప్రదాయాలు పూర్వం మాదిరిగానే కొనసాగించేలా ఆవు పిడకలతో దంలు వేసి బోగి మంటలో వేయడం వంటి సంస్కృతిని ఈ గ్రామాల్లో గుర్తు చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం విద్యార్థులుగా మీ బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన వారపు సంత



కురుపాం, జనవరి 9 ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగ ముందు వారం సంత కావటంతో కిటకిటలాడింది. గురువారం కురుపాం వారపు సంత కావటంతో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ మండలాల నుంచి గిరిజనుల, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో సంత ప్రాంతం నుంచి ఇటు బస్టాండ్ రావాడ రోడ్డువరకు, అలాగే సంత నుంచి సివ్వన్నపేట వరకు ఇసుక పోస్తే రాలని జనాలు వచ్చారు. ప్రతి కిరాణా షాపలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. పోలీసులు ఏదిఏమైన సంఘటనలు జరగకుండా పూర్తి పోలీస్ బందోబస్తు చేశారు. పాఠశాలలకు గురువారం నుంచి శెలవులు కావడంతో మరింత కురుపాం కిక్కిరిసి పోయింది ట్రాఫిక్ అంతరాయం కొద్ది సమయం ఏర్పడి ప్రజలకు ఇబ్బంది ఏర్పడింది

## పాఠశాలలను తనిఖీ చేసిన సామాజిక తనిఖీ బృందం



మక్కువ, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని కస్తూరిబా, ఆదర్శపాఠశాలలో సామాజిక తనిఖీ బృందం పాఠశాలలో తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలో ఉన్న అన్ని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖితో చర్చించి విద్యార్థులు సమస్యలను తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజనాలలో నాణ్యతను తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్నటువంటి అన్ని ల్యాబ్‌లు కూడా తనిఖీ చేశారు. పాఠశాల వసతి గృహం తనిఖీ చేసి విద్యార్థులు సమస్యలను తెలుసుకున్నారు. చివరిగా పర్యవేక్షణగా అధికారులు ఎస్ఆర్పీ దాసు డిఆర్‌పిశ్రీను, వరహమూర్తి, విద్యార్థులు తల్లిదండ్రులతో, ఎస్ఎంపిసి ఛైర్మన్ శిష్టు భారతితో సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు.

## చినబంటుపల్లి యుపి స్కూల్లో సంక్రాంతి సంబరాలు



మెరకముడిదాం, జనవరి 9 ప్రభాతవార్త :

మండలంలో చినబంటపల్లి ఎంపియుపి స్కూల్లో ప్రదానోపాధ్యాయుడు ఆల్తి రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదానపాధ్యా యులు విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ బోగి మంటలు వేశారు. తదుపరి విద్యార్థినుల రంగవల్లులు వేశారు. కొంత మంది విద్యార్థులు తప్పిటగుళ్లు ప్రదర్శించారు. కొంతమంది విద్యార్థినులు ప్రదర్శించారు. కొంత మంది విద్యార్థినులు కోలాటం ప్రదర్శించారు. రాంబాబు మాస్టరు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురోగ్యాలు, భోగ బాగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు జి. అప్పలనాయుడు, ఆర్.నారాయణరావు, కె.శ్రీదేవి, కె.త్రివేణి, వి.మోహనరావు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



కొత్తవలస, జనవరి 9 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాల్నాఇ వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు అన్నారు. గురువారం కాలేజిలో ముందుగా సంక్రాంతి సంబరాలు కళాశాల విద్యార్థులతో ఆనందంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్‌రావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరిదీ అని కుల,మత బేదాలు లేకుండా అందరూ జరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకరరావు, అలాగే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రసాద్ పాల్గొనానరు. స్టూడెంట్స్, పేరెంట్స్ కూడా ఈ కార్యక్రమంలో బాగమయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది.

## తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు



గరుగుబిల్లి, జనవరి 9 ప్రభాతవార్త :

మండలంలోని తోటపల్లి గ్రామంలో పవిత్ర నాగావళి నది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండరామస్వామి వారి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం బుధవారం చేపట్టారు. శ్రీ వెంకేటశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయాల్లోని హుండీల్లో భక్తుల కానుకల రూపంలో నుంచి వచ్చిన ఆదాయాన్ని గ్రామపెద్దలు, దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహక అధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపారు. దాదాపు 72 రోజులకు గాను శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి మూడు లక్షల 61 వేల 594 రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీకోదండ రామస్వామి ఆలయం నుంచి 12,490 రూపాయలు ఆదాయం వచ్చిందనా న్నరు. పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయశాఖ కార్యాలయం నుంచి వచ్చిన బి.అప్పలనాయుడు పర్యవేక్షణలో హుండీలు లెక్కింపు చేపట్టామన్నారు. ఈ హుడీల లెక్కింపు కార క్రమంలో ఆలయ ప్రదాన అర్చకులు వి.వి. అప్పలచార్యులు, మార్కొండ పకీరునాయుడు, గరుగుబిల్లి పోలీస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చిన్నానరావు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీదర్ నాయుడు, పెదారపు పోలీరాజుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భోజన కార్యక్రమం



మక్కువ, జనవరి 9 ప్రభాతవార్త

మక్కువ మండలం శంబరలో శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆద్వర్యంలో ప్రతినెలా జరుగుతున్న ఏజెన్సీ ప్రాంతం నుంచి తనిఖీకి వచ్చిన గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్నం భోజనం మండల విద్యాశాఖాధిఆరి పంట సత్యనారాయణ ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజన పథకం ఆయనవంతు సహకారం అందించారని ఆయన తెలిపారు.

## ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే



రామభద్రపురం, జనవరి 9 ప్రభాతవార్త :

ప్రదాని మంత్రి మోడీ విశాఖ పర్యటనకు వచ్చిన సందర్భంలో నరేంద్రమోడీని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన కలిసి కృతజ్ఞులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తాత ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి ఆఖరి ముఖ్యమంత్రిగా జస్టిస్ పార్టీ తరపున పనిచేశారని, వారి మనవడిగా కూటమి ప్రభుత్వంలో పని చేయడంగా గర్వంగా ఉందన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రదాని మోడీ అందిస్తున్న సహకారానికి ఎమ్మెల్యే బేబినాయన ప్రత్యేక కృతజ్ఞులు తెలిపారు.

## సాయి సిద్దార్థలో రక్తదాన శిబిరం విజయవంతం



గజపతినగరం, జనవరి 9 ప్రభాతవార్త :

ప్రవాస భారతీయ దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక సాయిసిద్ధార్థ కళాశాలలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. గజపతినగరం ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మేత్రేయి పర్యవేక్షణలో 28 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. వీరి వద్ద నుంచి 55 యూనిట్లు రక్త పూతలను సేకరించారు. సాయి సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎస్.చంద్రశేఖర్ 45వ సారి రక్తదానం చేయడం విశేషం. సేకరించి రక్త నిల్వలను విజయనగరం సర్వజన ఆసుపత్రి రక్తనిధి కేంద్రానికి అందజేశారు. కరస్పాండెంట్ ఎస్.చంద్ర శేఖర్, డా.ఎస.పెద్దినాయుడు, ఎస్.శారద నాయుడు, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలపై నిరంతర పర్యవేక్షణ



పార్వతీపురం, జనవరి 9 ప్రభాతవార్త :

గర్భిణీలలో ఆరోగ్య సమస్యలు తలత్తెకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా పొగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు కె.ఆర్.బి.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అప్పుడే వైద్య పరీక్షలు పూర్తి చేసుకుని ఫీడర్ అంబులెన్ వాహనంలో ఇంటికి బయలుదేరుతున్న గర్బిణీతో మాట్లాడి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. మారుమూల మసిమండగ్రామానికి చేర్చుతున్నామని వాహన సిబ్బంది తెలిపారు. అనంతరం పిహెచ్‌సిలో గర్బిణీలకు వైద్యాధికారి వైద్య సిబ్బందది చేపడుతున్న ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు మాతశిశు సంరక్షణ కార్డులలో పరిశీలించారు. గత నెల నివేదికలు, ఆరోగ్య స్థితి వివరాలతో సరి చూశారు. రక్తహీనత గుర్తించిన గర్బిణీల్లో నెల నెలా హిమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని, ఎనీమియా ఎక్షన్ కమిటీలు పక్కగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రసవ సమయం నాటికి రక్తహీతన ఉండరాదని, అంగన్వాడీ, వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేసి గర్బిణీలు పోషకాహారం, ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలు సక్రమంగా తీసుకుంటున్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ టి. గణేష్ పట్నాయక్, ఆరోగ్యశాఖ డెమో యోగీశ్వరరెడ్డి, ఎస్.యు జ.ధనుంజయరావు సూపర్‌వైజర్స్, శోభ శారద వైద్య సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



లక్కవరపుకోట, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలో గురువారం వివిధ పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ముఖ్యంగా కొట్యాడ జడ్పీ హై స్కూల్లో ఎస్.ఎం.పద్మావతి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఏర్పాట్లు జరిగాయి. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు మస్తాబై ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. సంక్రాంతి ముగ్గులుతో బోగి మంటలతో అచ్చమైన సంక్రాంతిని విద్యార్థులకు పరిచయం చేశారు. పండుగల వల్ల కలిగే ఆనందాన్ని లాబాలను హెచ్.ఎం వివరించారు. పండుగల వల్ల కుటుంబ సభ్యులు ఎక్కడెక్కడో దూరాన ఉన్న వారు ఒకేచోట కలిపి అప్యాయతలు అనురాగాలను పంచుకోవాలని అనుకుంటారన్నారు. పండుగల వల్ల ఐకమత్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు అలరించాయి.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



చీపురుపల్లి, జనవరి 9 ప్రభాతవార్త

చీపురుపల్లి బాలుర ఉన్న పాఠశాలలో గురువారం నాడు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులతో కలిసి ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు కె.చంద్రశేఖర్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకొన్నారు. అదేవిధంగా ముగ్గురు పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో వేడుకగా సంక్రాంతి సంబరాలు



గజపతినగరం, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయి. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లల పోటీల్లో విద్యార్థులు రంగురంగుల ముగ్గుల వేసి పాఠశాల ప్రాంగణాన్ని అందంగా చేశారు. అలాగే బోగి మంట చుట్టూ గొబ్బెమ్మల ఆట పాటలతో అలరించారు. అలాగే మధుపాడలోని సాయి గౌతమి హైస్కూల్లో కూడా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు హరిదాసు వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సంబరాల్లో స్కూల్ కరస్పాండెంట్ ఎస్.ఎస్ నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విలువైన వస్తువులను ఇళ్లల్లో ఉంచరాదు



చీపురుపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో ఇళ్లలకు తాళాలు వేసి దూర ప్రాంతాలకు ప్రయాణాలు సాగించేవారు వారి ఇళ్లల్లో విలువైన బంగారం, నగదు, తదితర వస్తువులను ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావు అన్నారు. గురువారం నాడు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చీపురుపల్లి సర్కిల్ పరిధిలో సంక్రాంతి సెలవుల్లో భాగంగా దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకంఉటున్నామన్నారు. ప్రజలకు కూడా దొంగతనాల నివారణకు తమ వంతు సహకారం అందించాలన్నారు. సర్కిల్ పరిధిలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక బృందాలు గస్తీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేకించి శివరాల్లోలో ఒంటరిగా గల గృహ సముదాయాల యజమానులు పండుగ సెలవుల రీత్యా సుదూర ప్రాంతాలకు ప్రయాణాలు జరిపితే వారి పూర్తి సమాచారాన్ని స్థానిక పోలీస్టేషన్తో తెలియజేయాలన్నారు. అదేవిధంగా నగర శివరులలో ఒక్కో కుటుంబం నివసించే వారి వివరాలను కూడా స్థానిక స్టేషన్లో తెలియజేయాలన్నారు. దొంగతనాల నివారణలో భాగంగా ముందుస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రత్యేకించి సంక్రాంతి వేడుకల్లో భాగంగా కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. రహస్యంగా ఎక్కడైనా కోడిపందాలు పేకాట శిబిరాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఈ సందర్భంగా సిఐ కోరారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపైన, మైనర్లు వాహనాలు నడపడం పట్ల పోలీసులు బృందాల వారీగా తనిఖీలు న్విహిస్తారన్నారు. తనిఖీలలో పట్టుబడిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకంఉటామని ఈ సందర్భంగా సిఐ వివరించారు.

## స్టడీ మెటీరియల్ సద్వినియోగంతో సత్ఫలితాలు సాధించాలి



గరివిడి, జనవరి 9 ప్రభాతవార్త

యుటిఎఫ్ రూపొందించిన టెన్త్ స్టడీ మెటీరియల్ సద్వినియోగం ద్వారా పదోతరగతి విద్యార్థులు సత్ఫలితాలు సాదించాలని కాపుశంబాం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ప్రదానోపాధ్యాయులు డి.రాము సూచించారు. మండలంలోని కాపు శంబాం ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసిన ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్ ఉన్నతంగా మలచుకునేందుకు ఇష్టంగా చదివి కన్నవారి కలలు నిజం చేయాలన్నారు. మంచి మార్కులతో శతశాతం ఉత్తీర్ణతతో పాఠవాల ఖ్యాతి నిలపాలని ఆయన కోరారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కొమ్ము మోహన్ కృష్ణ స్టడీ మెటీరియల్‌కి అవసరమైన పైకాన్ని అందించారని హెచ్.ఎం రాము ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొమ్ము మోహన్ కృష్ణ, బి.పావని, శ్రీదేవి పద్మ, పార్వతి, సరస్వతి యుటిఎఫ్ నాయకులు గోపాలకృష్ణ, జనార్ధన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధి ఎఫ్ఎలకు పలు అంశాలపై శిక్షణ

గరుగుబిల్లి, జనవరి 9 ప్రభాతవార్త :

మహాత్మాగాంధీ జాతియ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు కనీస వేతనం 300 రూపాయలు గిట్టుబాటు అయ్యేలా క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు ఆయా గ్రామ పంచాయతీల్లో క్షేత్రసహాయకులు అక్కడ పరిస్థితులకు అనుగుణంగా పనులు చేయించడం జరుగుతుండేది. అయితే గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనులే మళ్ళీ చేపడుతుండటంతో ప్రయోజనం లేదని బావించి రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఇక నుంచి ముందుగా తెలియజేసిన పనులు మాత్రమే చేపట్టాల్సి ఉందని ఉపాధి హామీ పథకం అదికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సహాయకులు, సాంకేతిక సహాయకులతో పాటు, మేట్‌లు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాద్ వెల్లడించారు.

## వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు



కురుపాం, జనవరి 9 ప్రభాతవార్త :


వ్యక్తిత్వం వికాసం కెరీర్ గైడెన్స్ మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు, విద్యార్థులకు నోటుబుక్స్, పైన్స్ వితరణ సెట్విజ్ సహకారంతో ఎస్.సొసైటీ ఆధ్వర్యంలో కురుపాం బిసీ వెల్ఫేర్ గురకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్‌గైడెన్స్ డ్రగ్స్, మాదక ద్రవ్యాలు నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ అద్యక్షత వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంఇ ఆసిరయ్య, లక్ష్మి ఎస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్స్ ద్వారా కేవలం విద్య,విజ్ఞానం మాత్రమే ఉపయోగించాలని అవసరమైన అన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. పదోతరగతి చదువుతున్న విద్యార్థులు వత్తిడికి దూరంగా ఉండి పరీక్షలకు సన్నద్దం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు పాతిమా, వార్డెన్, సిబ్బంది హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్‌లు పంపిణీ చేశారు.

## 2025-26 ఆర్థిక సంవత్సరానికి 497.96 కోట్లు అంచనా బడ్జెట్



విజయనగరం, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి :

2025-26 ఆర్థిక సంవత్సరానికి 497.96 కోట్ల అంచనా బడ్జెట్‌ను జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్ 496.35 కోట్ల రూపాయలకు కూడా ఆమోదం తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. బడ్జెట్ ఆమోదం అనంతరం పలు అంశాలపై తీర్మానాలు చేశారు. శాఖలవారీ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతాంగానికి సాగునీరందించే ఉద్దేశ్యంతో జిల్లాలో జలాశయాలు నిర్మాణానికి కృషి చేసిన వమానీయుల పేర్లను పెట్టుకుని బావి తరాలకు వారి సేవలను గుర్తుండేలా చేయడం గొప్ప విషయమన్నారు. ఆయా జలాశయాల వద్ద వారి గ్రహాలను కూడా నిర్మించి పార్కులను ఏర్పాటు చేస్తే వారికి సముచితమైన గర్తింపునిచ్చినట్లవుతుందని తెలిపారు. తోటపల్లి ప్రాజెక్టుకు సర్దార్ గౌతు లచ్చన్న పేరు, జంఝావతికి వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు పేరును మడ్డువలసకు గొర్లె శ్రీరాములునాయుడు పేరు, తాటిపూడికి గొర్రిపాటి బుచ్చి అప్పారావు, పేరు పెట్టడం జరిగిందన్నారు. నిధులు అవసరమైన జిల్లా పరిషత్ నుంచి సమకూర్చడం జరుగుతుందని ఆ మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు డాక్టర్ సురేష్‌కుమార్, ఇందుకూరి రఘురాజు, జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ రెండు జిల్లాలకు చెందిన అధికారులు, ఎంపిటిసి, జడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.





## తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న టీడీపీ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పి.అశోక్‌గజపతిరాజు, ఎమ్మెల్యే పి.అదితి గజపతిరాజు

విజయనగరం, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి :

టీడీపీ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పి.అశోక్‌గజపతిరాజు, ఎమ్మెల్యే పి.అదితి గజపతిరాజు గురువారం లక్ష రూపాయలు ఆన్‌లైన్‌లో చెల్లించి తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వంను తీసుకోవడం జరిగింది.

## తలకు గాయంతో మృతి చెందిన యువకుడు

లక్కవరపుకోట, జనవరి 9 ప్రభాతవార్త :

మండలంలోని మార్లపల్లిలో ఈ నెల 7వ తేదీన లెక్కల కనక అనే యువకుడు అనారోగ్యం కారణంగా కొంత కాలంగా ఇంటి వద్దే చికిత్స పొందుతూ 7వ తేదీ ఉదయం ముఖం కడుక్కుంటున్న సమయంలో కళ్లు తిరిగి కింద పడిపోగా తలకు గాయం కావడంతో ఎస్.కోట సి.హెచ్‌సికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయనగరం అక్కడి నుంచి కేజిహెచ్‌కి తరలించగా గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎల్ .కోట ఎస్.ఐ నవీన్‌పడాల్ తెలిపారు. తల్లి లెక్కల రామలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని ఎస్.ఐ తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank
పూల్‌బాగ్ (బ్రాంచ్ 8480)
పూల్‌బాగ్, విజయనగరం జిల్లా,
ఎపి-535002. ఫోన్: 8331015676

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) M/s. పర్ఫెక్ట్ బైండ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు: శ్రీమతి. మిడతాన పావని, డి.నెం. 7-21/A1, చింతలదిమ్మ, ఆరాధనపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535183.
2). మిడతాన పావని (యజమానురాలు), తండ్రి: ఎమ్.ఈశ్వరరావు, డి.నెం. 1-205, చిన్న వీధి, భీమాలీ, కొత్తవలస మండలం, విజయనగరం,ఆంధ్రప్రదేశ్-535240. 3). చిటిమిరెడ్డి మహేష్ (హామీదారు), తండ్రి: చిటిమిరెడ్డి సూర్యనారాయణ, రాజీవ్ నగర్, కొత్తవలస మండలం, విజయనగరం-535183.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత M/s. పర్ఫెక్ట్ బైండ్స్, ప్రొప్రయిటర్ మిడతాన పావని మరియు చిటిమిరెడ్డి మహేష్ (హామీదారు), తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ.97,16,437.71 (అక్షరాల తొంభై ఏడు లక్షల పదహారు వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు మరియు డెబ్బై ఒక్క పైసలు ) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 29.07.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తేది. 08.10.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.14.10.2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు చెల్లించవలిసిన బకాయి రూ.97,16,437.71 (అక్షరాల తొంభై ఏడు లక్షల పదహారు వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు మరియు డెబ్బై ఒక్క పైసలు) తేది 29.07.2024 నాటికి + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసి చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. మొత్తంను ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు వేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02-01-2025, ప్రదేశం:విజయనగరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# శభాష్ ఎన్ఇఆర్ ... భుజం తట్టి అభినందించిన ప్రధాని మోదీ



రణస్థలం, జనవరి 9 ప్రభాతవార్త

విశాఖ పర్యటనకు విచ్చేసిన ప్రధాని నరేంద్రమోదీకి ఆంధ్ర యూనివర్శిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్ సభా వేదిక వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఇఆర్ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధాని మోదీతో ప్రత్యేకంగా ప్రస్తావించడంతో ఎన్ఇఆర్‌ను భుజం తట్టి నరేంద్రమోదీ అభినందించారు.

# సూర్య స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

రణస్థలం, జనవరి 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సూర్య స్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించాలన్నారు. పలు వేషధారణలతో అలరించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, వేలిచేటి సురేష్, స్కూల్ ప్రిన్సిపాల్ గురాల సత్యవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొండములగాం మోడల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



రణస్థలం, జనవరి 9ప్రభాతవార్త

మండలంలోని కొండములగాం ఆదర్శ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల విద్యాశాఖాధికారిణి లావణ్య హాజరయ్యారు. స్కూల్ ఆవరణలో భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, రంగురంగుల రంగవల్లులు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి కృష్ణ, టి ప్రసాద్, పి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# బూరాడలో రేషన్ డిపోను ఎస్సీ కులానికి కేటాయించాలి

రాజాం/రేగిడి, జనవరి 9 ప్రభాతవార్త



రేగిడి ఆముదాలవలస మండల పరిధిలో ఉన్న బూరాడ గ్రామంలో రెండు రేషన్ డిపోలను కేటాయించగా అందులో ఒక డిపోను వెనుకబడిన (బిసి) వర్గానికి కేటాయించగా మరొక రేషన్ డిపోను ఈడబ్ల్యుఎస్ కేటగిరికి కేటాయించారు. అయితే జనాభా ప్రాతిపదికన గ్రామంలో బీసీలు తర్వాత అధిక మొత్తంలో షెడ్యూల్ కులాలు (ఎస్సీ) మాత్రమే ఉన్నారని, కావున మిగిలిన రేషన్ డిపోను ఎస్సీ కులానికి కేటాయించవల్సిందిగా మండల దళిత జేఏసీ అధ్యక్షుడు తేగల మోహనరావు, తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేతు శంకరరావు, గ్రామంలో ఉన్న ఎస్సీ కులాల నాయకులు కోరుతున్నారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



రాజాం, జనవరి 9 ప్రభాతవార్త

వార్త క్యాలెండర్‌ను రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గంలో ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సంవత్సరంలో శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సంవత్సరంలో ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిలా పని చేస్తూ ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ప్రజలు సమస్యలను నెరవేర్చడంలో వార్తాపత్రికలు, మీడియా పని చేస్తుందని తెలిపారు. అదే విధంగా వార్త పత్రిక ప్రభుత్వాలకు అతీతంగా వార్తలను ప్రచురింపజేయడంలో బాగా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాం పట్టణం వైసీపీ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బండి నరసింహులు, మండల అధ్యక్షులు లావేటి సులోచన, రాజగోపాల్ నాయుడు, మిగతా వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కోటబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త




పాఠశాలలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎల్‌వి ప్రతాప్ అన్నారు. ఆయన గురువారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో మండలంలో గల 106 పాఠశాలలకు సంబంధించిన మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచే మెటీరియల్, లిక్విడ్‌లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు సందర్భంగా పాఠశాలలు, వాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను సూచించారు.

# క్షేత్ర సహాయకులు పనులపై అవగాహన కలిగి ఉండాలి



కోటబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహించబోయే పనులపై క్షేత్రసహాయకులు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని స్థానిక ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల క్షేత్రసహాయకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గుర్తించిన పనులు వాటి సంబంధించిన నిధులు, కొలతలపై అవగాహన కలిగి ఉండాలని కూలీలకు 100 రోజులు పనులు కల్పిస్తూ నిర్వహించే పనుల్లో నాణ్యత, కొలతలపై అవగాహన కలిగి ఉండాలని కూలీలకు 100 రోజులు పనులు కల్పిస్తూ నిర్వహించే పనుల్లో నాణ్యత, కొలతలు ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే ఏపీడీ శైలజ మాట్లాడుతూ పనులు జరుగుతున్నప్పుడు క్షేత్ర సహాయకులు వేతనదారులకు మారుతున్న సాంకేతకను ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌ఆర్ వై.వి.రమణ, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి ఏపీఓలు జి.హరిప్రసాద్, పి.నర్సింహమూర్తి, ఈసీలు టి.రాంబాబు, యు.ధర్మారావుతో పాటు సాంకేతిక సహాయకులు ఉన్నారు.



**జాలారిపాలెంకు చెందిన రైతు ఎస్.ప్రసాద్‌కు చెందిన చూడి ఆవు పంట పొలాల్లో విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. 50వేల రూపాయలు విలువ చేసే ఆవు మరికొద్ది రోజుల్లో పాలుతో పాటు ఆదాయం వస్తుందని ఆశించిన సమయంలో ఈ ఘటన జరిగింది.**
**ప్రభాతవార్త-కవిటి:**

# లోతుగెడ్డ ఆధ్వర్యంలో ముమ్మరంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు



కొత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త

స్థానిక తెదేపా నేత ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో గురువారం శరవేగంగా పలు సీసీ రోడ్లు పనులు నిర్మాణం జరుగుతు న్నాయి. కొత్తూరులో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో దేవాంగులవీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. అదే విధంగా మండల పరిషత్ నిధులతో కర్లెమ్మ పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ సిమెంట్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. మండల పరిషత్ ఉపాధ్యక్షులు, స్థానిక తెదేపా నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, లోతుగెడ్డ లక్ష్మీనారాయణనాయుడు, కర్లెమ్మ పంచాయతీ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ నాయుడు, కర్లెమ్మ పంచాయతీ మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణ, వైశ్యరాజు తిరుమల, వైశ్యరాజు వెంకటరాజు, లోతుగెడ్డ పవన్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో తయారీ టెక్నాలజీ ప్రావీణ్య ప్రదర్శన

టెక్కలి, జనవరి 9 ప్రభాతవార్త

భారతదేశంలో తయారీ వ్యవస్థ ప్రాముఖ్యమైన పురోగతిని అనుభవిస్తోంది. ఇది భవిష్యత్తును ఆకృతులు చేస్తున్న అధునాతన టెక్నాలజీలతో ప్రయోజనపడుతోంది. ఐఎంటీఈఎక్స్ 2025, టూల్‌టెక్ 2025, డిజిటల్ మానుఫ్యాక్చరింగ్ 2025, 23 నుంచి 29 జనవరి 2025 వరకు బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ (బిఐఈసీ)లో జరుగనుంది. ఈ కార్యక్రమం పరిశ్రమ నాయకులు మరియు టెక్నాలజీ అభిరుచి గల వారి కోసం అత్యుత్తమ వేదికను అందిస్తుంది. అక్కడ వారు మెషిన్ టూల్ పరిశ్రమలోని తాజా అభివృద్ధులను అనుభవించగలరు.

# పండుగల సందర్భంగా జీ తెలుగు ప్రత్యేక కార్యక్రమాలు

గార, జనవరి 9 ప్రభాతవార్త

జీ తెలుగు ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రమాలతో వినోదం పంచేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో విక్టరీ వెంకటేష్ అతిథిగా సంక్రాంతి సంబరాలను 'సంక్రాంతి సబంరాలకు వస్తున్నాం' ఈవెంట్‌తో వైభవంగా నిర్వహించిందని, ఈ కార్యక్రమాన్ని జనవరి 11 శనివారం సాయంత్రం 6 గంటలకు, పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జనవరి 12 ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు, సంక్రాంతి సంబరాలు ఫైర్‌వైస్ వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమం జనవరి 13 సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుందని అన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



సీతంపేట, జనవరి 9 ప్రభాతవార్త

పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు గురువారం హడ్డుబంగి గ్రామంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతంపేట జనసేన పార్టీ మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలకు సంబంధించి గ్రామస్థాయిలో కార్యకర్తల బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే జయకృష్ణ కృషితో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుండంగి శ్రీకాంత్, నిమ్మక ఉపేంద్ర, నిమ్మక కోటి, రాజారావు, ఉపసర్పంచ్, కుమార్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్విజ్ విజేత హరిపురం : ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్



కవిటి, జనవరి 9 ప్రభాతవార్త

జిల్లాస్థాయి క్విజ్ విజేతగా హరిపురం జెడ్పీహెచ్ఎస్ నిలవడం ఎంతో ఆనందదాయకమని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. బుధవారం వరక పంచాయతీ నర్తుపుట్టుగ గ్రామంలో జరిగిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను హరిపురం, బొరివంక, కవిటి, ఒరియా, పాఠశాలలు కైవసం చేసుకున్నవి. ఈ బహుమతులను కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి రాజు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, డాక్టర్ కృష్ణారావు, సర్పంచ్ బద్రి ప్రకాష్, సర్పంచ్ ప్రతినిధి శ్రీకాంత్ పురియా చేతుల మీదుగా అందించారు. ఈ బహుమతులను నర్తు కోదండరావు, నర్తు శివప్రసాద్, నర్తు వామనమూర్తి, ఎస్ఎస్ఆర్ యూత్ ఆర్థిక సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దట్టి అజయ్, గ్రామపెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాలు

కవిటి, జనవరి 9 ప్రభాతవార్త

తెలుగు లోగిళ్లలో సంక్రాంతి అందరూ బంధువులు కలిసి ఆత్మీయంగా జరుపుకునే పండుగని, ఈ సంక్రాంతి ఆనందంగా జరుపుకోవాలని పిల్లలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట ప్రధానోపాధ్యాయులు జి.శాంతి అన్నారు. పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినిలు రంగవల్లికలతో సంక్రాంతికి స్వాగతం పలికారు. భోగి మంటలు ఏర్పాటు చేసి మన సాంప్రదాయం కోసం చక్కగా వివరించారు. పిల్లలు కోలాటం ఆడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కింజరాపు రామకృష్ణ, అప్పలరాజు, సింహాచలం, మొర్రి గోపి, కృష్ణ, నాగమణి పాల్గొన్నారు.



# శ్రీవిజ్ఞాన్‌లో సంక్రాంతి సంబరాలు

కంచిలి, జనవరి 9 ప్రభాతవార్త

శ్రీవిజ్ఞాన్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ చిగురువలస ఉమా, ఆదినారాయణ, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ సంక్రాంతి సంబరాలను పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులతో వివిధ వేషధారణలు, సంస్కృతి, సంప్రదాయాలతో భోగి మంట, హరిదాసు జానపద నృత్యాలు, బొమ్మల కొలువు, సంక్రాంతి పిండివంటలు చేయించారు. ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు పాఠశాలను సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా పాల్గొని తమ చిన్నారులు చేసిన వేషధారణలకు మంత్ర ముగ్ధులయ్యారు.

# ఉదయం 3 గంటల నుంచి స్వామి వారి దర్శనం



సీతంపేట, జనవరి 9 ప్రభాతవార్త

ఈ నెల 10 శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవెంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రం సీతంపేట ఆలయంలో ఉదయం 3 గంటల నుంచి స్వామి వారి దర్శనంకు భక్తులకు అనుమతించడం జరుగుతుందని ఆలయ ఇన్‌స్పెక్టర్ రాంబాబు గురువారం తెలిపారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఉదయం 3 గంటల ఉంచి 6 గంటల్లోగా స్వామి వారిని దర్శించుకోవచ్చు అన్నారు. ఇప్పటికే భక్తులు దర్శనాలు దృష్టిలో పెట్టుకుని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# దశుమంతపురం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



వీరఘట్టం, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని దశుమంతపురం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలను అరటి చెట్లు, మామిడి ఆకులు, చెరుకులు గొబ్బెమ్మలు, రంగు రంగుల ముగ్గులతో అందంగా అలంకరించారు. మూడు రోజులు నిర్వహించిన పండుగలో భాగంగా మొదటి రోజు భోగి మంటలు వేసి మంటలు చుట్టూ ఉపాధ్యాయులు విద్యార్థులు నృత్యాలు చేశారు. భోగి పళ్లు పోశారు. రెండో రోజు సంక్రాంతి పండుగలో భాగంగా పొంగలి తయారు చేసి విద్యార్థులు నృత్యాలు చేశారు. మూడో రోజు కనుమ సందర్భంగా పశువులను పూజించి గాలిపటాలను ఎగురవేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలిపి సాంప్రదాయ దుస్తులతో సంయుక్తంగా భోజనాలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ప్రసాద్, పైడి రాజు, రామకృష్ణారావు, నాగేశ్వరరావు, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# దండుగోపాలపురం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



సంతబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త

దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంతో నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుగు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ఆవరణ అంతా మామిడి తోరణాలతో, రంగు రంగుల రంగవల్లికలతో తీర్చిదిద్దారు. విద్యార్థులు వేసిన హరిదాసు, జంగమయ్య, సోదమ్మ వేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చెరుకుగడలతో, కొత్తకుండలో పాలు పొంగించడం, గొబ్బెమ్మలు, భోగి మంటలతో కోలాహలంగా పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థినిలు సంక్రాంతి, గొబ్బెమ్మ పాటలకు నృత్యప్రదర్శనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు కె.చైతన్య మాట్లాడుతూ మన తెలుగు ఆచార సాంప్రదాయాలను తెలియజెప్పే ఇటువంటి పండుగలను జరపడం ద్వారా విద్యార్థులకు పండగల ప్రాముఖ్యతను తెలియజెప్పాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మిపార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు, దయాసాగర్ పాల్గొన్నారు.


శ్రీకాకుళం వార్త



కెనరా బ్యాంక్ Canara Bank
శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్ (1837)
చందర్ మహల్ దగ్గర, గ్రాండ్ ట్రంక్ రోడ్డు, శ్రీకాకుళం-532001. ఫోన్: 08942-220461

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1). మెస్సర్స్ ఎమ్‌విఆర్ మిల్క్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్: శ్రీ మాత ధనుంజయరావు, తండ్రి: శ్రీనివాసరావు, డి.నెం.1-43, యర్రవరం గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా-532407. (ఋణగ్రహీత). (2). శ్రీమతి రౌతు నిర్మల, తండ్రి: సోంబాబు, అక్కయ్యపాలెం, రణస్థలం, శ్రీకాకుళం జిల్లా-532409 (హామీదారు).
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ మెస్సర్స్ ఎమ్‌విఆర్ మిల్క్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్: శ్రీ మాత ధనుంజయరావు, మరియు శ్రీమతి రౌతు నిర్మల (సహ ఋణగ్రహీత) వారిని బకాయి రూ.24,86,566.68 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, శ్రీకాకుళం బ్రాంచ్ అధీకృత అధికారి తేది 05.12.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 17-02-2023న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.22-02-2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 05.12.2022 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.24,86,566.68 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02.01.2025, ప్రదేశం:శ్రీకాకుళం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
నరసన్నపేట బ్రాంచ్, వార్డు నెం.7, సిటిజ ఆఫీసు పరియా, మెయిన్ రోడ్డు, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా-532421, ఆంధ్రప్రదేశ్.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1). M/s. మెస్సర్స్. గ్లోరియస్ లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీ (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్: జుట్టు కోమలి, భర్త: రమేష్, ఖాన్ షానోబ్ పేట, మొబగాం పంచాయతీ, నరసన్నపేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532421.
2). జుట్టు కోమలి (యజమానురాలు), భర్త: రమేష్, డి.నెం. 4-40, ఖాన్ షానోబ్ పేట, మొబగాం పంచాయతీ, పొలకి మండలం, నరసన్నపేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532421.
3). మెండ రమేష్ (హామీదారు), తండ్రి: ఎమ్. రమణ, డి.నెం. 4-40, ఖాన్ షానోబ్ పేట, మొబగాం పంచాయతీ, పొలకి మండలం, నరసన్నపేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532421.
4). మెండ రమణ (హామీదారు), తండ్రి: రాములు, డి.నెం. 4-40, ఖాన్ షానోబ్ పేట, మొబగాం పంచాయతీ, పొలకి మండలం, నరసన్నపేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532421.
డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ మెస్సర్స్. గ్లోరియస్ లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీ, ప్రొప్రయిటర్: జుట్టు కోమలి, శ్రీ మెండ రమేష్ (హామీదారు) మరియు శ్రీ మెండ రమణ (హామీదారు) వారిని బకాయి రూ. 47,30,265.47 (అక్షరాల నలభై ఏడు లక్షల ముప్పై వేల రెండు వందల అరవై ఐదు రూపాయలు మరియు నలభై ఏడు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది 01.10.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 07.12.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.10.12.2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 01.10.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 47,30,265.47 (అక్షరాల నలభై ఏడు లక్షల ముప్పై వేల రెండు వందల అరవై ఐదు రూపాయలు మరియు నలభై ఏడు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

కెనరా బ్యాంక్ Canara Bank
ఇప్పిలి బ్రాంచ్ (13566)
డి.నెం. 1-366, రాజా వీధి, శ్రీకాకుళం-532401. ఫోన్: 8332959670

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: శ్రీమతి సత్యవరపు సరస్వతి, భర్త : బాలకృష్ణ రావు, బ్లాక్-D, ఫ్లాట్ నెం.9, భవానీ నగర్, డిసిసిబితా కాలనీ, నేర ఇందు బ్యూటీ క్లినిక్ పార్లర్, ఎయిమ్స్ జూనియర్ కాలేజ్, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ – 532001.
సహ ఋణగ్రహీత (మరణించినారు): సత్యవరపు బాలకృష్ణ రావు, తండ్రి: సూర్యరావు, బ్లాక్-D, ఫ్లాట్ నెం.9, భవానీ నగర్, డిసిసిబితా కాలనీ, నేర ఇందు బ్యూటీ క్లినిక్ పార్లర్, ఎయిమ్స్ జూనియర్ కాలేజ్, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ – 532001.
సత్యవరపు బాలకృష్ణ రావు యొక్క చట్టబద్ధమైన వారసులు : (1). సత్యవరపు నాగేంద్ర, తండ్రి: సత్యవరపు బాలకృష్ణ రావు, బ్లాక్-D, ఫ్లాట్ నెం.9, భవానీ నగర్, డిసిసిబితా కాలనీ, నేర ఇందు బ్యూటీ క్లినిక్ పార్లర్, ఎయిమ్స్ జూనియర్ కాలేజ్, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ –532001. (2). సత్యవరపు దేవేంద్ర, తండ్రి: సత్యవరపు బాలకృష్ణ రావు, బ్లాక్-D, ఫ్లాట్ నెం.9, భవానీ నగర్, డిసిసిబితా కాలనీ, నేర ఇందు బ్యూటీ క్లినిక్ పార్లర్, ఎయిమ్స్ జూనియర్ కాలేజ్, వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ – 532001.
డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ శ్రీమతి సత్యవరపు సరస్వతి మరియు (లేటు) శ్రీ సత్యవరపు బాలకృష్ణ రావు వారిని బకాయి రూ.26,59,804.52 (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు మరియు యాభై రెండు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది 10.10.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 19.12.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది హన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.22.12.2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 10.10.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.26,59,804.52 (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు మరియు యాభై రెండు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

# 'బూమరాంగ్' టెర్రిఫిక్ ఫస్ట్ లుక్

పలు భాషలలో 34 చిత్రాలకు డీవోపీగా పనిచేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆండ్రూ బాబు, అను ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, లీవ్3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేష్, డా. ప్రవీణ్ రెడ్డి వూట్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సితార ఫిల్మ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్‌ని నిర్వహిస్తోంది. ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌ను విక్టరీ వెంకటేష్ లాంచ్ చేశారు. బూమరాంగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం కర్మ ఇతివృత్తాన్ని రెండు సమాంతర కథాంశాలతో ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. ఈ టెర్రిఫిక్ ఫస్ట్ లుక్‌లో అను ఇమ్మాన్యుయేల్ షాక్ స్థితిలో, ఆమె




తల నుండి రక్తం కారుతూ, క్రిమినల్ మాన్షన్‌లో వెంబడిస్తున్నట్లు చూపిస్తుంది. ఈ చిల్లింగ్ ఎట్మాస్పియర్ కుక్కలు, నిర్జీవ శరీరాల ప్రెజెన్స్ మరింత ఉత్కంఠను పెంచుతుంది. లండన్‌లోని బ్రెత్ టేకింగ్ ప్రదేశాలలో చిత్రీకరించబడిన బూమరాంగ్, ఒక అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ఆండ్రూ బాబు సినిమాటోగ్రఫీ కూడా అందిస్తున్నారు, అనుప్ రూబెన్స్ సంగీతం సమకూర్చారు. కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటర్, డీఆర్‌కె కిరణ్ ఆర్ట్ డైరెక్టర్. తారాగణం: అను ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి, వైవా హర్ష, వెన్నెల కిషోర్, ఎస్ నివాసిని, షాని సాల్మన్, మహేంద్ర తదితరులు. సాంకేతిక సిబ్బంది: ఫిల్మ్ ప్రొడక్షన్ కంపెనీ: బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్, నిర్మాతలు: లండన్ గణేష్, డా. ప్రవీణ్ రెడ్డి వూట్ల, లైన్ ప్రొడక్షన్స్: సితార ఫిల్మ్స్ లిమిటెడ్ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: ఆండ్రూ బాబు, సంగీతం: అనూప్ రూబెన్స్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వ రరావు, ఆర్ట్ డైరెక్టర్: డిఆర్‌కె కిరణ్, సాహిత్యం: రామజోగయ్య శాస్త్రి, శ్రీమణి, కృష్ణ.

# 'నిన్ను నన్ను కన్న ఆడదిరా' సాంగ్

ఇక్కడికి అతిథిగా వచ్చిన సీతక్కకి, మీడియాకి నా నమస్కారం. ఈపాట చేయడానికి ముఖ్య కారణం మనం ప్రస్తుతం బయట చూస్తున్న పరిస్థితులు. కేన్సర్ కంటే దారుణంగా వ్యాపిస్తుంది ఈ రేప్ అనే వ్యాధి. నాకు ఈ పాట వినగానే యమలీల సినిమాలో పాట గుర్తొచ్చింది. దర్శకుడు రమణా రెడ్డి ఇక్కడ నుండి అమెరికా వెళ్లి మన దేశానికి ఏమైనా చేయలని అనుకుని తిరిగి వచ్చి ముందుగా ఈ పాటతో మొదలు పెట్టాడు. పాట విన్న వెంటనే నేను ఈ పాటని మన రాష్ట్రానికి, ఆడవారికి డెడికేట్ చేయాలి అనుకున్నాము. ఈ పాట పూర్తిగా అన్ని ఛానల్స్, ఆడియో కంపెనీలకు ఉచితం. కేవలం మంచి అనేది అందరికీ వెళ్ళాలి అనే ఉద్దేశంతో చేశాం. ఈ పాట మూడు మతాల వారు ఒక మెసేజ్‌తో ఇస్తే బాగ వెళ్తుంది అని ఈ విధంగా షూట్ చేయడం జరిగింది. అలాగే ఈ పాటలో నటించేందుకు ముంబై నుండి వచ్చినందుకు హీరోయిన్ కామ్నాకి ధన్యవాదాలు. నా సోదరి సమానురాలు సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు. సీతక్క మాట్లాడుతూ, ఒక అద్భుతమైన ఆలోచనతో సమాజంలో జరిగే దురాభిప్రాయంతో ఉన్న ఈ పని చేయకూడదు అనే ఉద్దేశంతో వచ్చిన అందరికీ కృతజ్ఞతలు. రమణ రెడ్డికి, ఆలీకి, చిన్న వయస్సులో పెద్ద బాధ్యత కలిగిన కామ్నాకి కృతజ్ఞతలు. కామంతో కళ్ళు మూసుకునిపోయి మృగంలా ప్రవర్తించే వారిలో మార్పు రావాలి. కులం, మతం, వృత్తితో సంబంధం లేకుండా అత్యాచారాలు జరుగుతున్నాయి. స్నేహితుడు అని నమ్మి వచ్చిన వారిని, వయస్సుతో సంబంధం లేకుండా అలాంటి అత్యాచారాలు చేస్తున్నారు. ఇప్పటికే దీనిని అరికట్టడానికి ప్రభుత్వం తరుపున ప్రయత్నం చేస్తున్న సమయంలో ఈ పాట ఒక మంచి తొలి అడుగులా కనిపిస్తుంది. అత్యాచారం చేసే వారి వల్ల వారి సొంత కుటుంబం కూడా ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాటలు వల్ల సమాజానికి మార్పు రావడానికి చాలా వేగంగా ప్రజలలోకి వెళ్తుంది. ఈ పాట అందరిలో మార్పును



తీసుకొస్తుంది అని కోరుకుంటున్నాను. ప్రజలందరికీ ఈ పాట వెళ్లేవిధంగా సహాయపడాలి. అలాగే చివరిగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. నిను నన్ను కన్న ఆడదిరా దర్శకుడు నిర్మాత రమణారెడ్డి మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన మంత్రి సీతక్కకి, నటుడు ఆలీకి, నటి కామ్నాకి, మీడియా వారికి పేరుపేరునా నా నమస్కారం. ఈ పాట సమాజానికి మంచి చేసే విధంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్కే న్యూస్ అధినేత బొల్లా రామకృష్ణ, నటుడు శ్రీనివాస్, నటి మంజులలతో పాటు శ్రీమతి జుబేదా ఆలీ తదితరులు.



# 'గాంధీ తాత చెట్టు' ట్రైలర్!

దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. జనవరి 24న చిత్రం ప్రపంచ వ్యాప్తం గా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను సూపర్‌స్టార్, ప్రిన్స్ మహేష్‌బాబు తన సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. గాంధీ తాత చెట్టు ట్రైలర్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. అందరి మనసులను హత్తుకునే సినిమాలా ఇది అనిపిస్తుంది. సుకృతికి మరియు ఈ సినిమా టీమ్ అందరికి నా అభినందనలు అంటూ ప్రిన్స్ మహేష్‌బాబు తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశా డు. ట్రైలర్ చూస్తుంటే గాంధీ పేరు పెట్టుకున్న ఓ అమ్మాయి.. ఆయన బాటను, సిద్దాంతాలను అనుసరిస్తూ, తన తాతకుఇష్టమైన చెట్టును, తన ఊరును ఎలా రక్షించుకుంది అనే కథాంశంతో సినిమా తెరకెక్కినట్లుగాతెలుస్తుంది. గాంధీగా సుకుమార్, కుమార్తె సుకృతి వేణి ఈ సినిమాలో నటించారు.

# 24న 'హత్య' విడుదల

ప్రస్తుతం థ్రిల్లర్ జానర్ చిత్రాలకు మంచి డిమాండ్ ఉందన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే 'మధ' అంటూ సైకలాజికల్ థ్రిల్లర్‌తో అందరినీ మెప్పించిన శ్రీ విద్య బసవ 'హత్య' అనే మరో థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం జనవరి 24న రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ సినిమాను మహాకాళ్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. గురువారం ఈ మూవీ టీజర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ప్రముఖ నటుడు రవివర్మ చేతుల మీదుగా టీజర్ విడుదలైంది. ఈ సందర్భంగా, చిత్ర దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ నా తొలి చిత్రం మధ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లిన మీడియాకు, ఆదరించిన అందరికీ ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఐదేళ్ల తర్వాత ఇప్పుడు నేను హత్య సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను అన్నారు. నటుడు రవివర్మ మాట్లాడుతూ, నటుడిగా ముందు నుంచి వైవిధ్యమైన సినిమాలు చేయటానికే ప్రాధాన్యమిస్తూ వచ్చాను. అందుకనే ప్రేక్షకుల ఆదరణ ఇప్పటి వరకు దక్కుతుంది. మధ సినిమా టీజర్ చూడగానే నేను శ్రీవిద్యకు కాల్ చేశాను. నేను కూడా సినిమాలో భాగం అవుతానని అన్నాను. చాలా చిన్న పాత్ర ఉందని చెప్పింది. నాకు నేనుగా వెళ్లి ఆ సినిమాలో యాక్ట్ చేశాను. అప్పుడు ఆమెతో ప్రారంభమైన ఆ జర్నీ ఇప్పుడు ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించేలా



చేసింది అన్నారు. నటి పూజా రామచంద్రన్ మాట్లాడుతూ, నాకు కొడుకు పుట్టిన తర్వాత నటించిన తొలి సినిమాఇది. చాలా మంది నాకు సినిమాలు ఆఫర్ చేసిన నో చెబుతూ వచ్చాను. అయితే విద్యతో మాట్లాడిన తర్వాత ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్ కాకపోయినా తప్పకుండా చేస్తానని చెప్పి మరీ యాక్ట్‌చేశాను. నాది కీ రోల్. సినిమానంత మార్చేసేచాలా ముఖ్యమైన పాత్రలో నటించాను. చాలా కాలం తర్వాత హత్య వంటి డిఫరెంట్ మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ శ్రీవిద్యకి థాంక్‌అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ నరేష్ కుమారన్.పి మాట్లాడుతూ, శ్రీవిద్య బసవ మంచి టాలెంటెడ్ డైరెక్టర్. ఏదీ ఒక పట్టాన ఒప్పుకోదు. కావాల్సిన ఔట్‌పుట్‌ను రాబట్టుకుంటుంది. రవివర్మగారికి, పూజా రామచంద్రన్, ధన్య బాలకృష్ణకి థాంక్స్. ఎడిటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, మా డైరెక్టర్ శ్రీవిద్య బోల్డ్ డైరెక్టర్. బోల్డ్ డిసిషన్స్ తీసుకుంటారు. ఆమెకథను హ్యాండిల్ చేసిన విధానం ఎంతో ఎంగేజింగ్‌గా ఉంది. ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది.




# కథను నమ్ముకునే 'తల్లి మనసు' తీశాం..

మంచి కథే సినిమాకు ప్రాణం. మొదట్నుంచి ఆ కథను నమ్ము కునే నేను సినిమాలను తీశాను.. తల్లి మనసు సినిమా కూడా ఇంటిల్లిపాది చేసే విధంగా చక్కగా రూపుదిద్దుకుంది అని చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య స్పష్టంచేశారు. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్ర ధారులుగా వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకత్వంలో ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ముత్యాల సుబ్బయ్య తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మించిన ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుని ఈ నెల 24న విడుదలకానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని తమ సంస్థ కార్యాలయంలో ముత్యాల సుబ్బయ్య మాట్లా డుతూ, "ప్రముఖ హీరోలందరితో సినిమాలుచేశాను. దర్శకుడిగా 50 సినిమాలను తీశాను. మంచి కథలను ఎంచుకోవడమే కాదు వాటికి తగ్గ మంచి టైటిల్స్ పెట్టి, ప్రేక్షకుల ఆదరణతో నా సినీ ప్రయాణం సాగింది. నా యాభై సినిమాలలో అద్భుత మైన సక్సెస్ సినిమాలేకాదు కొన్ని ఫెయిల్యూర్స్ కూడా లేకపోలేదు. అయిన ప్పటికీ ఏరోజు ఏదో ఒక సినిమా చేసే య్యాలని, చుట్టేయాలని అనుకో లేదు. ఏదో ఒక కోణంలో సమా జానికి పనికి వచ్చే పాయిం ట్‌తో పాటు సెంటిమెం ట్, కామెడీ, డ్రామా వంటి అంశాలను మేళ వించి సినిమాలు చేశాను.


చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య

# 'డాకు మహారాజ్' ఒక పూర్తి ప్యాకేజ్ లా ఉంటుంది

నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రం డాకు మహారాజ్. వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న డాకు మహారాజ్ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలలో మరింత జోరును పెంచింది చిత్ర బృందం. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**బాలకృష్ణ గారి గురించి?** ఎన్నో ఏళ్ళ నుంచి సినీ పరిశ్రమలో ఉన్నాను, నేనొక బిగ్ స్టార్‌ని అనే అహం బాలకృష్ణలో కొంచెం కూడా ఉండదు. సెట్స్‌లో అందరితో సరదాగా ఉంటారు. తనకంటే చిన్నా పెద్దా అని చూడకుండా దర్శకుడికి ఆయన ఎంతో గౌరవం ఇస్తారు. సినిమా కోసం దర్శకుడు ఏం చెప్తే అది చేయడానికి ఎప్పుడూ సిద్ధంగాఉంటారు. **డాకు మహారాజ్ సినిమాలో నటించడం ఎలా ఉంది?** నేను ఇప్పటివరకు కొన్ని విభిన్న సినిమాలు చేశాను. అయితే ఈ చిత్రం మాత్రం ఒక పూర్తి ప్యాకేజ్ లా ఉంటుంది. ఇలాంటి నేను ఇప్పటి వరకు చేయలేదు. కామెడీ, యాక్షన్, ఎమోషన్ అన్నీ ఉంటాయి. పైగా బాలకృష్ణ సినిమా అంటే ఎక్కువ మంది ప్రేక్షకులకు నా ప్రతిభను చూపించే అవకాశం ఉంటుంది. **మీ పాత్ర ఎలా ఉండబోతుంది?** నా పాత్ర పేరు నందిని. చాలా సాఫ్ట్‌గా ఉంటుంది. ఎంతో ఓపిక ఉంటుంది. అదే సమయంలో ఎప్పుడు మాట్లాడాలో స్పష్టంగా తెలుసు. నా పాత్రలో ఎంతో డెప్త్ ఉంటుంది. **డాకు మహారాజ్ మీ సినీ కెరీర్‌పై ఎలాంటి ప్రభావం చూపనుంది?** ఈ సినిమాపైనా, ఇందులో నేను పోషించిన నందిని పాత్ర పైనా ఎంతో నమ్మకంగా ఉన్నాను. నందిని పాత్రతో ప్రేక్షకులకు మరింత చేరువ కానున్నాను. **ఈ సినిమా ప్రయాణంలో మీకు ఛాలెంజింగ్‌గా అనిపించింది ఏంటి?** నటిగా ఈ సినిమా నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా ఇందులో డైలాగ్‌లు కరెక్ట్ మెజర్‌లో ఉంటాయి. డబ్బింగ్ చెప్పడానికి ఎక్కువ సమయం తీసుకున్నాను. **మీ పాత్ర పరంగా జెర్సీ, డాకు మహారాజ్ సినిమాల్లో ఏది బెస్ట్ అంటే ఏం చెప్తారు?** రెండూ వేటికవే ప్రత్యేకం. జెర్సీలో నేను పోషించిన సారా పాత్ర నా మనసుకి బాగా నచ్చిన పాత్ర. ప్రేక్షకులు కూడా ఎంతో ఆదరించారు. ఇప్పుడు డాకు మహారాజ్‌లోని నందిని పాత్ర కూడా ప్రేక్షకులకు ఆ స్థాయిలో చేరువ అవుతుందనే నమ్మకం ఉంది. **సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?** సితార ఎంటర్టై న్మెంట్స్ నాకు జెర్సీ వంటి మెమరబుల్ ఫిల్మ్‌ని ఇచ్చింది. నాపై నమ్మకం ఉంచి, ఇప్పుడు డాకు మహారాజ్‌లో మరో మంచి పాత్ర ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. సితార ఎన్నో మంచి మంచి సినిమాలను నిర్మిస్తూ ఉంటుంది.


కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్


# 'రాచరికం' ట్రైలర్ లాంచ్

అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధానపాత్రల్లో 'రాచరికం' అనే చిత్రం తెరకెక్కింది. ఈశ్వర్ నిర్మాతగా చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై ఈ మూవీని నిర్మించారు. సురేశ్ లంకలపల్లి, ఈశ్వర్ వాసె ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పాటలు, పోస్టర్లతో అందరిలోనూ అంచనాలను పెంచేసింది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ మారుతి రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ మూవీ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ కనిపించిన తీరు, డిఫరెంట్ లుక్స్, నటించిన విధానం చాలా కొత్తగా ఉంది. విలేజ్ పొలిటికల్ రివేంజ్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీ ట్రైలర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకుంటాయి."రాచకొండ ఒక అడవి లాంటిదబ్బా.. ఈడ బలంతో పోరాడే పులులు, బలగంతో పోరాడే ఏనుగులు, ఎత్తుకు పై ఎత్తు వేసే గుంట నక్కలు, కాసుకుని కాటేసే విష సర్పాలు ఉంటాయి. వాటి మధ్య జరిగే పోరులో రక్త పాతాలే తప్పా రక్త సంబంధాలు ఉండవు అంటూ సాగిన ఈ ట్రైలర్ ఆద్యంతం అద్భుతంగా ఉంది. విజువల్స్, యాక్షన్, బీజీఎం ఇలా అన్నీ నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ వేంగి, ఆర్య సాయి కృష్ణ కెమెరా వర్క్, రామ్ ప్రసాద్ మాటలు ఈ ట్రైలర్‌కి ప్లస్ అయ్యాయి. ఈ సినిమాను ఫిబ్రవరి 1న విడుదల చేయనున్నారు. నటీనటులు: అప్సర రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్, హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ బాషా, రూపేష్ మర్రాపు, ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్, నిర్మాత: ఈశ్వర్, దర్శకత్వం: సురేష్ లంకపల్లి, ఈశ్వర్ వాసె, ఎడిటర్: జేపీ, డీఓపీ: ఆర్య సాయి కృష్ణ, సంగీతం: వేంగి, పీఆర్ఓ: సాయి సతీష్.




# 'హైందవ' గూస్‌బంప్స్ టైటిల్ గ్లింప్స్ రిలీజ్

యాక్షన్ హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అకల్ట్ థ్రిల్లర్ బిఎస్ఎస్12, డెబ్యూటెంట్ డైరెక్టర్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌లతో చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేశాయి. సంయుక్త ఫీమేల్ లీడ్‌గా నటిస్తున్న ఈ హైబడ్జెట్ మూవీ కథ శతాబ్దాల నాటి దశావతార ఆలయం చుట్టూ వుంటుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌తో వచ్చిన మేకర్స్ బ్రెత్ టేకింగ్ గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను లాంచ్ చేశారు. గ్లింప్స్ ఒక దట్టమైన అడవిలో సెట్ చేయబడిన టెర్రిఫిక్ విజువల్ తో ఓపెన్ అయింది. ఒక దుండగుల బృందం పవిత్రమైన దశావతార ఆలయానికి నిప్పు పెట్టడం ద్వారా దానిని నాశనం చేయడానికి ప్రయత్నిస్తుంటారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బైక్ నడుపుతూ పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చారు. సింహం, అడవి పంది వెంటరావడం, డేగ (గరుడ) పైకి ఎగురడం కనిపిస్తోంది. ఆలయ చెరువులోని చేపలు కోపంతో దూకుతున్నాయి, తాబేలు గమనించడం ఆసక్తికరంగా వుంది. హీరో చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆలయంలోని నాగదేవత (ఆదిశేష అవతారం)కి అద్దం పడుతుంది. ఆలయాన్ని ధ్వంసం చేసే ప్రయత్నాన్ని హీరో అడ్డుకోవడంలో పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. ఒక పవర్ ఫుల్ మూమెంట్ లో అతను ఒక ఎద్దుల బండిని తగులబెట్టాడు, విలన్‌లను దారంతో బంధిస్తాడు, మంటలు పవిత్రమైన విష్ణు నామాలు ఆకారాన్ని ఏర్పరుస్తాయి. ఈ మూలాంశం సింహం, అడవి పంది ముఖాలపై కూడా కనిపిస్తుంది, ఆకాశంలో విష్ణువు బహుళ రూపాలు కనిపిస్తాయి. చివరగా, హిందూయిజం సారాంశంతో ప్రతిధ్వనించే హైందవ టైటిల్‌ను రివిల్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ చిత్రానికి ఇది నిజంగా గొప్ప పాన్‌ఇండియా టైటిల్. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్‌లో పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు, అతని మాచో అవతార్ అదిరిపోయింది. అతని స్క్రీన్ ప్రెజెన్స్ కట్టిపడేసింది. విజువల్స్ అద్భుతంగాఉన్నాయి, ప్రతి క్షణం ఇంటెన్స్‌ని పెంచే శివేంద్ర కెమెరావర్క్ బ్రిలియంట్‌గా వుంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన పవర్ ఫుల్ బ్యాక్‌డ్రాప్ స్కోర్‌తో ఆధ్యాత్మిక వాతావరణం ఎలివేట్ చేసింది, రామ కృష్ణ కీర్తనలు ట్రాన్స్ లాంటి అను భూతిని ఇచ్చాయి. విష్ణు అవతా రాలు, నామాలు బ్యాక్ డ్రాప్‌లో డైరెక్టర్ లుధీర్ బైరెడ్డి డైరెక్షన్, విజన్ కట్టిపడేసింది. మూన్ షైన్ పిక్చర్స్ అత్యద్భుతమైన సిజి వర్క్, అత్యున్నతస్థాయి నిర్మాణం సినిమాను ఎలివేట్ చేశాయి. ఎడిటర్ కార్తీక శ్రీనివాస్ ఆర్, ఆర్ట్ డైరెక్టర్ శ్రీనాగేంద్ర తంగాల నైపుణ్యం ప్రతి ఫ్రేమ్‌లో కనిపించింది. ప్రస్తుతానికి, 35శాతం షూటింగ్ పూర్తయింది, గూస్‌బంప్‌లను అందించిన గ్లింప్స్ ఈ హైబడ్జెట్ పాన్‌ఇండియా చిత్రం నుంచి రాబోయే కంటెంట్ కోసం ఎదురుచూసేలా చేసింది. హైందవ టైటిల్ గ్లింప్స్ చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, సంయుక్త. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: లుధీర్ బైరెడ్డి, నిర్మాత: మహేష్ చందు, బ్యానర్: మూన్‌షైన్ పిక్చర్స్, సమర్పణ: శివన్ రామకృష్ణ, డీవోపీ: శివేంద్ర, సంగీతం: లియోన్ జేమ్స్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్. ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల, పబ్లిసిటీ డిజైనర్: అనంత్ కంచెర్ల, పీఆర్వో: వంశీశేఖర్.






### ఓపెన్ ఎటిపి టెన్నిస్ టోర్నీలో..
# నిశేష్ సంచలన విజయం

**ఢిల్లీ:** ఏఎస్బీ క్లాసిక్ ఆక్లాండ్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో తెలుగు సంతతి అమెరికన్ టీనేజర్ నిశేష్ బసవరెడ్డి సంచలనం సృష్టించాడు. అక్లాండ్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో 19 ఏళ్ల నిశేష్ 6-4, 5-7, 6-4తో డిఫెండింగ్ చాంపియన్, ప్రపంచ 23వ ర్యాంకర్, చిలీకి చెందిన అలెజాంద్రో టబిలోను బోల్తా కొట్టించి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. రెండు గంటల 25 నిముసాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నిశేష్ తొమ్మిది ఏస్‌లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశాడు.గత నెలలో ప్రొఫెషనల్‌గా మారిన నిశేష్ ఈ టోర్నీ తొలి రౌండ్‌లో6-2,6-2తో 85వ ర్యాంకర్, అర్జెంటీనాకు చెందిన కమ్సానా పై గెలిచాడు. మరోవైపు అడిలైడ్ ఓపెన్ఏటీపీ-250 టోర్నీపురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన శ్రీరామ్ బాలాజీ- మెక్సికోకు చెందిన మిగెల్ వరేలా జోడీ ప్రిక్వార్టర్ ఫైనల్లో6-3,3-6,11-13తో నాలుగోసీడ్, ఫిన్లాండ్‌కుచెందిన హ్యారీ హెలియోవారా-బ్రిటన్‌కు చెందిన హెన్రీప్యాటెన్ ద్వయం చేతిలో పోరాడి ఓడిపోయింది.

# ఓపెన్ వరల్డ్‌లో మిశ్రమ ఫలితాలు
### ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ
### ప్రణయ్, మాళవిక శుభారంభం.. ఆకర్షి, అనుపమ ఓటమి

ఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. కౌలాలంపూర్‌లో జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఆంధ్రప్రదేకు చెందిన సాత్విక్, మహారాష్ట్ర ప్లేయర్ చిరాగ్ శెట్టి 21-10, 16-21, 21-5తో చైనీస్ తైపీ మింగ్ చెలు-టాంగ్ కాయ్ వెలపై గెలుపొందారు. 56 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జోడీ తొలి గేమ్‌ను నెగ్గినా, రెండో గేమ్‌లో తడబడింది. అయితే నిర్ణాయక మూడో గేమ్‌లో సాతిక్స్-చిరాగ్ చెలరేగి ప్రత్యత్యర్థి జోడీ ఆట కట్టించారు. సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకోగా, ప్రియాన్షు రజావత్ తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టాడు. ప్రణయ్ 21-12, 17-21, 21-15తో కెనడాకు చెందిన బ్రియాన్ యాంగ్‌పై విజయం సాధించగా, ప్రియాన్షు 11-21, 16-21తో ఏడో సీడ్, చైనాకు చెందిన ఫెంగ్ లీ చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల సింగిల్స్‌లో మాళిక బన్సోద్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లగా, అనుపమా, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు. మాళవిక 21-15, 21-16తో మలేషియాకు చెందిన గో జిన్ వెపై విజయం సాధించగా, ఆకర్షి 14-21, 12- 21తో డెన్మార్క్‌కు చెందిన జూలీ జేకెట్సన్ చేతిలో, అనుపమ 17-21, 21-18, 8-21తో థాయ్‌లాండ్‌కు చెందిన ఫోర్న్‌ఫనీ చోచువోంగ్ చేతిలో ఓటమి పాలయ్యారు.

# ఐటి, ఫైనాన్షియల్ షేర్ల ఒత్తిడి
### నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, జనవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో దేశీయ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. ఐటి, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాలు ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా అమెరికన్ డాలర్ రోజురోజుకూ బలపడుతుండడం, బాండ్ల రాబడి పెరగడంతో మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇది మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 78వేల దిగువకు చేరగా, నిఫ్టీ కూడా 23,600 పాయింట్ల స్థాయిని కోల్పోయింది. రెండురోజుల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు క్షీణించి రూ.435 లక్షల కోట్లకు పరి మితమైంది. సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 600 పాయింట్లు నష్టపోయింది. చివరికి సెన్సెక్స్ 528.28 పాయింట్లు నష్టపోయి 77,620.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 162.45 పాయింట్ల నష్టంతో 23,526.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.85.88 గా ఉంది. టాటా స్టీల్, జొమాటో, ఎల్అండ్‌టి, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2682 డాలర్లకు చేరింది.

# 'చూసింది చాలు.. వచ్చి పని చెయ్'



**న్యూఢిల్లీ, జనవరి 9:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటలు చొప్పున పనిచేయాలంటూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు ఇటీవల పెద్ద చర్చకు దారితీసిన సంగతి విదితమే. తాజాగా ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఆదివారాలు కూడా పనిచేయా లని ఆయన ఉద్యోగులకు సూచించారు. 'ఎంతకాలం అలా భార్యను చూస్తూ ఉండి పోతారు. వారానికి 90 గంట లు పనిచేయాలి. అవసరమైతే ఆది వారాలు కూడా వదులుకోవాలి. ఇంట్లో తక్కువ సమయం, ఆఫీసులో ఎక్కువ సమయం ఉంటామని భార్యలకు చెప్పాలి. ఆదివారాలు మీతో పనిచేయించలేకపోతున్నందుకు చింతిస్తున్నాను. మీతో అలా పనిచేయించగలిగితే నాకు సంతోషం. ఎందుకంటే నేను ఆదివారాలు పనిచేస్తున్నాను' అంటూ వారితో మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు నెట్టింట్లో వైరల్ కాగా, నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. భార్య ప్రస్తావన తీసుకువస్తూ ఆయన మాట్లాడిన మాటలను కొందరు తీవ్రంగా విమర్శించారు. నారా యణ మూర్తి ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండోప్రపంచయుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలాగైతే కష్టపడ్డా యో, మనకూ అలా శ్రమించాలని అన్నా రు. అభివృద్ధి చెందిన దేశాలో పోటీ పడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై భిన్న స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా, మరికొందరు నారాయణ మూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.

# బాక్సింగ్‌లో కీలక మార్పులు
### కొత్తగా బరువు విభాగాల అమలు



**ఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కొత్త తీసుకొచ్చిన బరువు విభాగాలను భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) అమలు చేయబోతున్నది. జాతీయ పురుషుల టోర్నీ ద్వారా కొత్త కేటగిరీలతో పోటీలను నిర్వహిస్తున్నది. గతంలో ఉన్న 13 విభాగాలను వరల్డ్ బాక్సింగ్ పదింటికి కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందులో కొత్త బరువు విభాగాలు 50కి (ఫ్లై వెయిట్), 55కి (బాటమ్ వెయిట్), 60కి (లైట్ వెయిట్), 65కి (వెల్టర్ వెయిట్), 70కి (లైట్ మిడిల్‌వెయిట్), 75కి (మిడిల్ వెయిట్), 80కి (లైట్ హెవీ వెయిట్), 85కి (క్రూజర్ వెయిట్), 90కి (హెవీ వెయిట్), 90+కి (సూపర్ హెవీ వెయిట్)గా ఉన్నాయి. వీటిలో ఆరు 55కి, 60కి, 65కి, 70కి, 80కి, 90కిలను ఒలింపిక్ కేటగిరీలుగా పేర్కొన్నారు. అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ (ఐబీఏ) గుర్తింపు కోల్పోయిన తర్వాత గత ఏప్రిల్‌లో వరల్డ్ బాక్సింగ్ కొత్తగా మొదలైంది. ఇప్పటికే 60 మంది సభ్యుల మద్దతు కూడగట్టిన వరల్డ్ బాక్సింగ్ ఐవోసీ గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నది.

# మహిళల ప్రీమియర్ లీగ్ షురూ
### రెండు దశల్లో 23 మ్యాచ్‌లు
### బరోడా, లక్నోలో జరిగే అవకాశం
### ఫిబ్రవరి 6, 7 తేదీల్లో ప్రారంభం

**ఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మూడో ఎడిషన్‌కు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇంత వరకూ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండు సీజన్లు పూర్తయ్యాయి. ఇప్పుడు ఇది మూడవ ఎడిషన్‌కు సిద్ధమైంది. బరోడా ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. దీనికి సంబంధించి వేలం ప్రక్రియ ఇటీవలనే పూర్తయింది. వేలం తర్వాత, బీసీసీఐ కూడా డబ్ల్యూపీఎల్ వేదికలను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదిక ప్రకారం, ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 6 లేదా 7 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టోర్నీ వేదికలపై తుది నిర్ణయం తీసుకున్నారు. ఈసారి బరోడా, లక్నోలలో మ్యాచ్‌లు ఆడవచ్చు. అయితే తేదీ, వేదికపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) ఇంకా ఎలాంటి అధికారిక నిర్ణయాన్ని తీసుకోలేదు. దీనికి సంబంధించి బీసీసీఐ, డబ్ల్యూపీఎల్ మూడవ సీజన్ కోసం బరోడా, లక్నోలను షార్ట్‌లిస్ట్ చేసింది. టోర్నీని నిర్వహించేందుకు యూపీ క్రికెట్ అసోసియేషన్, బరోడా క్రికెట్ అసోసియేషన్‌తో చర్చలు ప్రారంభించింది. త్వరలో ఈ రెండు నగరాలను కూడా భారత బోర్డు అధికారికంగా వేదికలుగా ప్రకటించనుంది. నివేదిక ప్రకారం, డబ్ల్యూపీఎల్ రెండవ దశ బరోడాలో ప్లాన్ చేసింది. టోర్నమెంట్ చివరి మ్యాచ్ మార్చి 8 లేదా 9 న ఆడవచ్చు. బరోడా దీనికి ఆతిథ్యం ఇవ్వవచ్చు. బరోడా ఇటీవల కోటంబి స్టేడియంలో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలను కల్పించింది. ఆ తర్వాత ఈ మైదానంలో భారత్, వెస్టిండీస్ మహిళల జట్లు 3 వన్డే మ్యాచ్‌లు ఆడింది. ఇది కాకుండా, సీనియర్ మహిళల టీ20 టోర్నమెంట్‌లో చాలా మ్యాచ్‌లు కూడా ఈ మైదానంలో జరిగాయి. కొన్ని రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు కూడా జరిగాయి. ప్పుడు భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ కొన్ని నాకౌట్ మ్యాచ్‌లు కూడా ఆతిథ్యం ఇచ్చింది. కొత్త సౌకర్యాలను పరీక్షి ంచడానికి, విజయ్ హజారే ట్రోఫీ సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను కూడా బరోడాలో నిర్వహించవచ్చు. అందుకే ఇప్పుడు బీసీసీఐ



దీన్ని డబ్ల్యూపీఎల్ వేదికగా ఎంపిక చేసింది. టోర్నమెంట్ మొదటి సీజన్ పూర్తిగా ముంబైలో ఆడింది. రెండో సీజన్‌లో బెంగళూరు, ఢిల్లీలో మ్యాచ్‌లు జరిగాయి. కాగా డబ్ల్యూపీఎల్ 2025లో, టోర్నమెంట్‌లోని 5 జట్లు ఛాంపియన్‌లు కావాలనే ఉద్దేశ్యంతో ఉన్నాయి. గత ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉంది. బెంగళూరు తన టైటిల్‌ను తిరిగి పొందాలని పట్టుదలతో ఉండగా, ఇతర జట్లు ఈ టైటిల్‌ను గెలుచుకోవాలనుకుంటున్నాయి. ఇందుకోసం రెండు దశల్లో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.